# బ్రెయిలీ మృత్యుతాలు-

# సగం కురిసిన కుంకుమ మాయలవాన

## - దీర్ఘ కవిత్వం

Thoughts without content are empty. Contuitious without concepts are blind.

- Immanual Kant

1. బ్రెయిలీ భాగాలు ... చీకటి దస్తావేజులు
    1. సంగుమాయి నూలుచీర... రాగిముద్ద.... సగం కురిసిన కుంకుమ మాయ.
    2. బ్రెయిలీ మృత్యుతాలు... గ్రహణ చప్పరింతం దీపం...తొలిచూలు గాయం.
    3. దోసెడు వింధ్యడి... మృత్యు బ్రెయిలీల కాళ్లు... ఊట రాల్చిన చీకటి.
    4. స్వప్త మృత్యు గండాలు.... అవతలి దీప నిశ్చల... చిత్ర సుధ గ్లాసులు.
    5. నిస్తృత దాపరికం... భయాల లాలగది... చీకటి దస్తావేజులు.
    6. పాతముడి సాధిల్యం... రంగుదాడుల విసురు... ఒంటినిండా దుప్పటి.
    7. నిండుగోడల ఊచి... కుంకుమ కల మంటలు... బ్రెయిలీ భాగాలు.
    8. ఊహూ లిపులు... సాత్యల్య స్నానత... దుఃఖాల హార్మొనీ...
2. నిద్ర తొడుగుల ఇల్లు... కప్పబడిన బ్రెయిలీ బొమ్మలు...
    1. తను నింపిన జోలె... బ్రెయిలీ కలశాల కుంకుమ...రాక విడిచిన చీకటి...
    2. పుట్టిన గోడలు బ్రెయిలీ చూపులు... నిద్ర తొడుగుల ఇల్లు...
    3. ఉరులుతున్న సగం మృత్యుతాలు... ఒత్తేసిన గడువు... మాయల చిత్ర...
    4. స్వలిపి వికారం... విశ్రామ మాయీ కల... నిర్మశాలలో ఆర్మాణీ...
    5. రమైక శూన్యం... నిద్ర విడచిన బ్రెయిలీ బొమ్మలు... కప్పబడిన ఇల్లు...
    6. అద్దం పట్టిన మృత్యువు... మాట లేని ఆస్పత్రి... నిర్లక్ష్య ఆరణ...
    7. నిరతి వైశాల్య... నొప్పికి తొడిగిన పాట... వెదురు కుంకుమ ముక్కలు...
3. ఆయుధ మాయల... బ్రెయిలీ బాణీలు...
    1. కల దాటిన శత్రువు... హంతకుడి దస్తావేజులు... నిస్సాహస ఎత్తుగడ...
    2. పరిభ్రమ ముసుగు... సగం మృత్యుతాలు... నలత మాటలు...
    3. దైమోన్య మాతా మాయల చిత్ర దేహశిల్పం .... నెలల దీప గడువు...
    4. ప్రస్పర స్థల తొడుగులు... నిర్లజ్జ కౌగిలి... ఆయుధ రాళపు మంట...
    5. ఆయుధ బాణీలు... నస చిత్తడి బ్రెయిలీలు... కనుబొమల ఆరడీ...
    6. నుదుళ్ళ వెచ్చరంగు... మంచు నీళ్ళ దీపం నిర్మశాల శైలోమ...
    7. లలాంచల బ్రెయిలీలు... పెనవేసిన చిత్రాల నడక... అద్దీ అద్దని మృత్యువు...
    8. వాత్సల్య గడువు... నిస్సార బ్రెయిలీ కేకలు... స్వేచ్ఛరిల్లిన ఆర్కెస్ట్రా!
    9. నిర్సూర దాడులు... బ్రెయిలీ బోదు రైలు... కుంకుమ రాల్మతాలు...

4. మైలార సమాధి... స్నాన వాగుల బ్రెయిలీ...

   1. నిర్మశాల భయ లోయం... కంటి రాటల బిగిముడి... మైలార సమాధి...
   2. స్నాన వాగుల బ్రెయిలీ... మృత్యుతాల నిండైన ముఖం... చిత్రదీవి బొమ్మలు...
   3. మైలార స్వలయ ... సగం కురిసిన దీప హద్దు... దేహ వాగుల సంగుమాయి
   4. నిరుత్తర దమిత వైనం... వశోథిని కైవల్యత... నిస్తృశావృతం...
   5. గొంతు నిడిన అద్దాలు... బ్రెయిలీ కీ నోట్... రాలుతున్న నషాగోళ్ళు...
   6. కంటి నిగళ స్పర్థలు... బిగిసిన సమాధి... ప్రసవ మైల దీపం...
   7. రాత బ్రెయిలీలు... రాళ్ళ ఊపితాలు... లొల్లాయిల సమాధి...
   8. బాహ్య మైలార వాగులు... ఒరిపిడి నెలు... నిర్లిక్ష్య నిర్యాణాలు...
   9. లిపిధార బ్రెయిలీలు... కుంకుమ నుదుట్లో అరుపులు... సగం తడిసిన సమాధి.

# సంగుమాయి నిర్మశాల..ఆర్మాణీ ఖాళీ దేహం...

విశ్వ స్తన్య వీణ ... తీగలకి వేళ్ళాడుతున్న తంతులు... నిఘా నీళ్ళూ చీకటిని ముట్టు కొన్నప్పుడు... ఎగురుతున్న రంగులు...

రెప్పలు సణగుతూ ... భూమిలోపల దాచుకొన్న నీటి కుండల ఆర్మాణీ ఖాళీ దేహం...దుఃఖించడానికి శరీరమిమ్మని హంతకుడితో... విడిపోయి... నిరర్థకాని అవలోయ సాధారణ మైలలు... రవ్వ రవ్వలు లేచిన సంగుమాయి నిర్మశాల

ఊలపెట్టిన గాలుల కాన్వాష్ వెనుక శంకరం విదురు రాతల ప్రవాహం... సామ్యధర్ లిపి ఘాతం... చిత్ర సుధ... లైవ్ మసకల్లో అతని కల... ఒక పెద్దదై చీకటి వరదల ఖండంలో చేజారిన విరుగుడు రంగు... నీరోడు దీపం పక్కగా నుదుటిని నింపుతూ చీకటి సమ్మెటలు... ఓటమి... వర్ణమిత సంక్షోభంలోకి రెండు సార్లు నడిచిన అనుమాన వృత్తంలో వెదుకులాట... ఆపద చుట్టిన దీవి గుండ్రాల్లో పాతేసిన మూల విరాట్టు...

xxx xxx xxx

కొంతసేపు ...

నిఘా సాధిల్లపు గధుల పూనిక... మృత్యువుని చప్పరించే నిద్ర చప్పుడు ఇది నా మట్టి గడుపుల తలుపుని ఊడదీసి... పెదాన్ని గిర్రున తిప్పిన చీకటి అలికిడి లోని సుడులు...

నిద్ర చేల్లో వేసిన ఆమె మృత్యు సంకోచాల నైరుధ్య చేదు గుక్కెడు నీళ్లు... ఛాయా గ్రహణ సంకెలల చప్పుడుకి ఉలిక్కిపడ్డ సంగుమాయి... నిర్మిశాలలు... అతని గొంతులోని ఆర్మాణీ ఖాళీ దేహం...

విహ్వతకి కనబడని రెప్పల చలనాలపై... వర్ష ఘర్షణం...సోలనతో తోడి పోసుకున్న ఆకర్షణం ఒత్తిడి...

అక్కడ తగలబడ్డ గోడల్లోపల రెక్కల గుడ్డ దీపాలు చనిపోయిన వాసన... మరోసారి తేలియాడి మునకలపై అంచుచుట్టిన గుర్తులు బ్రెయిలీలు...

xxx xxx xxx

విశ్వ ప్రసవంలో చెమట గాలుల పూనకం... తో ... ఆగని శ్వాసల అగడ్తని దాటించే ఎత్తడి దేహాలు... నేను చీకటి కథ నాన్న కూడా కాదు.

శంకరం వెదురు సుడుల సంచీలో నీరు మోగించిన పాటల కొలిమి... కొత్త నేరం...నిస్సంశయ చీకట్లో ఛాతీల చెలి... వెదకి రాల్చుకొన్న నోళ్ళు... మైల గాలింపు కాసింత భూమిలో శరీరమనీ నిప్పు పొట్లాం ఏ సూచనా లేకుండా ఒకప్పుడు పగులుతుంది. బ్రెయిలీ బాలింతలపై వెదుర్కొంటారు.... చూసీ తప్పించుకొని నడచిపోతాది...

సగం కురిసిన కాంకుమ మాయ తీసుకొచ్చిన చీకటిలో విప్పి చూసుకోక ముందే ప్రశ్నని బొడ్లోకి దోపుతాను.

నుదుటి మాసికంలో పగిలిన వీర్యపు కుండ బోరుమని ఏడుస్తుంది.

మోగించిన మృత్యువు... సళ్లిపోయిన సాధనలో గుభిళ్ళున పోసుకొన్న శిలల విన్యాసంలో ముంపులు....

క్షమయ వర్ణంతో నాదగతుల కల్లోలం... ఐనవీ కానివీ చెదిర్చిన హద్దుల సమీపంలో చీకటి సంకోచం...

అభద్ర సంశయం... ఉక్కపోత...ఉలిపిరి దగ్గు....

నేసిన మగ్గాలలో లోయలపై అల్లిన వాక్యాల మోత...

ఇదేదో మధ్యలో తెగిపోయిన పగకి గడ్డ కట్టిన రక్తం అప్పగించిన చిత్రమూ....లోపలి బూజు... శరీరమూ నేనూ ఒక గోడలోన పైకీ కిందకీ జార్చిన మృత్యువులం...

విశ్రాంతి మహాయానంలో గతించిన చిక్కని శ్వాసని నానబెడుతూ మెట్లుగా కట్టుకొన్న నమ్మకం వాలుతుంది.

రాలిపోలేను ధరించనూలేను మోహరించి కలుపుకొని తీరికలేక మళ్లీ చుట్టుకొని విడిపోనూలేను...

xxx xxx

నిశ్చిత కంటి నొప్పుల జ్వర గుణం

బాధ పాతబడిపోతుందా?

కొత్తగా దొరికిన సరిహద్దులో భయం తలకిందులైంది... నిర్మించబడ్డ అసహనం ఒత్తిడికి చల్లారుతున్న ఊర్పులు... కొత్త దిశల్ని మందగిస్తూ దోసెడు గింజలు...

ఇంటిని ఎదురెదురుగా చూస్తూన్న ఒకే చూపు-

మృత్యువు అవతలి కదలీ కదలని బోడిస్తూన్న గోడలు...

స్నాన గదుల్లో అమాస పొడి అతని చీకటి... ఇంకా ఇలాలేని కొత్త విసుగులు- నుదుట్లో మృత్యువుగా పోటు పెడుతున్న కాళ్ళ చప్పుడు-

చప్పుడులేని నూలు గాజుల మోసం...

దుఃఖమేది... చల్లని శరీర భాషని లాక్కొంటూ కనిపించకుండా ఉంది...

నిర్లక్ష్య సాగిలపాటుతో ఎత్తైన మృత్యు సాయిలంలోకి చేజార్చిన మన అనుమానాల్ని తవ్వేస్తూ అంచుల హద్దు...

చర్యలూ... మిళిత శూన్యాలు... బోరుమన్న ఏడ్పు చక్రాల ఖాళీ రంగులు... గుహల్లోకి పోతున్న సూర్య ధారల భయాలు-

నిద్రల్ని సర్దుకొన్న సమాధి తెగ్గోతలు- అరుపులు- అల్లాటనలు- సర్దుకోలేని - ఒకింత చెప్పుకోలేని - సన్నని నొప్పితో వణికిన గొంతులోని తడి చేసిన చీకటి స్నానాల ఒగుర్పుని బొంగురుగా నింపారు.

మరల మరలా మళ్లించుకొన్న సిగ్గుల ఝామువై... వెదురు రవ్వలు... కొత్త భూమిని చేరుకొన్న అడుగుల్లో గురుత్వ విలాపం- పొద్దుగా మనల్ని దగ్గరకి చేసిన దోసిలి నిండుగా ధూళి.

xxx xxx

భయ సాండోర్తన... ఆరారి పోయిన నిద్రని ముక్కలు చేస్తూ... చిత్రాల్ని మండిస్తూన్న చిత్రసుధ కాన్వాస్ కాలిపోయిన చీకటి బిగువులు...

నిహర్ణాల దేహ స్థాపనలై ఉట్టిలో వేళ్లాడే దీపం... చనుబాల ఆశ్చర్య చిలికింతలో పిడుగులు... జిగీష దర్పణాలపై ఆ ముఖం ధరించిన నడకలు మధ్యలో తలకిందులుగా చుట్టిన అనుమానాల విగుగుని కనిపించనివ్వక జారిపోదాం-

కుంకుమ తాళింపులతో చుట్టేసిన పొగ గొంతులో నులుముకొంటూ మాటలు... నన్నూ నా లోపల నాకుగా మిగలని శిక్షల నేను- తన వేపుగా అంటించుకొన్న సిద్ధ ఘటనల తమకంలో నేను...

xxx xxx

కలశ నిమజ్జానికి బయలుదేరిన గజ్జలకి తరిపోసి దోగాడిన బిడ్డలు... ఊపిరి రైలు- కోపగించబడ్డ ఆశ్రితలపై తరిపిరి నీళ్ల పొరని కట్టుకొని ఆమె తనపెయింటింగ్‌పై మందుపోసి కడిగింది.

మందంటే మత్తుని కోసే నిద్ర ఘాతాల కొలిమే-

ఇప్పటికీ నేను నీలానే జాగ్రత్త పడగల మృత్యువుగా ఉంటాను. సర్థీ సర్థని నల్లని తీపిగాలుల్లో మరిన్ని నలుపుల్ని చుట్టుకొన్న నిర్మశాలలో... నీ నెమ్మదించిన శ్వాసంతో సమాధి కడతాను-

నేను మరేం కాని దిగ్ధ ఖాళీని... మరొకటిగా వదలిపోయిన వర్ణ సెగల్ని దట్టించుకొంటూ భయం గళించిన అపాయ శైలిలోకి మెరుస్తూ.... దట్టించిన మహాయ సందర్భ సంజామ...

వాళ్లు కొంత సమయ మోసంలో ఒత్తిడి ముఖాల్ని వాల్చి ... కలిసి పోతారు.

భయాంశ స్వానుగ్రహం కొత్త గుమ్మాల నీటి కానుకల వేడి... నిప్పు రజనుల మూటల్ని దుల్ల గొట్టిన చీకటి- లొంగిపోలేని తలుపులు గజ గజలాడుతూ మెడ సారిస్తాయి.

కళ్లనంటిన నెలల గడువుల బెంగ గడ్డ కడుతోంది...

దుఃఖం ప్రసరించబడుతున్న చీకటి బింబనాదాల తడి- కైపెక్కిన ఉరుముల తాడనని నింపుకొన్న ఖాళీలు...

చివరగా మిగిలిన రెక్కలు నిద్రపోయినప్పుడు.... గదిలో పోసుకొన్న హంతకుడి నివాళితో పాట... కాలిపోయే మైలకి అంటుకొంటూ...

దేహంలోకి గడుపుకొన్న సాధారణ గతులకి... ఇంకో పక్క అదే వృత్తాలని శరీరంతో పొడుగ్గా చేసే సామర్థ్య కేవలాలు...

చీకటి గొంతు వినాలన్నప్పుడు విఫల వెల్తురు బిగించుకొన్న తాళ్ళ చప్పుడుతో నషానరాల కేక ఫట్‌మని గింజుకున్న గోడ పగుళ్ళు కంటిలోతుల్లో గుచ్చుకొంటాయి... నెలల్ని గడపాలంటారు–

××× ×××

వశోధిని చిత్ర కెరటాల ఒప్పుకోలులో మృత్యు చుక్కాని వదిలిపెట్టిన గట్టు– రక్త మూత్రాల ఊబిలో చిక్కుకొన్న పడవ.

దీవికి అడగని ఇరుకులో కెరటాల ముద్దని కట్టుకొన్న పలుకు నించాడు. నిద్ర ఒంపులో శిథిల క్షేత్రాన్ని దాటలేని గురుత్వ సైగల ఓటమి...

నూర్చుకొన్న బెంగల గుట్ట...

నిల్చీ ఊగుతున్న ఛాయా అభాండాలపై శాపాలు...నిద్రనుంచి లేచే శైలోహ గుహలు... వాక్యం మిగిలినప్పుడు శాపల్ల అయస్కాంతిక నివేద...

పొద్దు గంటల దీపరోయలు...

తెల్లార్లూ మృత్యు చీరని నేసిన మగ్గం చప్పుడు... శబ్ద ద్రోణుల్లో చలన ధాతువు మగ్గిపోయిన కొండల మధ్య లోతైన చర్యలు...

ఉవ్వెత్తున లేచిన గజ్జెల మైధున వృత్త అంచులపై... ఉసిల్లిన సుడి– కరగదీసిన పెదాల నొప్పితో పుండు–

నీటిలోకి చేరిపోయిన రెప్పల సిగ్గుని వాళ్ళు మళ్ళీ తుడుచుకొని పుడుతూ కాలిపోయారు. నీరైపోయారు. పొగల్ని ఉంచారు. చూపుల్ని తట్టారు.

అడిగిన చోటనే కూలిపోయిన మాంస క్రియలుగా మిగిలారు.

అవ్యయ చేదు మంథనలు... అంగీరసం లేని వొప్పగింతలు...

నెలలు నెలలుగా వెలార్చి చూసుకొన్న నీటి ఘనాల నిర్మాణ రాశులు... నా దేహం నీదిగా ఇక్కడ తగలబడుతూ మరిన్ని కౌగిలి ఓటమిల యుద్ధం అనుకోకుండా సిద్ధమైంది.

××× ×××

కావ్య పర్యాప భూమిని మెత్తగా పిసికి... నిలువు కెరటాలతో... బ్రెయిలీ గోడల పూనకాన్ని కట్టారు.

వ్యూహంతో రక్తాన్ని గాలించి... శ్వాస ఊర్పుల్లో నిద్ర బొమ్మల కోలాటం....

నటన బాహింపులో అద్దాల పూర్ణిమ–

అహంకారమెంతకి రెండు కళ్లని అప్పగించిన సవ్వడి అసహన సాధనలో నేను– నిమ్మళమవుతూ... గజ్జెలు చుట్టిన బ్రెయిలీ బాలింతల గది.

సృష్టిని దాటిన శూన్యవాంతిలో వెనక్కి రాని నడక–

చీకటి చితిగా కాలుతూ... సమయ కషాయాన్ని మింగే వైద్యం...

ఎర్రబారిన దుఃఖాన్ని విప్పుకొంటూ... గోడల నిండుగా చీకటి ప్రవహించిన అసహన గుర్తులపై...మృత్యు గస్తీలు తిరిగే చప్పుడు...

నిజమనే సత్యం కాదు. సత్యమనే మృత్యువూ లేదు...

నిర్యాణ పటంపై చీకటిని కలిపి చిత్ర వంగించిన వశోధిని రెప్పల తడిలో... మట్టి స్తంభాల్ని పాతిపెట్టిన గొంతుని కౌగలించుకొంటూ పోలిక లేని మిగులు గుమ్మాలు... తోడిపోసుకొని... నాభిలో వణికే లాంతరు...

××× ×××

గడిచిపోతుంది...

గడువు మిగలక ఒకొక్కరూ తలుపు ల్లోంచి అనకుండానే మాయం అవుతారు.శ్వాస కలగలసినప్పుడు... విధీర్ణ విస్ఫురణ...

విశ్లేష చిత్రలోహం బాం ౦ుని ఊర్పు మంటని పాటలోకి ఎగదోసి... శంకరం నిమిరిన వెన్నెముకలోంచి... రాల్చుకున్న తల్లాటం–

గుప్పించిన విడి గేయం ఖనన క్షేమం–

అతని దాచేయాలనే ఆరాటం... అప్పటికీ వినక... ఆగిన చోటునే ఇంకా చాలక చీకటి ఒరిగిపోతుంది–

దిగులు పొయ్యిలోకి ఊగిన కంటి రాట్నాల దిశమొలల నవ్వుపై... మరోలా కేలండర్‌ని చుడుతూ... జల్లారింపు–

ఇప్పటికిప్పుడు నేర్చుకొన్న పల్లవి...

పియానో మెట్లపై వెదురు నీళ్లు చేయించిన స్నానం–గజ్జెలు ఊర బెట్టిన మంటల చప్పుడుతో ఎవరో గుమ్మంలోంచే వెళ్లిపోయిన కుట్రని కాపాడాలని వాడు ముఖం మార్చి తోసి వెళ్లిపోతాడు...

××× ×××

సాహోగ బంధనతో చితికి పోయిన పిండంలో వేళ్లానుకొన్న చిత్ర సుధ సుఫల భ్రమ.... మరోసగం తెర్చిన చీకటి తలుపుగా మూతబడింది...

నాచుపట్టి కీచుగా అరిచే కన్నీరు–

పగబట్టిన నిమ్న తాశ్రమంపై ఇంకొంత ఇరుకైన శోధన... రొద నిర్ణయ భయాల సంకెల రథాన్ని కాదని దాడి చేయించుకొన్న మృత్యుపేటికలో... ఇంకా వెలిగే దీపం.

ఎర్రగా నములుతూ ... వాడక్కడ గుమ్మాల్ని సంగీత శాపాల్ని కడిగి నింపారు. ఏకబిగువున అగమ్య చిహ్నాలని పీల్చిన ఇళ్ళల్లో గాలి అడుగుల ధూళి... చేర్పుల వేడిని మడత చర్యల్లోకి కప్పెట్టిన నెలలు రేగిన నెరుసులు–

సంమిల లాడుతున్న భూమిలో సొమ్మసిల్లిన యయాతన రాశుల్ని దాటుకుంటూ కాళూనిన పూనకాలు...

సరి సమానం కాని నిద్ర వేతల దూరంలో... రెప్పల గృహణాన్ని దీవిస్తూ ఉధృతం హోరెత్తింది....

కదలిక లేని ఇల్లు... నీరు పట్టని గొంతు... వెదురు తెరల్లో నీలం ఘర్షకోలు... పెదాలు పొడారిన కర్టెన్ల చాటున హంతకుడి మెట్లు...

కవ్వించే గోడలు... తవ్వకాల్లో దొరికిన తెల్లని ముఖం....

బీటలు తీసిన గది నాడులపై తడి తీసిన నిద్ర రేవుల చీకటె...

తాళ్లని దన్నుగా బిగించి అప్పుడే దొరికిన గుడి... మూట గట్టిన శిల్పాల తోట... పల్చని చిత్ర తలంపై మహాశూల మైనం... ఆరేసిన దుప్పట్ల కై చేజారిన రాత్రుల భూమిగుణంలో బాహిర ఒంపులు... నంతపడ్డ నుదురు...

××× ×××

సాయం పలకని రెప్పల విశ్లేషణని చల్లారబెట్టి... ఇంకా అరుస్తున్న ఎడారి కొన్ని అమోహాన్ని చిత్రించాక గుప్పెట్లోకి తెగిపోయి... రేగిన రవ్వలతో గంభీరమయ్యే గ్లాసులూ... సిగరెట్లూ... చీరల ట్రేలూ నేలపై రాతలు... దేహంలో ఆరగలేకపోయిన చెమట గండాలు...

చాటుగా చూస్తూ గుమ్మంలోనే హతాశమయ్యే వాడి నిస్సహాయ కూల్చివేతలు– కాఫడం పెట్టినప్పుడు గొంతులో మాట కాలుతుంది... శ్వాస పొంగుతుంది... ఎవరమూ ఎటూ పోలేమని అర్థమూ అవుతుంది.

××× ×××

సీటి చీకటి అక్కణ్నుంచి వెళ్ళిపోకముందే రంగుల వీలునామా రాయించాలని నటన మొదలైంది. మరో సాయం తెలియని నెలల ఈదులాటలో తేలిక తనాల దూరాల్ని మార్చాలని...

కేకల మూటలు... మైల చర్యలు.. వణికిన నిప్పులపై ముక్కలైన అనుమానపు రెప్పలు...

మొదలైన అర్హతలు... తెప్పరిల్లిన కలల పేజీల్లో బ్రెయిలీ ఊపులు... బయటకు రాని అపార్థముఖం...

రూము గదిలో...నీటి కడియం ధరించిన కాళ్ళ మండపంలో ... కత్తిరించబడ్డ విశ్వధర దేహ చ్ఛరణ... బరువు గుచ్చిన చోటులోనే దొరికిన దీపరాగాలు...

అప్పుడే అద్దం తన నిస్సహాయతలోకి పగులుతుంది...

ఆమె నోరు మూసి అద్దంపై గాట్లు పెడతాడు... శరీరం అల్లాడిపోతుంది...మరింత లిపిని చదివి తనను తను కప్పెట్టుకొనే ముహూర్తం కోసం పరుగులు పెడతాడు.

తలగడలోకి అదిమిపెట్టాక ... ఇంకా కారుతున్న రక్తం...

ఊపిరి ఎత్తుగడతో దీపం ఎట్లా ఆర్పాలో తెలియని గంధక ఒత్తిడి... చెమట గంటలు...కొద్ది కొద్దిగా తడిసిన పెదాలు అడుగున వివర్ణ సంధి చేరవేసిన క్రియా దేహంలో మైళ్లు మీద నుంచి వెళ్లిన చావు...

××× ×××

తెల్లవారిన అవస్థల్ని జల్లించుకొంటూ పోతూ... పక్కగా మండే గ్రహణ చీరలు... చీకటి ప్రదక్షిణంలో పునాదులు... విప్పదీసిన కిటికీ అంచులపై మాట తెచ్చుకొన్న సిగ్గుల జాతరలో ముతక ఫీడనలు...

హార్ధ ఆయువులపై నిద్ర మిగులుని ఊదే వెదురులో స్వేధగుణం... శంకరం ఋణ ప్రయోళం...మాంస  మూటలని భుజాన వేసుకొని రక్షించాలని పరుగు పెడతాడు....

ఆమె వినమ్ర అలసటతో తోడు పెట్టిన బెంగల్లోకి దూకేస్తోంది... చెమట గ్లాసులతో మళ్లీ మళ్లీ మోగుతూ... రంగు తచ్చాట నలపై అదే తేలికపాటి నిర్ణయంగా నింపుకొన్న ధారా గుండ్రాయి...

xxx xxx

దుఃఖం తొలగించబడని నిగోళమిత స్తబ్ధ రాశులపై ముద్రలని విడిచే సాధారణ శరీరాల ఉక్కపోత... చూపుకి నిందించుకుంటూ వెళ్లిపోతున్న సోహద ఎత్తుల మంద్రత... చుట్టూన్న హద్దులపై మరో నిమిత్తం లేని ఒకే ఒక నిర్ణయం.. కానీ అలానే జరగాలనేం లేదు...

చంపేశామనుకుంటారు... అయిపోయారు హెచ్చరిక జరిగిపోయింది.

పోలిక వెంట సమయ మసలతని కట్టుకొంటూ... అరిచి పోయింది..

తొలిగించబడ్డ తలుపులపై రంగుల కుట్రని సాగదీస్తూ... కమ్మేసిన అవస్థ

స్నానం చేయబడ్డ భయరంగుల ఒరిపిడిలో ... కన్నీరు సారించిన రెక్కలు...

నీకై ఉన్నానంటుంది... నీకై మాత్రమే... ఇక దీపంగా ఉండలేనంటుంది..

అన్నారని తెలియకపోయినా... గతి స్నానకంలోకి తోసి చప్పరించిన పెదాల సంచీలోకి బరువుగా తాను ఓడిపోతూ ... ఒక్క సారిగా ఈడ్చేయమంటుంది... కల... వెళ్లి పోవడానికీ సిద్ధపడింది...

xxx xxx

వంటింట్లో గ్లాసులన్నీ బోర్లించాక... నిద్రని పడగొట్టిన గోడలపై ఇంకా రంగులు తూలుతున్నా... చిత్రిస్తూనే ఉంది...

అతను రమ్మని చేతులు చాచి... లిపి లాలని వడబోసి... సొమ్మసిల్లిన కలలతో చదూతూనే ఉన్నాడు...

తల నిండుగా దుఃఖం తెచ్చుకున్నాను... చూస్తూ...

విరబోసుకొన్న ఆందోళన...

నెలలు నిండిన పెదాలు కాలుతూ... మృత్యు శిథిలాలపై నిర్మశాల...

ఇదే నేననే దీపం తేలిక పడదామనుకొన్న బంధే వాడలిలో గుర్రు పెడుతున్న చెట్టుని తవ్వుతూ... నిశ్వాస కూలక ముందే దాక్కొంటారు.

ఎవరి తల పగలక ముందే రాలిపోయిన కౌగిలింతల చప్పుడు...ఇల్లు తన ఖాళీ సోదాలతో పురెక్కిన నవ్వుని వేసుకొని–

'మృత్యువంటే కేవలం ఎద్ద శబ్దమా?'అని అడుగుతుంది. అప్పుడది నేను చూడలేనంత ఆశ్చర్యం... బదులు చెప్పొద్దంటాను.... గాలిలోంచి అద్ది తీసిన శిలలు ఒప్పుల కుప్ప తిరుగుతూ ... బాధ మళ్లీ మళ్లీ

చేరితే మళ్లీ మళ్లీ చనిపోవాలా అని అడుగుతుంది....

×××  ×××  ×××

ఆర్మణీ నీళ్ల రూపంలో చిత్రసుధ వర్ణాన్ని తాగేసిన నిప్పుల కుప్ప-

తను నేను కాకుండానే- నేనుని తనుగా ఉంచుతూ సౌమ్యధర్ ఇచ్చిన వాక్యం పదాల లజ్జలు... చెప్పి వచ్చిన చోటులో తను లేదు... దీపం ఉంది...దీపం వెలుగుతూనే ఉంది...కల ఇచ్చేసిన ఊపిరి చూపుతో తను మాట్లాడదు.. ఆరిపోతానని చెప్పడానికి... దీపం ఆరిపోసుకొనే దగ్గరవుతుంది...

×××  ×××  ×××

మొదటి అధ్యాయం

# బ్రెయిలీ భాగాలు... చీకటి దస్తావేజులు

నువ్వు కాఫలాగా తిరిగే నా ఇల్లు నెలలతో నిండిపోయింది.

లోహ భూమి చీకట్లో కరుగుతూ... ప్రవహించలేక నిండిన కన్నీరుని ఇంకా తల్చుకొన్నప్పుడు .... గ్రహణ కోలాటం...

విరిగిన వర్ణ పారలు... నిద్ర నటించిన రక్తపు బెంగ... తీర్పు రాలేదని ఉరివేయబద్ధ ఉత్సవం...

గుమ్మాల్లో తలలు మరో విదిలించిన క్షేమాన్ని పోగొట్టుకొంటూ...

అతను నా మగవాడని చెప్పలేని చీకటి.... చెమట పట్టిన మాటల్ని అంతే బలంగా దుల్ల గడుతూ... ఊడ్చేసిన నిర్మశాల...

రాహగించిన కాగితం ముక్కలు పుండై రక్తం మోయలేని చీర... రబ్బరు తొడుగులూ ఒకరని నలుగురైదుగురు–

నిస్సహాయ లొంగుబాటులో వెన్నుముక కలుక్కుమన్న చప్పుడు... గోడల్ని హెచ్చరించిన పగుళ్ళు–

నూలు చీరలు రక్తంలో తడిచి ఇంకింకా ఉబ్బిన వాసన... విస్మయ గతిలో వర్ణ అనుగ్రహం ఉప్ప తొట్టి దగ్గర రోజుల బిడ్డ చేతుల్లోకి మట్టి ఒక కట్టుకొన్న మాయా భంగాల దాడికి కునుకు ఏదో ఊడ్చుకు పోతోంది.– తెగింపుని పాడుతుంది.

××× ××× ×××

కట్టు దాటిన చిత్ర గుంజారంలో సానబెట్టిన అదే పురుషుడి ఆశ చెలరేగిన సరిహద్దు మూలల్లో ఆమె...

నిర్ణయించుకుంది చెప్పాలనే చెప్పింది...ఆలోచించుకునే చెప్పినట్లు.....

ఓ దేహ శిలల సాయంత్ర సైన్యం... లోపల హెచ్చరికల యుద్ధ కవాతు–

ఎర్రగుడ్డ ముక్కల్ని లోపలికి కూరుకొన్న బిగువు...

అప్పటిదే చరీలు వేసుకొన్న కన్నీటి గండంలోకి తూలిపోతూ

చెమటతో ఫలించిన నిద్ర ఎడారుల పింఢం...

ఊరికే రాని బాలింతల తాళం చెవితో... కిర్రున శబ్దంతో ఎగిరిన వింధ్యస్సు నిగుర్వుతో తవ్వలేని మోస రాలు బాటలు...

వశీకరణాన్ని పిండుతూ...చిత్రించిన వెదురు మూలంలోకి చొప్పించి చూపు నెమ్ముల రక్త కుండల్ని తాగేస్తూ...

పరిహార ఓటమి... మాంస భూమిలో పురుషుడి తొల్చివేత ఒప్పుకోలేని వీరంగం...

నాలుగు చుక్కల మృత్యువు పొడిచిన పుట్టుకలో ఊర్పులు– ఆర్పులు, ఊర్పు ఆర్పుల కాల్చివేతల మాంస భూమిలో సావళీల తూగుడు కొమ్ముని చప్పరిస్తూ... దేహ పదాలు దీప సారాయిల్ని తాగిన ఉన్మాది వాడే...

నేను చనిపోవడమూ.... భూమి మళళ్షీ తన కథతో చీకటిని తోడుకొని విడిపోవడంగా ఉండి... కన్నీరు పెట్టుకొంది...

xxx xxx xxx

కంట్లోకి వేసుకొన్న నిచ్చెనలతో చూపు బ్రెయిలీ గదిని విర్గొడుతుంది. స్వేథ మాత్రల పులకింత... చావు ఒడిలో గళ్ళు గళ్ళు మంటూన్న చేదు యయామలో భయగ్రాహ్యాలు...

నిద్ర చప్పరించిన మరో పేజీలోని నిరుత్తర ప్రసరి ఖాళీల కోత...

ఇక్కడేదీ అన్నట్లే మాట్లాడదు - అనుకొన్నట్లే దగ్గరకి రాదు. అనుకోకపోయినా మాటని కట్టుకొంటుంది.

కాని చెప్పి చెప్పక చెప్పుకోలేని అభ్యంతరంలోకి స్త్రీగా తప్పుకొంటుందా?

పొర్లుతున్న ధూళి మాటలతో కల నిర్మించిన నిర్మశాల...

పొందికగా సర్థుకొన్న నల్లని నవ్వుల మృత్యు కావెడని అంతా కలసి తీసుకెళ్లారు.

నడుం కిందుగా కొత్త నెలల బరువు... లొంగిపోలేని జంట తలరాతల పాత గది... కొన్ని చీరల్ని అంటించేసిన బూడిద.

నొప్పిని అలవాటు చేసుకొన్న డైరీలో బ్రెయిలీ నిషాల మృత్యు ఒప్పందం.

xxx xxx xxx

భయాన్నివ్వడానికి సిద్ధంగాని మృత్యుపాతర మలుపు చివరి నిద్రకి ఆగింది.

నిగ్రహం ఎత్తైన నవ్వుని దుఃఖ కాగడాలు ఓడిస్తూ చీకటి పులుముకొన్న సాధారణ చావుల నిండుతనాన్ని మోసుకొంటూ... చల్లారిపోతున్న హద్దు...

తన హద్దులు నిండా కడిగిన దీపాన్ని సర్దుతూ...

ఎనిమిదో రంగులోకి మారిన ప్రసవ ఘూతం ... కమ్మేసిన స్పృహని ఊడదీస్తూ వెన్ను ముకలు తుడుచుకోలేని మరకలు.

కన్ను పట్టని దోసిలి నిండా వీర్యపు రెక్కలు- పెదాల భయం నింపుకొంటూ నిశ్శేష చూపులో పొత్తికడుపు గుడులు...

చీకటి గట్టిపడుతూ నిస్సంశయ సన్మాదం-కాళ్ల ముద్రల్ని పోత పోసాక నిర్థయ నిర్లస రక్త సలాసలో విస్ఫోట నిద్రల అరుపులు.

యాత్రాన ఆంధ్యత -దుఃఖాన్ని రుద్ది రుద్ది తెగ్గొట్టిన ప్రసవాలు-

అసమ్మతి కలిపిన రశ్మితో కలో చీకటి నిలువెల్లా ఆక్రమించిన గోడల మధ్య గాలిలో పండుతూ ధూళిగా రాలుతున్న నడకలో మట్టీ రాళ్లూ.. దిష్టి తీసిన నిర్మాణం తాగే తాగి... ఆశీస్సుని అంటే మామూలు చీకటిగా కురిపిస్తుంది. ఆమె గుర్తిస్తుంది... కలగంటుంది.

xxx xxx xxx

సంగుమాయి దోసిలినిండా ఎండా... వానా కొండల దీక్ష..తన కొత్త చీరలో పువ్వులు గుమ గుమ లాడతాయి...

అప్పుడే మళ్లీ కొంచెం ఇంకొంచెంగా చెప్పలేక జేరగిలబడ్డ నిద్ర తప్పిదాలు– సైగలతో... నిండిన సాధనలతో... అతని ఛాతీలో మొదలైన మంట–

స్నాన సింధూరం పూర్ణమని గొంతు లోకి పడతారు– అదే చిత్ర సుధ కాన్వాష్ రంగులై సౌమ్యధర్ తడుస్తాడు.

కిస్తు భేకి కళ్లు లేవన్న మాటేగాని ఆమెని చూడగలడు... వినగలడు.. రెప్పలిన కరగదీసుకొన్న చూపు మడుగులు నిళని సత్య చపడ్ని శుభ్రం చేస్తున్న నల్లని రాతి చేతులు–

మెత్తని రెక్కలపై నిలువు కాళ్ల వాసటపై సల్లించిన పెదాల నిట్టూర్పు...

ఆమె తన దేహ గాలింపుకి ముందే తలుపులు బిగించి దీపం వెలిగించింది. కిటికీలని తాగి మెట్లని అతుకు పెట్టింది.

నీటి సడుకని ఊపి... నావికలు చెబుతూ మెదిలే ముసురు దాడులకి... మరిగిన స్తంభ పొగలతో కప్పెట్టి... చూపుని తనదని కాక తొడిగాక చేరే విధంగా గమ్యస్థలం నిర్మశాల...

xxx xxx xxx

శతాబ్దాల రంగుల దీపం పైకి దుమికిన జలతారు వరదలో నిలదొక్కుకోలేని దేహ ఒగుర్పు...

అగమ్య సృష్టి జోలెలో అంచులకి గొంతుని చిత్రిస్తూ...రంగుల పట్టుపై తాయత్తుని ఊడదీసి... దేహం ధరించిన కన్ను...

నేనై సన్నగా చేస్తున్న చప్పుడ్ని సర్దుతూ... పొడిబారిన ఎడారిలో... చీకటి నులుముకొన్న మృత్యు గారఢి....

స్థాపాల్ని నువ్వుల నూనెలో తడిపి అగ్ని పీడనని పుల బెట్టాక... మరో కబురు లేని ప్రయాణంలో... నా ఆమె నాలో చేస్తున్న కదలికల స్పష్టతలోకి అనుసరించే దిశావర్ణం గడ్డ కట్టిన లాంతరు విడుపులకి.... తను తడుముకొంటూ అతని చూపుని కల చేసాక...

నిద్ర చర్యల్ని అనేక సంకెళ్ళతో కప్పిన తప్పిదాలకి నెరిసి పోతూన్న అఘటనలతో వేడెక్కి...

కుంకమలు కల బెట్టిన తుఫాన్...

అతను మరీ ముందుకి రాలేకపోయాడు... ఎవరికీ అర్థమూ తెలియలేదు...

xxx xxx xxx

నిలదీసిన రెప్పల్ని కడుగుతూ కౌగిలి లోపల సిగ్గు పడుతున్న పెదవి... గుప్పించే వాసన–దురాగతం – ఎక్కడా లేని పొగ...

అవహేళనగా కప్పుకొన్న కర్పూర చీర మండి– చీకటికి నివాళి చెప్పింది.

నేలపై ఇంద్రధనుస్సు... గోడల్లోకి చౌరియం గాలి.

నీటి రంగుల చీకటిని తాగిన ఊయల చెంపలపై... అలానే వాలిపోయింది.

నా లోపల ఇంకా తగలబడని వాక్యాల తెంపరితనం... పాటల సద్దిని తీసి కుండెడు రక్త శిలల్ని కడిగే కేకల నిర్మిష్ట స్థలం....

అద్దంపైన ఆమె దేహం పైన... ఒకేలాంటి గీరులు... తల్లడిల్లిన సశ్వాస నిగిడింఉలో... చిపేసుకొన్న దేహ విపాతంలో....

అక్కడక్కడా చిర్రెత్తిన ... చీల్చుకో తిరిగిన అరుపుల గండం...

తను ఆర్మాణీ... ఆర్మాణీ కాదు...

దేహం తనది కాకపోయినా... తను ఆర్మాణీనా?

దేహం తనది కానప్పుడు తను ఆర్మాణీగా ఎందుకు బాధ పడుతుంది?

ముసుగు పట్టిన పూనకాల ఒగుర్పులో... రెండోకొస బిగించిన ఎత్తుగడ.

నిర్వాళ దేహ సగంలో నీళ్ల మూటని ఈడ్చుకొంటూ మృత్యు వేగిరపాటులో ఎవరో ద్గరకి జరిగి వినిపిస్తారు.

ఆమె స్పృహ తప్పుతుంది.రక్తంతో విలవిల్లాడి ఖాళీ అవుతుంది.

మాట దడదడలాడి కట్టేయబడుతుంది. చూపు గజగజలాడి తలదించుకొంటుంది. వెన్నెముక సవసవలాడి అతని కాళ్ళపై కూలిపోతుంది. ఇకన్నీ వేళ్లాడే జాగ్రత్తలు.

సర్దుకోలేని సమపాళ్ల భయదాహాలు...

యుద్ధ సరిహద్దుల్లో చీకటికి లొంగిపోలేని నిస్సహాయ ఆర్ధ్రమయత తోడిపోసుకొని నిపాసిత స్థిరాలపై గోడకి కట్టుకొంటూ...

ఒక్క విడుపులో చల్లారిపోయిన ఆర్చివేత

ససాంఘుత వ్యూహ చక్రంలో ఇమడక తొల్చివేసుకొన్న భూమి-

దూరాలపై ఇంటి గుమ్మాల్ని సానబెడుతున్న బిగుతు ముఖాలు...

నిద్ర స్థలంలో పునాది త్వతకాలు... దేహాన్ని నిలువునా పాతిపెడుతూ...

చలన ద్రవాల గ్లాసుల్ని బోర్లించారు... నిర్మశాల మధ్య గదిలో...

దేహమనే చెక్కు చెదరని భయం... విళామయం

స్థలాన్ని వదిలిపెట్టిన నది పునాదుల్ని ధరించిన కొండలు

××× ××× ×××

బ్రెయిలీ యుద్ధం చుట్టూ గుండ్రంగా తిరిగిన శత్రుదాపుదలలో... నిప్పు... నీరుల సెగల ఊట... కమ్మేసిన ఊచల అంచుల్లో... సాగింపులేని... లిపి భయంతో వెచ్చని తడి...

రక్షించుకోవడానికి శత్రువుని భూమిలోపల వెదకాల్సిందే-నిద్రని దగ్గర చేస్తున్న రెప్పలు చూపుని వదలిపెట్టి చీలిపోతాయి.

సరీపగళాం ఒత్తిడి రంగుల మంటల్లోకి రెప్పల చొరబాటుని ఎగదోసిన కంపనాల చెట్టు ఊగుతుంది.

వెదుర్లు కాలుతున్న చితిలో చీకటి తపస్సు పూర్తి చెయ్యలేని చావు.

ముడుపులపై వదులవుతున్న నిర్ణయాల అస్థిరమోత అతను తనుగా ఒప్పుకోని పూర్ణ కళాకారుడు.

ఏది పూర్ణత్వమని ప్రశ్నించే చీకటి రశోధనలో మళ్లీ మళ్లీ తెచ్చుకొన్న రసిత నిద్రాణింపులో తెగబడి కప్పుకున్న గోడల్ని జోడిస్తూ...

పెదాల అషా... యాళింపుల సొద...

నేను తనకి వ్యతిరేకమూ కాదు... అంగీకారమూ లేదు

xxx xxx xxx

సమయ అంశాల్ని తొలగిస్తూ ... నిద్ర నిండా వ్యాపిస్తూ... మరిన్ని కూడికల తోడికతో ఖాళీ గుమ్మాల పాట... ఒత్తిడి తెర్చుకున్న కిటికీల నిండు గండం

నీళ్లల్లో అల్లల్లాడుతున్న పునాదుల్ని లాక్కెళుతూ... పడవ కాన్పులో చుట్టుకు పోయిన దీవులు... వెదురు మసకలు కమ్మిన అపాయ మోళింపు...

సర్దుకొన్న చీకటి కూపాలు మరలా వీధి గుండ్రంలో ఎదురై మాట పక్కగా కరగదీసిన రాత్రి గాడ్పులో విసిగించిన పాటతో నిర్మశాల...

దుఃఖం సాధారణ మాయని కప్పెట్టాక... చేతుల్లోకి పుట్టుక .... ఒత్తిడి పళ్లెంలో చీకటి బండ్లు చెక్కుతూ... సగ సగం దాడులకి మళ్లీ దొరుకుతున్న మోసాల బ్లూ ప్రింట్‌లపై బొద్దు ముద్రల్ని తుడుస్తూ... గ్లౌజుల్లో జిగురుగా మారే కన్నీరు... చితి నేతనివ్వని రహోయాస చీకటి...

xxx xxx xxx

కలలోకి ప్రసవించబోయే  వెదురు వీణ పురిటిలోనే చనిపోయింది. ఐనా వదిలించుకొన్నాక... సంభ్రమ మొదలైంది... ఊతమివ్వని  కుదుపులు... అల్లాట పునాదులపై దుఃఖం... రావించిన ఇల్లు... ఉడికిన రాగి ముద్ద... నిశికలు పడ్డ ఊరూర సాధింపులపై మళ్లీ ఇంకో తర్పణ ఉరుముని పుట్టిస్తూ వెదికి... వెదికి ... అలిసిన ఊటరేవుల దీపం పైకి ఎక్కాలని ఓడిపోతూ... దుఃఖం సాధారణ శరీరాలకై ఆరాటపడుతుంది.

తను అతనికిచ్చిన కల ఓ మృత్యువు... మరింత పుట్టుక పొందని ఆశ్చర్యం... వరాల్ని నిరాకరించే చూపు గండంలో వెదురు శయ్య... నిర్గామ్య చలి గాలులుపై.... ఎండ గాజుల గలగలపై... గొంతు విరుపుల రంగు నిద్రలపై...చీల్చుకొన్న నిశార్ణ హగ్రలు... సమాధి గుమ్మాలు... ఎగురుతున్న గోడల్లో... మరిన్ని కేకల్ని తోడిపెట్టిన అవస్థలు దాటి పోలేక చేతుల్లోనే పుట్టుక...

xxx xxx xxx

వర్ణాల పురుషుడి వాంఛ శీలానికి నిస్తీర్ణ అపార్థం... దూరాన్ని దగ్గరగా జరుపుకొంటూ... స్త్రీ తలుపుని గమనించే రుజారుణం ఖాళీగా నిండి... మరో బ్రెయిలీ రమ్మింతలో...

వీధులకి చేతుల్నిచ్చిన కౌగిలి... మరో మనిషి లోపలి గదిలో ఆమె కూడా తనేనని పుకార్లు రేపాడు... అర్థం కావడంలోనూ స్పష్టత లేదు...

సంచీలోంచి పొర్లిన ఆత్మహత్యల దిగులు...

ఇల్లుని వదిలేద్దామని రైలు కూత అరుస్తోంది... నిషత్ర ధూళి లేని పట్టాలు... ముల్లు దిగిన ఛాతీ సంచీల్లోకి తవ్వేసిన గాలి..

నీటి పైటల్ని నేస్తూ... చీకటి సమ్మెటలోకి ఆగకుండా కాళ్లని కదిపి... నేనేదో వెదుకుతున్న వాన-

ఐనా చెమట కుండల్లో గడ్డ కట్టిన చీకటి...

xxx xxx xxx

తాండవ ముఖం కప్పుకొని దిగాల్సిన హద్దులతో నిర్మశాల మొదలైంది.

వరమిచ్చిన చేతులతో అవస్థ పడుతూ... స్పంజీవ ముగ్ధతలో ఇంద్ర ధనుస్సుల వ్యత్యాస భూమిని మధ్యగా చీల్చుకొన్న లాలస తెరల చిందులాటలో... ఎరుపెక్కిన మువ్వల పిండాల కుట్రని సంచీలో వేసుకు తిరిగిన అలవాటు...

వికల ఆహ్వానం... ఒప్పుకోలేని గుమ్మాల బయట ఊరేగే చప్పుళ్లని మోస్తు... శరీరగతం దొరికిపోయింది.

కళ్లనిండా కౌగిలి రంజులు కలిపేస్తూ... మునకపు నెలల యుద్ధ కలవం మళ్లీ పుట్టుకని తెలివిగా దాటుతుంది...

సమయాన్ని అంటుగట్టి మృత్యువుని మొలిపించాక ... తెల్లారిన గంధర్వత ఒడిలో... రెండుగా కూలిపోయిన చీకటి నలుసుల వీరంగంలోకి చెమట పిండాల సంచీ మగ్గిపు ... పొగ వానలో మృత్యు మంటలు.... నిద్ర సారపు రాళ్ల కదలిక... కోపాన్ని కప్పెట్టిన సమాధి బరువుల కల్లోలం

xxx xxx xxx

బ్రెయిలీ లోలోహ వ్యతిరిక్త సమాధిలో... నిర్యయ సాధనాల మునక... ప్రతి చర్య రమించిన వినాశనం పై... ఛాతీల్లో రాసుకోలేని పాట...

మిగిలిపోయిన చీకటి పరంపనల భూములు...

పెద్దదైన ఇంటి తలుపు చుట్టూ నిబ్బరపు గాజులు... ఐదారు చీరలు.... కటిక నేల నిద్ర... అహంభమని తిరిగే లోయ ... విరుపు పొదులు బాలించిన కల... శారీరక రౌద్రమ పరిధిలో ఒదిగి పోయిన నిర్మాణం... ముద్ద కట్టిన పాటల మధ్య మాటల్ని తీసుకొని పొడిబద్ద కెరటాలు... అల్లల్లాడుతూ... ఉవ్విళ్లూరుతున్న కన్నీటి దస్త్రాలపై... అవకతవక ఎత్తుల్లోంచీ పడవని లాగిన కాగడాలు...

నీరుని వదిలించుకొన్న సముద్ర... అతని కంటి చివుళ్లలోని పాట...

లిఖిత అమ్మోహన భ్రాంతిలో కుంకుమ తెరలు... నీటి రజ్జల ధూపం...

మృత్యువుని సర్దేసే ఓటమిలోనూ... ఆమె ఇంతేనని వదిలెయ్యలేదు...

xxx xxx xxx

చల్లారిన భయం కలని ఉడకబెడుతున్న గదిలో అద్దం బోర్లా పడింది.

ఉట్టిలో పాలదీపం ఏడవనీయదు... దెయ్యపు గ్రహణాల ఉసురు...

శబ్దంలేని వసారాలో చక్రాల కుర్చీ...

విఫల సాయంధన కౌగిలిలో నెవ్వెన్నడూ చూడని రెప్పల్ని దాటేస్తూ... నీటి నడకల ఒత్తిడి... రొమ్ముల బరువు...

వడబోసిన సంతోర్య గమనికల కుట్రలో ... మళ్లీ చావు పై నుండి తోడుగా వచ్చిన అసహన గొంతుల గొౖట్రు...

అప్పుడే కల వినిపిస్తూంది... కథ మొదలౌతుంది...

xxx xxx xxx xxx

## 1. సంగుమాయి నూలు చీర ... రాగి ముద్ద... సగం కురిసిన కుంకుమ మాయ

దుఃఖం కాని సాధారణ బాధతో ఎదుగుతున్న ఇల్లు ... బ్రెయిలీ రూహతలు... అంచులు లేని చీకటి గుహలోకి సంగుమాయి నూలు చీర దీపంగా మారుతూ...

పోయి పోయి ఒగుర్పు భాండాన్ని తాగి తడిచిన కన్ను కాపాడుతుంది. ఉనికి నిండా నిద్రని కొని తెచ్చుకొన్న పగటి బజార్లో వాళ్లు నాలికలు తడుపు కొని ఒకేసారి గ్లాసులు పగలగొట్టి చూపిస్తూ బట్టలిప్పేయమంటారు. వ్యతిరేక సత్తువల మగవీధుల్లో ... వీర్యం శాపం... కదిలే దిశమొల ఎడారిలోకి...

సంగుమాయి రాగి ముద్ద తానే ఎదురు నిలబడుతుంది... మోసం కనికరించకముందే హంతకుడు ముఖం మార్చుకొంటాడు. దేహం నింపుకొన్న విలోమ చీకటి హత్యకి తన చీరని అడ్డు పెడుతుంది. నడుంకి కట్టుకొన్న బిడ్డతో పాటని పట్టించి...చీకటి నిర్మాణం లోపల అల కుంపటి...

రగిలించీ... రగిలించీ.. ఊదిన వెదురు గుట్టల్లో... లేచే శవాలు... మృత్యు భిక్షకి రెండడుగుల దూరమనగా...నిప్పు ముడి బిగించిన చీకట్లో...

సగం కురిసిన కుంకుమ మాయతో కమ్ముకొన్నా... తెరిపిడి ముద్దలు అతని జోలెని లాగుతుంది.. అతని గాయాన్ని అద్దుతుంది... అప్పటికే కేక... పెడుతున్న రక్తసుల్లని దాచుకొని... కూరుకొన్న చీరలు...చీకటి తుఫాను నిండిన పిండాలు వేళ్లాడటం చూసి... విపత్తు పాపిట్లో... భయాన్ని నింపుకొన్న గుండెపోటుతో వెనకే ఆగిపోయారు...

xxx xxx xxx

నిస్సెర కైపుల దోసెడు గింజల్ని ఉడకబెట్టి తవ్విన పునాదుల్లో దిష్టి తీసిన నూలు చీరల గోడల్ని లేపుతూ... మరో సర్వర దీక్షలోని... పేజీ లిపులు

వెదురు కూపులు మూటగడుతూ.... ఈడ్చిన పొత్తి కడుపుకిందుగా... కంట్లో ఎడ తెరిపి లేని జ్వరం... బట్ట తడిపేసిన రక్తం ... మూయించిన తలుపులు... రాతి గద్దలో గాలిని నింపి... మాంస కమురుని నూలు చీర మూటగా వాసన... చూపించి ... శరీరమనే విల్లోల ధృవ దాడులు రొండు కొని...

రాగిముద్ద నిండా కురిసిన కుంకుమ మాయని అద్దుకొంటూ ... విపాయ సర్వేష్ఠతల ద్రవ దాదులని చూస్తూనే ... తాళం చెవికై గొంతు దాచిన కేకలు... నటించిన కౌగిలిలో ... వెనక్కి పీల్చుకొన్న యానత పిరికి కాన్పుల్లో .... నల్లని

ఉరితాళ్ల జిడ్డు చేతుల్లో ... ఊపిరికి పైన ఎర్రగా మారిన నవ్వు... తెలియక వేసుకొన్న .... నిరాళ అంతం పైకి లాక్కొన్న .... కాలి పిక్కల వేడిలో...

సుళ్లు తిప్పిన పాదాల్ని మిగిల్చి.... ఇంతకు మించి తెలియని వెర్రిపాటలో

గడగడా రాల్చిన చీకటి బట్ట కప్పుకొని... ఇప్పుడేం జరిగిందో తెలిసేలోపే....

పాటని లిపి మూట లోంచి తీసేలోపే.... దేహం ఖాళీ అయిపోతుంది...

××× ××× ×××

తొడగ బడిన లిపి మైకంతో ఆమె తన చిత్రాన్ని కౌగలించుకొంటుంది... చితి...

చీకటి మధ్య ఖాళీల్లో దేహాన్ని దీపం చేసి కాలుతుంటుంది...

యయూరళ దుఃఖ నిర్వాళంతో నీటి గ్రహణం లోకి... దేహ అమీపంలోకి చెదరి

ప్రవహించే దీప గోళం చెప్పుకొన్న కుంకుమ ఊసులు...

నుదుటి పగుళ్లు... పెదాలు రస రసమని చెండాడుతూ ఉసుర్లు... ఉప్పు పొడి

లోకి దాహ రొమ్ముల్ని చీల్చిన రక్త శిలని ఎడక బెడుతూ స్పర్థలు సరి తూగని గడపలపై... మృత్యువు తల వాల్చిన నిద్ర.... రాళ్లు వాగుని చల్లార్చని

హాలు మధ్యలో పాత హార్మోనీ రెక్కల్ని తుడిచే నూలు చీర... ఊడిపోయిన దీప ముఖాతంలోని అపాయ ధర్మన చెదర గొ6ట్టిన మృత్యు

సహ హద్దులో... గోడల్నిండా పూసిన సగం- కుంకుమ మాయ... సంగుమాయి ఇచ్చిన ముఖాలతో తగలించిన శ్వాస...

మరి సగం మృత్యువుని నెమ్మదిగా కదిలించినపుడు గుక్కపోసి నిందించి

నపుడు-తను ఎటో లేక పోగొట్టుకున్న ఊరట రణింతాలు.... ఒత్తిడికి అనుసంధాన ముగ్ధత్వాలని ... రేపటికి చెల్లు చీటీ పెట్టిన రాద్ధాంతాన్ని

సహిస్తూ... ఇప్పటికే మరిలేని రాగి ముద్ద చిచ్చు పెట్టింది...ఈసడించుకొన్న లిపి రెప్పలపై ... పదం సంధి మలుపుని దాటుకొంటూ..

నిద్ర సగంలోకి వెన్ను ఊపిన శూన్య కలుపులతో.... కూలి.. శరీరమేది?

ఎటుతిరిగి మరిన్ని నిద్ర కేకల్ని ... కల ముట్టుల్నీ... సగం రసి కురుపుల్నీ...

కడిగీ కడగక... ఆమ్ల గేహం విర్చిన కేకల్ని ఒంపుతుంది...

మగవాడి ఊరేగింపు... బ్రెయిలీ ఇంటినిండా గుమ్మాన్ని తోడి పోసిన

అధోశ్చర భ్రాంతిని మింగుతూ... రాగి ముద్ద మళ్లీ దొరుకుతుంది...

కటిక నేలపై కూలిపోతున్న రోజూ యుద్ధం కమ్ము కొన్నాక ... విడమర్చ

లేని సంఘార్పు.... ఆర్షణని వోటినిండా నింపుతారు.

ఐనా ఓ మూల మాయా కంకణం ధరించిన చావు... స్వయం కాటుకని

ఒళ్లంతా పూసుకొన్న నిషా రేవులో ఉబ్బాన ఆటలు... శవాలు తేలుతున్న కిటికీల మధ్య భగ్గుమన్న వంటింట్లోంచి.... ఎవరో ఊపిరి పిండిన దీపం మళ్లీ వెలిగి లోనే ఉండి పోయింది....

××× ××× ×××

ఒక రాత సంఘటన... తల మోత ఉద్ఘటన... నిర్ఘామయ సగాలతో...

తోడు తీసి రెండు తలుపుల మధ్య తలలుగా విరబూస్తుంది...

నిషాధార వికృతాలు... జల్లెడ పట్టిన భయముఖాల్ని జోడిస్తూ... వెళ్లి పోవడానికి ఓ గుప్పెడు మట్టి కూడా లేని మయో సంధిలో ... ఆరుతూ....

నిండిపోవడానికి ఓ కథ కూడా లేని లిపి భౌక్రానికి ఓ పేజీ కూడా లేని...

మంథన రాశుల అవస్థతతో... నీరు కొట్టుకు లాడుతుంది...

తనకి మరి మిగలని... రగలని... తగలని...అగలని... నిస్సంతర... నిల్చిన ఎత్తైన

దీవుల్లో పొగ.. ఊద్చేసిన నీట ఝూముల్లో కాల్చే ఎరుపు ఊటలు...సృష్టి చీకటి ముసిరిన గుప్పిట్లో,,, ఊపిరి కాయం లేని చప్పుడులో... మహా

శూలం ఘీంకరిస్తూ... విస్మృత శంఖం పూరించమంటుంది... ఓటమికి ఓడిపోవడం తెలియదు..

రావడానికి గుమ్మం కనబడదు...

మునగడానికి సగం కుంకుమ మాయ అద్దై... మృత్యు రాష్మణ కైపుల చలి

మరుగుతూ...ఛాతీ కనుమల్లో దీపంగా వణుకుతుంది... అనుకోవడానికి అనుకోదగ్గదీ కాదు...

మాయ రాల్చడానికి కుంకుమ నుదుట్లోనే పుడుతుంది...

చావు నేర్పడానికి చీకటి నోట్లోంచే బయటకొస్తూ... అలవాటు లేని నవ్వుతో

పసుపుగా పాలిపోయిన మంటల మధ్య ... ఆగీ ఆగక లోపే... కేకల సంచీ... శరీరాల పాడి గెలుపుతో బిగించి... మధ్యలో విసురుతుంది-

మంట ఎగబాకినప్పుడు పురుషుడు దూలగా చూస్తాడు... అప్పుడే మూడు కళ్ల తలుపుని ఒక్కసారిగా తెర్చుకొన్న మరోచీకటి ఆశ్వాసనల

విశ్వం చెలరేగుతూ... ఇక్కడే అని వెనక్కి పిలుస్తుంది...

××× ××× ×××

పొద్దు సాగిలపడ్డ నీటి రక్కులు... పై మెడ జాకీట్లు... రాగి ముద్దలు ఉడికే గొంతు...

వెదురు గోతులు తాపిన పాటల్లో మృత్యు రాగాణీల శృతి...చెప్పుకోని పేజీలో చీకటి ఎప్పుడంటే అప్పుడే ప్రశ్నిస్తుంది... ఎక్కడంటే

అక్కడే రక్తం వదిలిపెడుతుంది... కాళ్లని కలుపుకొంటుంది... రెప్పలికి రోజూ డైలీ కాని ఒప్పుకోలు...నిండు సగంలోకి ధరించిన కుంకుమ

బొట్టుని తాగుతూ... చీకటి వాయిదాల్లో అంచుల మాయలు... లొంగిపోలేను... ఉంచుకొని అప్పుడే అంటే రాలేను...

పోగొట్టుకొన్నదే ఉంటుంది...రాబట్టుకోవడమే తెలియని మృత్యు ముద్దలు... ఉంచితే మంత్ర గదిలో గడ్డ కట్టిన అన్యాస యాజనలో... సావ మణం...

మరో చలన ధ్వనులకి పట్టుకొని.... చీలికలైన అవస్థలు... విడదీసుకొన్న మొండి మెడలు....నిర్లార ఒరుగు మోతలు... ఎడారి పాపాల

చివర... నీటి తాళ్లని పేనుతో...పాదాల్ని తాకించిన అగచాట్లు....శపించబడుతున్న - దీవించబడుతున్న విడిలో తల కౌగిలిలో... సన్నని

శబ్దాన్ని వొంచి.... ముగించిన స్నానంతో దేహం నిండే ఉంది....రంగులు చలనమాత్రంగా రాళ్లని పేర్చుకొని పోగేసుకొన్న ఆది వశ్యతలపై

తరలింపు నషాగడింపు లో... మరో కొండని లాగి గుమ్మాలు... దేహం నిండా ఒప్పుకొన్న అపనిందల నింద- ఒప్పందాల విందు.... వాళ్ల దీక్షని అద్దాల్లోంచి లాగేస్తూ... విడిపోతూన్న చర్యలు...

xxx xxx xxx

నూలు చీరలు పాడే గదిలో.... తలుపు కొట్టి చూడడానికి మరో దగ్గర దూరం పట్టు...

కొంటూ తెలిసినట్లుగానే నటిస్తూ... లొంగిపోవడానికి ఆ చివర దిగిపోదాం... నేనో గదినై రెండు వైపులా ప్రవహిస్తున్న మోసగాలులతో....ఊరేగుతూ చుట్టూకు... పోయాక.... మరో నిద్రని వొంచిన మహతకి ... పెదాలు పలవరిస్తున్న నలత....తనకేం కాలేదని... తనేం చెయ్యలేదని... తన నిమిత్తం లేని అతని ఎదుగుదలని...

తనకై మిగులున్నానని... తనని మించి ఆచెక్క పెట్టి ఖాళీ అని... నిష్టుర స్ఫురణం లోకి తోడు చేసిన గాలుల్లో... బిగించిన తుఫాను... మొవ్వుల్ని చీల్చుతూ....

సన్నని ముళ్ల పొదల లోపల నిర్ణయాలు నటించిన గుబులు బొమ్మలు- విప్పారిన శరీర గండాలు వొల్చుకోబోతూ... పెదాల తాల్చి లేతని పండించిన చీకటి

పాశ విరళంలో మరో చుట్టేసిన ముక్త సేకరి అంచనా వేస్తుంది...

xxx xxx xxx

విశ్వ సంకెలలు ఊపిరితో కణకణలాడుతున్న శూన్య బిళంలో...చర్యనుంచి...

ప్రతి చర్య అవపాత శైరిపై స్పష్టం చేస్తూ వస్తున్న ఖాళీలు.... కొద్ది సేపు ఒత్తిడి ముంచిన దీపం వెలుగుతూ.... నీరోడుతున్న దోసిలి మధ్యలో

అభద్రతనే పాట దీర్ఘాల రెండో వైపున కరిగిపోయే రాగి ముద్దలు...నీళ్లు ధరించిన బెంగలో.... నిర్ణయ మన్నింపులేని కేకల్ని జోకొడుతూ ఉవ్విళ్ళూరిన ....

నవ్వులని వడపోస్తూ... దాచుకోవడానికి ఏమీ లేని దేహ పరిధి- చెక్క పెట్టెలో పాత హార్మోనీ... తుప్పు పట్టిన గజ్జెలు... నాలుగు నూలు చీరలు...

పల్చని బొంత- మూత ఊడిపోయిన కుంకుమ భరిణ... వెలిసిన ఫొటో భయాన్ని వెనుకటి రోతనీ... ఉబిసిన కేకల్ని... గుడికి దూరంగా

ఉరి పోసుకొన్న మర్రి చెట్టునీ.... అర్థం చేసుకోవడానికి కౌగిలి సగం కూడా.... దుఃఖం పూర్తిగా భరించడానికి చూపు బరువు కూడా ఇక మిగిలే లేదు.

సాహంశ నిర్ణయంలో వెల్లకిలా నలిగిన చీకటిని రుద్దుతూ.... రజోత విపత్తులపై జణ జణమంటూ తెగ్గోసిన స్థితి చేతుల్లో ఉరుములు...

మత్తు వాలులు... గండి పడిన తేట రంగు డబ్బాలు....గుడ్డ మూటలు.... కన్నీళ్ల నిద్ర కుంచెతో అద్దుతూ కలని బిగించి దిగ్గొట్టిన మేకుకి వేల్లాడి...

కాళ్లని తేరిపార చూసుకొన్న మాయా లిపిన బ్రెయిలీలోకి వదిలారు... మంగళ వర్ణ పూర్ణ దేహ గుణంతో... తడీ పొడీ చిత్ర రాజింపులపై...

చేజేతులా లాక్కొన్న బరువు రథాల గుట్టల చింద భయాల రొద...పరిధి నివ్యక్త గేలం లోకి ఒంపిన తెగుబాటు....

మోహరింపులపై.... వృత్త నిభిడాంధ కలలకి ఒదిగిపోతూ... నిశ్చలన ఆయత్నం...

పై కుమ్మరిస్తున్న పొగల కొండని ఒడ్డునే పగల గొడుతూ...సిద్ధాంత సమీకరణ...

ఇక్కడే ఇదే నిల్చిపోయిన స్థితులను దాటుకొంటూ.... పైకిలేస్తున్న అడుగుల గర్భంలో మళ్లీ సంగుమాయి నింపుతున్న కలై మిగిలింది...

××× ××× ××× ×××

## 2. బ్రెయిలీ మృత్యుతాలు... గ్రహణ చప్పరింతల దీపం.... తొలిచూలు గాయం

నిష్కమ కణం ఏక సందేహంలోకి దూరం జరిపి పరుగుపెట్టే రైలు... అక్కడ నిల్చొన్న
సంగుమాయిల వంతెన పొంగిపోతూ... అస్పృశ్య మైలల దాసోహం...

ఆ మూలన ... కొండ చిత్రం.... దిగువున... మత్తు ఊడల మర్రి చెట్టు తొరల కింద...
నీళ్ల బెంచీపై తనని కాక ఈదులాడే గ్రహణ చప్పరింతల దీపం

తల తెగి పడిన కలతో పడవలు బోర్లా పడ్డ కాన్వాష్ పై.... చూపులేని మిటక....

రెలపుని ఒత్తుతూ... మరో నిర్వచనంలోకి బ్రెయిలీ మృత్యుతాలు... మృత్యు స్పర్థతో నిద్ర అడుగుతున్న దిద్దుకొన్న చెమట బొమ్మల కాల్పులు...తర్పణ అద్దాలపై.... గదుల్ని స్థిరం చేసిన నిర్మశాల రొమ్ములో .... పాలదీపం...

ముట్టించిన గానుగ గుడ్డల వాసనలో... తొలిచూలు రేజస్సు... గాయం కారిపోతుంది.... మాంస పిండాన్ని వదిలేసి వెళ్లిపోతారు... చీమల గుట్ట...

వాసన సంచీలు.... తుప్పు పట్టిన చెత్తకుండీ... గుక్క పెట్టిన ఆకలి... ఒరిగిపోయిన మృత్యుతాల దీపంలోకి... సరాసరిగా చొచ్చుకుపోయిన అల్లల్లాటల

సాహస చిత్రం... సహభద్ర మోగుతున్న అంచుల్లో పైకీ ఊర్పులు... బరువెక్కిన భుజాల మీదుగా... నలుపెక్కిన కల జాడీ లోకి... దేహం లోంచి...

బయటకు తీసిన మేకుల్ని నింపుతూ... మృత్యుతాల తొలుచూలు...దీపాన్ని చప్పరిస్తూ.... సర్దీ సర్ధని కలశ సమాధిపై చెదిరిపోయిన గుడి...

బోసి పోయిన మెడలో... నిండిపోయిన ఒడిలో... రాలాడీ తలలు...తొలిగాయం చప్పరింతలకీ వాడు నోట్లో గుడ్డ కుక్కుతాడు– నుదుట్లోకి

పోటెత్తిన ... హోరు రవ్వల బ్రెయిలీ చమురు... బోర్లించి దీపంగా...కలల్ని... వాటి రాతల బ్రెయిలీ లిపిని మసి చేసి... వణుకుతూ అరుస్తోంది... ఇక ఇదంతా మామూలేనని... సగం సగం చెప్తూ.... తొలిచూలు గ్రహణం

లో నీరు కట్టిన గాలి బంధనాల మృత్యువు చుట్టూ కాఫలాలు... చల్లారుతున్న రెప్పల ఒకింతలో అసహనం ... నిప్పు మొనలతో బొబ్బలెక్కిన పెదాలు... ఒక నిబ్బరమూ రెండు చోట్ల మాసి పోతూన్న ఇంటి గదుల్లో నింపాదిగా....

పాతి పెట్టిన సంగుమాయి... ఛాతీ రంగుల శబ్దమూ... ముఖాల రొద...

xxx xxx xxx

అవస్థ చుట్టూ అవస్థ... గల్లు గల్లు మంటూన్న శ్వాస తంత్రులని నాన బెడు

తూన్న పొద్దు గుంకిపోతూ... నుదుర్లు బలంగా కేక పెడుతున్నాయి. రానివ్వని గోడలు... తొలిగిపోయిన అలార రంగులు.... చిత్ర సుధ నలిపి పారేసిన

గ్లాసులు... సిగరెట్ ఫప్‌లు... నింపాదిగా వదిలించుకొన్న చీకటి.... సంస్త్రాణ చీకటిలోని... మూతపెడుతున్న మక్కల... ముక్కల గ్రహణం... నానిపోతూన్న

కలల్ని... వాటి పునాదుల్ని... నాటు కొంటూ ... మృత్యుతాల ఊరట.... సంగుమాయి నీరు పోసిన డైరీ...

పొద్దు గుంకని స్వేథ వశీకరణ పై దాటు చివరలో... నలకల కాటుకని పూస్తూ...

స్నానం చేసిన దుప్పటి మడతల్లో.... ఊపిరి రొమ్ము ఎండిపోయింది. అడుగంటిన తొలిచూలు గాయం... ఎక్కడ లేని ధూళి గాజు అంచుల్ని రుద్ది...

నీరు తీసిన వర్ణంతో కాన్వాష్ పొగని తాగుతూ కొత్త పునాది... సహస్వత దండన... బ్రెయిలీ మెట్లకి దగ్గర పడి నెట్టుకుపోతూ... మరలా పని

పోయిన మృత్యుతాల సవ్య నిరంపనలపై గతి జతుల రణ కక్ష్య... తిరుగుతూ.... తిరుగుతూ... చేరీ చేరని ... ఉండీ ఊడిన నలిగీ నలగని...

కొండల్లోపల విశ్రాంతి చొప్పించిన చలనంలో సిరాధ్య గండాలు... నిద్ర మోమాటాన్ని చిలికిస్తూ నల్లని అర్ధ్వాహలపై... కొన్ని కొన్ని నీటి మసకల... మరిన్ని మరిన్ని చీకటి సదుల తత్వస్థిర్మలని తాగే చిత్రాలు...

××× ××× ×××

తొలిచూలు మృత్యుతాలు... బ్రెయిలీ చప్పరింతలు ...ఆరాళ్ళ దీపానికి...

సాధారణ రెక్కల్ని అతికించి విరిగా పడిన పొడి దాహం కత్తెరలు... దీపంతో పేజీల ఇరుకులో వేడి... రాజీలేని అసహన మాత్రలతో గుబులు కడుపుని నింపాదిగా మోస్తూ... అహతహ తీవు తలపై తలుపుల్ని పెనవేస్తున్న

నడక  నిండా నీరు ధరించిన వెన్ను ముకల ముడికి లేచిన తలలు... వివృశీలం... మళ్ళీపుట్టిన సందడి.... రుక్క పోత.... నీటి సజ్జరత...  తొలిగాయం ఒత్తుకొన్న వీడ్కోలు... వదిలేసి  అలానే పోతారు... నిరంతర పరాయి మగ్గింపులో చుట్టుకొన్న గోడలు... లొంగిపోలేని చర్యలు....

కలబడుతూ.... ఊగిస నిర్ధాణలపై వెగటు రాలగొట్టిన రంగులు... తీపి మొవ్వలు పీల్చిన తిరుగుడు చక్రంలో మోమాటాలు పొదిలిన కాటుక  పొడిలో తడి తీర్చిన నివ్వెర పాత్రలో నీళ్ల అడుగంటిన వేటు....

××× ××× ×××

నిర్ణయం ఎప్పటికీ స్పష్టం కాదు.. అంటి పెట్టుకొన్న మృత్యు గారఢీలో... తొలిచూలు

ఇల్లు తలుపుల్ని తపతపా బాది నిర్ణయాన్ని స్పష్టం చేసే మైకం ఒరిగిన భయం మృత్యువుని కాపాడుతూ దీపం  చెప్పుకొన్న అబద్ధం...పేజి పేజీకీ బ్రెయిలీ లిపుల గ్రహణ భౌతికం లోకి రాలిపోతూ... నైవేద్య నిందలు....

అసహాయ అంచుల్ని నిందలతో లాగి కట్టి... నిబ్బర తలుపుల మధ్య....

నెల నెలలా కాన్పు వీధుల్లో మరిన్ని శత్రు గుడారాలు లేచిన చప్పుడుని కప్పెట్టి...

కాళ్లని ఈడ్చుకుంటూ... పెదాల ముఖానికి సిగ్గుని అద్ది భగ్గుమన్న నిద్రలు... గ్రహణ చప్పరింతలు.... సాళ్య కలశ బంధంలో స్వయం ముగ్ధ... ఒత్తైన

నవ్వులో... కొత్త బిగువు... కప్పుకొన్న సహ గాయ తొలి మత్తులపై... ఎత్తుకొన్న అపరిఘాతాలు.... ఉపరి మృత్యుతాలు రమ్మంటూ.... భయం పొంగిన

పళ్లాల్లో వడ్డించిన బ్రెయిలీ పొడిని కల్పుకొని వెదురు పాట... మీటుతున్న గొంతు లోపల నిస్సార యాతనతో రెండు కళ్లనీ దాచుకొన్నాను... ఆకలింపులేని దీపపు నెత్తుల గ్రహణం.... చుట్టూ భయం చీకటి.... నీటి పగల

గొట్టిన ఇంటిని తొల్చుకొంటూ కాళ్ళ మధ్యగా దూసుకు పోయే సంకెల – ఆపి ఎప్పటికప్పుడు ప్రశ్నే.... సమాధానమివ్వలేని చీకటి మిగులుతూ వెళ్తుంది.

అలిగిపోని తొలుచూలు నెలల్లో నల్లని గ్రహణం మళ్ళీ పండుతుంది. రాయని వీలునామా దోసిలి భిక్షలో పూర్తికాని పరీక్ష....

నిశ్చర ఊరడి మైకంలో కాళ్ళు కప్పుకొన్న .... దేహ గంధం.... చిట్లించిన వేడి... నిస్సాహసంగా.... నిస్సార సాతికంలోకి... విడిచిపెట్టిన కౌగిలి... సవ్వెరపాటు పురుష నీలం లోకి వార్చుకొన్న పూర్ణ గ్రహణం ... ఇల్లు...

xxx xxx xxx

స్తంధన గ్రహణాలు ఒత్తిల్లిన యాతనపై కుమ్మరించే నిత్సాహ భాగాల్ని...

ముక్కలు ముక్కలుగా మిగిలిపోని మడతల నిండా కెవ్వుమనే చివుళ్ళు... అమాంత ముఖాల్ని నానబెట్టిన రుద్ధ గొంతుక ... రానిపోని తెరల చాటులో....

గొడవలు పడుతున్న గొంతులో మొలిచిన గ్రహణం చీకటి చూలు... చేతుల్లో ఉంచిన తొలి మైల అఖాత దక్షిణ భాగంలో అలలు చేరకముందే...

నిగమ్య ధూళి కమ్ముకొన్న సంగుమాయి నిర్మశాలలో... దీపాల ఆత్మహత్య... ఉబికిన చనుబాలుతో బ్రెయిలీ కాన్పుని ఓదార్చే కళ్లు ... శబ్ద మీసాల నవ్వు...

ఒక నటన మరిన్ని... తెగువుల తెరల్ని కట్టుకొంటూ ఊరట నింపింది... మందగించిన చూపు... చీకటి ఒడిలో మర్చిన లిపి... నిద్ర మిగుర్పులో...

అన్నీ వడ్డించి... ఉంచిపోయిన పళ్ళెం... రాలేకపోయిన కిటికీలు గుత్తులు గుత్తులుగా వేళ్లాడుతూ.... నీరు గడ్డ కడుతున్నప్పుడు... రాలుతున్న

గ్రహణ గాలుల పూసల్ని దండకడుతూ.... గుడి మంటపంలో చితి... చూసి నాలుగు పక్కలా జాగ్రత్త చేసిన అగమ్య ... గమ్య... దహనాల చప్పరింత–గుభిల్లున లేచిన కలలు చెట్టు విరిగి... కౌగల్నిండా కెరటాల ముట్టడి...

బోర్లా పడ్డ దీవిలో విరిగిన మృత్యు చూలు... ఎబార్షన్‌లో చిత్ర సుధ...వాకిలిలో... నింపుకుపోయిన నీటి స్తంభాల వెల్తురు. కునుకి పోయిన ....దీపంవాలు...

నిలువెల్లా శరీర తావులు... నీళ్లోసుకొంటూ చప్పర్ని లిపి చేసే అరుపు– అవరోహ మెట్లకి ఊడిగం చేస్తూ ఆమె పైకెత్తడానికి విరగ్గొట్టుకొన్న భుజం...

తరుముతూ...తరుముతూ... ఆయాసాలకి లోయల్లో ఎగిరే సమంతులు– భయామయ గ్రహణ కప్పులపై మేకులు రాలగొట్టిన వాగులు...

స్థిరం కాని జాగ్రత్తలని గోడల్లోకి ఎత్తుతూ... కాగితాలపై పాకిన చిత్రాలు...అపాయ రుద్ధంగా రెప్పలు తొడిగిన గ్రహణ సీమలు...

గుంజేస్తున్న రోడ్లల్ని ఖాళీ చేస్తూ... మరిన్ని దీవులకి బిగించి పోయిన సంకెళ్లు...

తలుపుని వాళ్లు ఊపిరిలోకి తాళ్లతో కట్టి రాకుండా పోయారు... తొంగి చూడలేదు... నిరసించబడ్డ పుట్టుకల కుప్పతొట్టె పక్కలనే మాంసంగా

ఏడుపుని శిథిలం చేస్తూ... రక్తం ఊడ్చిపోయిన దోమలు కొరికే ఎలుకలు...

xxx xxx xxx

గ్రహణం మోకరిల్లినప్పుడు...తన ఉనికి నిరసించబడ్డ పుట్టుకలు మట్టి లోపలకి

రోదిస్తూ వెళ్లిపోయిన ... వాన సాయుధ ఖండంలో బ్రెయిలీ ఆనవాళ్ళు... నిషాయ రాలన... అతని గొంతులో స్వర గ్రహణం వీడుతున్న ఆలన...

మొదటి రెక్కని విరిచిన చప్పుడుతో ఎగురుతూ... కంట్లో ఆరిపోయిన శీలం–పొద్దుగుంకక ముందే చీకటి లసలు చల్లార్చిన రౌరంభ మృత్యుతాలు...

స్వేథ కూపం పండిపోయిన మృత్యు వశీభరణ... తొలిచూలు పొగడ... నిర్గమ్య చరణ రాశుల్లో... చీకటి మూస్తూ... రైళ్లు కప్పెట్టిన ఇనుప మేకుల

గోడలతో... రక్త తర్జుమాల చిత్రసుధ గ్లాసుల గొంతులో ... పాటకి వెదురు స్తంభపు కాగడాల్ని మోగించి నడుస్తూ... చెమట మాసిన ఇల్లు...

xxx xxx xxx

చీకటి కొండల మర్రి నిప్పుపుట్టలు పేలిన చప్పుడు... నిస్సంభ నిర్మాణం

నిర్మశాల దీవించిన కేకలతో పిండుతున్న అసహన భాషలో పాట... పల్లవి లేవదీసిన తలుపు కుర్చీలని కావలించుకొన్న ముద్ర దేహాలు కనికరిస్తూ...

ఎత్తడి సరీపాలతో... దుఃఖదుమారం రేపిన దుమ్ము రగుల్పులు... చక్క బెట్టుకొన్న రెప్పలు కదలాడుతూ... పెదాలు గసపోస్తూ... నస పెట్టిన

జుత్తు పునాదుల్లో గ్రహణానికి దొరుకుతూ... సరికాని మెట్లు... లోపల చిదిగిపోయిన ఇసుక బొమ్మల పోలికల్ని వసపోస్తూ... డాల్చి చూసిన

వర్ష పాత్రల్లో... రక్తంతో ఊపిరాడక దొసికి భయాన్ని తీసేసారు... లోపలే మృత్యు గ్రహణం బ్రెయిలీ శకాన్ని దిద్ది సిగ్గు పడుతోంది...

రాలిపోయిన చీకటిని నేస్తూ.... భయ మంటపాలు గాల్లో కలుస్తాయి...నిర్మశాల నాలికపై దీపం వెలుగుతూ...కేకల చమురుని సర్ధి... తత్ బాష్పతతో

భయం కప్పి.... వెన్నుని తాగి... నొప్పిని కాదిపి... ఊదుతుంది...

xxx xxx xxx

కంట్లో పొద్దు చేర్చని దీపం.... తోడి పోసుకొన్న దుప్పటి రొమ్ములు.... ఏదీ

మరోలా లేని సంధి గగ్గరింతలో పరాయి దశల ఊరట తేలింది... ముతక గంటలు గణ గణ మంటూన్న తడి... చితికిన మంటలు కణ కణమంటు

వేడి... నిపుణుడు మంచు పక్కగా నవ్వినప్పటి ఆందోళన పండుతుంది...నీళ్లు గుచ్చుకున్న కన్ను... కోపగించబడ్డ అసహన పోట్లు... పెదవి నొప్పిని

లాగినప్పటి మాట... అక్కడనే చుట్టేసుకొని చెరిగిపోతుంది...మువ్వల్ని మింగిన కెరటాల శబ్దంలో మట్టి బొమ్మల తీర్థం... తీసే ఉంచిన

వెదురు తలుపులకి దీపం వేళ్లాడుతూ.... కూర్చున్న గాజు బుడ్డులు.... అనుమానంగా తేడా తేడాగా రెప్పల జోలెలోకి...గ్రహణం పండించిన చీకటి

వడ్డించిన మృత్యువుని తింటూ తొలిచూలు.... తనని తాను కాపాడుకోవాల్సింది లేదని అతని చెవిలో చెప్పే సరికి...

అతనికి చెప్పడానికి ఏం మిగల్లేదు...

xxx xxx xxx xxx

## 3. దోసెడు వింధ్య డి... మృత్యు బ్రెయిలీల కాళ్ళు... ఊటరాల్చిన చీకటి

దోసెడు విధ్య డి.... కాళ్ళలోకి ఒరిగిపోయిన కన్ను....పెదాలు సహనాన్ని

మోస్తున్నప్పుడు మృత్యు బ్రెయిలీల కాళ్లతో ముసుగేసుకొన్న ఇల్లు... ఊరంతా తిరిగిన విందులో... ఉండీ లేక పోయిన అతిథుల హాలులో... నిర్మశాల....

దీపం కప్పిన కలల లాంతరుల దుప్పటి కింది అతనుంచిన కబురు... తను మరో ముఖాన్ని అడిగినప్పుడు... మాటల్ని ఒజ్జు చేస్తూన్నప్పుడు... నిర్యాణ

దుఃఖాన్ని అంటే అనుమానంగా తుడుస్తూ... దోసెడు ఊలు రాల్చిన చీకటి వింధ్య డి కాళ్లు... శత్రు గుయ్యారంలోకి పోతూ.... పోతూ... సాయం పట్టిన అనుమానాలు...

గడ్డ గడ్డలుగా మరిన్ని ముద్దల్ని పేర్చి.... దీపాల్ని పిసికి... బ్రెయిలీ కుట్రలు... నోరు పాతది... కన్ను లేని పోని చీకట్లోని ఆఖరి అతిథిగా వింటుంది...

కరిగిన గాజు కొండల్లో... నిర్మశాలకి బిగించిన చీరల మధ్య.... లాంతరు కల్లాపులు...

జల్లిన చీకటి దోసిలిలో... నమ్మకంగా ఇంద్ర ధనుస్సు చనిపోయిన రోజు... వింధ్యడి కొండలకి ఎర్రగా పులిమిన గంటల తాడుని బిగించి... అద్దుకొన్న

తేనె మునకలు... చీకటి తవకలు.... భయం మోరడి తీసేసిన పాట... అతనికి దీపాన్నిచ్చినపుడు సన్న బారిన గొంతులో ... నిద్ర పూర్తి చెయ్యని...

బ్రెయిలీ నోట్స్‌ని చింపుతూ...శంకరం భుజాలు మోసిన వెదురు గాలి.... చిత్ర సుధ వైన్ గ్లాసుల్లో రంగులు కలిసి... ఇంకా తెలియక అనుభవించని హత్య... అద్దాల నీలం గడప...మృత్యు ఊలు చుట్టిన దీపం... నీటి పాదుని కట్టిన

శీలపు పడవలు... మునిగీ మునగని దీవుల మధ్య నిలువు గొయ్యిల గుడి.. స్నాన తీగల్ని ... పాట నిడుపుల్ని... రోత గడుపుల్ని ... వచ్చీ రానట్లుగా...

తెలిసీ తెలియనట్లుగా అల్లుతూ.. దూరం తెచ్చుకొన్న చీకటి ఊలు...

xxx xxx xxx

తీయని వెన్నె ముకలోకి నడిచిన బ్రెయిలీ కాళ్ళు... నిస్సంగ వ్యవధిలో చిత్రవధ...

తొలిగించుకోలేని తలుపుల మీదుగా మెట్లని పగలగొట్టారు... పొగలు...

కంట్లో జ్వరపడ్డ చలిగుండాలు... పెద్దవైన కాళ్లని జరిపి... మరోలా భయం....

బట్టలు జలజలా రాలుతున్న దుఃఖంలో సిగ్గు పడ్డ నిగ్రహాల పొడి చీకటిలో నేనే మిగిలాను...నిర్మశాలకి ఆనుకున్న చెట్టులో దీపం మిగిలింది...

నిండు కన్నుని ఒత్తిన అడుగుని... దాచిపెట్టుకొన్న అవస్థగా ఉండిపోయాను.... ఎక్కణించీ ఇక్కడ పడిపోయిన పగటి భయాలు...నిర్ణయము... నేనూ....

సగం సగం దుఃఖంగా గ్రహణాన్ని తాగి తూలి పడిపోతున్నారు...మరింత కనికరం లేని దోసెడు వింధ్య డి చీకటి చప్పరింతల్ని కౌగలించుకుంటూ....

మెట్లని పేర్చుకొన్న గొంతు నిండా... ఆవిరి పట్టిన మురికి గాలి... శూన్య గుండంలో వెదురు ముడులు రాలుతూ...

నీటి తూములు పాడుతున్న పాటలో మళ్లీ దీపాన్ని లాక్కుని.... కలని వెదుకుతున్న ఇల్లు....

xxx xxx xxx

దోసెడు వర్ణ నిర్మలంలో మలుపు బొమ్మలు.... రేగిపోతున్న... అరుపులో కాళ్ళు... పొగ నిండిన చిత్రాలతో నిస్తార వశీద్రవ స్తమతం...

పచ్చని గోడలపై కన్న మాయా కుంకుమల పల్చని ఊపిర్ని నిందిస్తూ... ఊలుగా... రాలిపడుతున్న నమ్మకాలు ఎగురుతూ దీపం ముందు వాలతాయి...

నిర్మశాల చెదరిపోదు...దట్టమైన అరుపులతో సముదాయాన్ని దాటుకొంటూ....

ఒత్తిడి తెరల సగం చీలికలో... గాలుల్ని పిండే సాంబ్రాణీ కలనాలు... లొంగిపోలేని ఆయుస్సు సమీపంలో ... రాని గతులకి పట్టిన పెదాల సత్తువని...

పీలుస్తూ.... గాజు పోగుల గడువుని పాతిపెట్టిన భయాలు.... గద్దించిన తాళాల గది... నిర్లిప్త మోక్షం... ఖాళీ సాగిల మూర్తుల మోక్షంలోకి సర్దుకొన్న

కుదుపుల్ని జోకొడుతూ... బ్రెయిలీల కాళ్లని శుభ్రం చేస్తాయి.. నిద్ర మరో కలలోని మృత్యువుతో మాట్లాడి నిర్మశాలలోకి వస్తుంది... దేహ సంధికి

సిద్ధం కాని భస్మం గోడల మధ్య గుర్తుగా ఉండి చెప్పి జార్చుకొన్న ... జీవ నవ్వుల మీదుగా మానిపోయిన ... శిక్షా శిథిలంలో జార్చుకొన్న నిద్ర బంధం....

నిర్లలీన ఆయుధాల్ని మండిస్తూ... అన్నీ మాటలు శబ్దమివ్వవు...కళ్లల్లో కరగిపోయిన నీటి మూటల్ని కప్పెట్టిన నిర్మశాల మెట్లనుంచి వేళ్ళాడుతూ....

కొండలపై సంకెళ్ళ తాడుని పేనుతూ ద్రవరుణి ఇగిరిపోయింది.

xxx xxx xxx

ఊలు చీకటి కలశ రొమ్ముల ఎండలో పాటని నెమ్మిది చేస్తూ... ఇంకాస్త పరిచయం

పొడి పొడిగా రాలుతున్న పెదాల వానగా కుమ్మరిస్తూంది... చిత్రంగా కదలదు... శిల్పంగా పగలదు...

దేహంగా మిగలదు ...వాక్యంగా చనిపోదు....

మాటగా చిక్కబడింది... మాయ మాయగా దూరమైంది... నిద్ర ఉక్కిపోతున్నప్పుడు... ఉడకబెట్టిన కప్పుల్ని వడపోస్తూ... గోడల్ని ఊదాక...

కథనాల గుట్టు చెదరకముందే నిలువుగా పాతేసుకొన్న పొగ...చుట్టుకోని ఇంటి తాళం తొంగి చూస్తూ... గడపలు ఆవురుమన్న నీళ్ళతో మృత్యువుల

ఆవలింతని కాళ్లు పట్టుకొని ఆపాక... బ్రెయిలీ లిపికి పాట దొరికింది...ఊసూ పలుకూ లేని గొంతునుంచి ఆమె వింటుంది.... అడుగులన్నీ సాయం చేసిన

నడకలుగా తేలుతూ... పెదాల మధ్య దీపంలా లోనికి వెళ్లతాయి.... నిద్రయ శైరూప్య అద్దం... నిప్పు మోసిన చీకటి తానుల్ని చుట్టుకొని నోరు కదపని

కేకలతో... సవోస దీప నెమ్ములోకి అతికిన రంగుల మెడ... తలవాల్చుకొన్న భయలాలతపై తేరుకోలేకపాయి పొర్లిపోతున్న చీకటి దోసెడు...

వింధ్యడి మూటని గట్టి...నిర్మశాల పునాదుల్లో ఉంచారు... అపాయ సుళ్లు దాటుకుంటూ.... నీరు పాకిన తాళాల వంతెన... నలత నలతగా

కప్పుకొన్న కంబళీ మోతతో...దేహం పట్టుకొన్న నీటి పగుళ్ళు.... సంపద... నిర్మశాల దీప మోజులపై... సాశీస్సులని పగబడుతూ....పొద్దు కారని

భయలొసుగుల్ని సర్దుకొంటూ.... వినశ చర్యల ప్రస్మరణ

xxx xxx xxx

రేపటి పేజీలోకి రాలేని బెంగ.... ఇమ్మన లేని కంటి నీరు...చల్లారిపోయిన నిశ్చింత...

నెగడుని వెన్నులోకి కట్టుకొని.... అభవు చీకటి చీల్చివేతలు...

ఛాతీ నెమ్ములో పలవరించిన చదులు చిత్రం పాడుతుంది... వెనకా... ముందూ కాని ఒకే

దూరంలో.... అగచాట్ల హద్దుని నేసి.... విరిగి పోతుంది...

దిద్దేయబడ్డ రెప్పలకి గాటు పెడుతూ... కాలదన్నిన నుదుర్లు...మృత్యు బ్రెయిలీల కాళ్ల

ఇక్కడిక్కడే... ఇప్పుడిప్పుడే... ఇలాగనే .... రక్షించబడ్డ వెలితి ...

నిగీష రూములో తొలి మెరుపులు పోగుచేసుకొన్న గోడు... నోట బిగువులు....

సాధ్యం మైకంలో తడుస్తూ చెమటకి పుట్టిన నీటి కుదుపులు.... ఊలు రాలిన చీకటితో ఇల్లు కప్పబడుతూ నిర్మశాల ఒడిలో దీపంతో కలుస్తూంది....

లుకలుకల భూమిలో పెద్దదైన గుడిన తెగ్గొట్టిన మెట్లకింది చలనాలు... విరుద్ధ సామీప్యమై ముందుగా ఎదగని భయం.... అద్దీ అద్దని ధ్వని రంగులు చిక్కనవుతూ...

సంధి సందర్భంలో ముఖం కడిగిన కల ముఖాలతో అద్దంలో ముఖం....ఊలు నేతలపై బ్రెయిలీ కాళ్ల దోసెడు ముద్దల్ని అంటించి నిర్మశాల అడుగు

అడుగుని తూచుకొంటూ.... సంగుమాయి చెక్కపెట్టెలో కాగితాలు...

xxx xxx xxx

దూరం తగలని శబ్ద సాధన .... దుఃఖం పొరతాడిన దుమ్ముగా ఎగురుతూ శంకరం

వెదురు మూటల హాలులో చొప్పించిన చీకటి బొరియల గాలి... శోధిస్తూ నిండిపోయిన పాట... చిత్రసుధ రంగుల మైకంలో తలంచిన గ్లాసులు...

స్నానం చేస్తూన్న కాన్వాష్...అతడు మోసుకొచ్చిన గొళ్లాల గది... నిరాకరించడానికి లేని అస్థిరమైకం...సొలసిత స్థిమితం కాని ఊలు పల్లారింపులు...

నిర్మశాల కొవ్వొత్తుల బండి దిగబడ్డాక....చప్పుడు రాలిన చీకటి... ఎక్కడో దిగబడ్డ పిలుపు... ఉన్నట్టుండి తన్ని లేచిన.... వడుపుగా దుప్పటి

చుట్టుకొని... అతని పాటలోకి మరేం వద్దని పరుగు.... కలలు.... అతను గుమ్మంలో చెమట ముద్దై... పాకి పాకి మాయమయ్యాడు... ఆవిరి మైల...

సాలోచిత పరామర్శ.... దగ్గరకాని నిరోచిత అపరి క్షేమం... మంత్రించినా మాసిపోని అవశోఖ నిర్ఘాంతం... ఒత్తిడిగా చేతుల్లో దిగుతూ...

తనకి తను చెప్పుకున్నదే... అతనికి విన్పిస్తూనే ఉంది.... ఇంకా చీకటి.... ఊలు రాల్చిన సంగుమాయి చీకటి క్షేమంలో నిర్మశాల దీపం కుదురుకొంది...

లేనిపోని వణుకులతో గొంతులో హోరెత్తిన నీళ్ళ మంటలు ఉరిమిన మెరుగులు ... నిద్ర చెంపల్లోకి వెళ్లి వచ్చిన నిమిర్పులో గుమ్మాన్ని తీర్చి ...

తేలికపడ్డ ఇరుకులో మళ్లీ కలుసుకొన్న మెట్లని తీర్చేసాం... అతనిలోని ఆనవాళ్ల పంటతో.... స్పూన్‌లు తియ్యబడ్డాక.... కలల్ని సవరదీస్తాడు...

అక్కడ పురుషుని గొళ్లెం చప్పుడు ఆమె గొంతులో దిగింది... నీరు కార్చిన శరీర గుండం ఆమె చర్యలు అర్థం కాని అయోమయం...

అతను ఈసడించుకొని బిగించుకొన్న తలుపులు.... కాసేపే అలా మిగిలాయి...

xxx xxx xxx

ఊలు గజ్జెల్ని ఊదుకొంటూ... వింధ్య డి మరో గదిని నింపి....పాట పోసుకొన్న కన్ను....

వినిపించడానికి ఆర్కెస్ట్రాలో ఏం లేదు... దేహం చుట్టూ దుప్పటి...కంట్లో విరిగిన దూలం... రాలిన గోడ.. తవ్విన మెట్టు... చెట్టు మోసిన హాలు....

వెన్ను ఎగిరిన గది.... అండ లాక్కుపోతూ నిర్మశాల ముడి....యుద్ధంలోకి వీరుడి పాట ఒలికింది.... గొంతులోంచే చిత్రాన్ని గీసి దేహం

మరో క్షణంలోకి లిపి రతాన్ని గీస్తూ తలుపు కొడుతుంది... అప్పటికే పొదుగ్గాలేని గదిలో మరింత సిగ్గుగా.... కదిలే చీకటి...ఊలు మెరుపుల

బ్రెయిలీల్లో ఏ దేహమూ కల మిగల్చని పెద్ద అరుపు...నమ్మకం దాటిపోయిన ఆశ్చర్యంలో నిర్మశాల...

అతని ఎదురుగా మళ్లీ దీపం...

గాలించిన పల్లవి నిండా భయం చెప్పుకోలేని భయాలు.... ఊపిరి కదుపుకోలేని కలలు దేహం మిగుల్చుకోలేని కట్టడాలు... రక్తం కట్టడి....

లేని చిత్రాలు..... మాటకి తొందరలేని పెదాలు.... నుసి మాయ గ్లాసుల పొర్లింత... నిగమ్య సహన తంత్రి మోగుతున్నప్పుడు

అతను ఆమె కాళ్లని కళ్లతో తడిపి కూలిపోతాడు...

xxx xxx xxx

నీరు పుట్టని తలుపుల్ని లోతుగా మండిస్తూ.... నిరంపు గతంలోకి మళ్లీ పుటల్ని

వెదకిన శంకరం వెదురు మొండాల్ని తాకి బతికిస్తాడు... చిత్ర భ్రంశాన్ని కౌగిలి చేసిన సమస్సులు నిప్పు మడిలో నీరంతా కప్పి సాగు

చేసిన ఊలు చీకటిని... పర్చి చల్లార బెడతారు... పునాది రంపాలు పరపరామ్మని.... అనాథ వేషాలు హు హూమ్ అని...

పెదాలతో పెదాల మూకుమ్మడి దాడిలో అహాల రక్షణ.... వద్దనుకున్న గుడిలో రెండు దీపాల్ని వదిలిపెట్టిన సంగుమాయి కళ్లల్లో...

పెదాలు నిశిత రాజీలకి గగుర్పొడిచిన ధూళి రశ్మి... పక్కలకి తప్పుకొన్న ఎండ.... దాచిపెట్టిన చీకటి... తడి ఊపుల మంటకి

మళ్లీ నివ్వెరతో గాలించిన నిర్మశాలలో మృత్యువులు....అదేదో కలలో వింధ్య డి...బావుందనుకునే ముందే ఎగురపోతూన్న దీపాల

పడవని తాకుతూ.... మళ్లీ నిండుకోని మెలకువల నలత... మొదటి గది మెట్లని కడిగి చీకటిలో తనో నేనో కాననే గంటల

ఆపదతో అతని పాట చీల్చిన నిర్మశాల నిర్భస్నానం...తెలిసిపోయిన సముద్ర తవ్వకాలు... నీరు పుట్టని లోయలు.... దాహం నెమ్మ

దించని కలల్ని లాక్కొంటూ....నిర్మశాలల్లో రాలిన చీకటి... దాటుకొంటూ... నిద్రకే నిద్రరాక విర్చేసిన నిర్యోల వ్యవధిక జుత్తుని

ఆరబెట్టి... కళ్ళ మెరుపుని ముట్టడించిన దోసెడు గాలి... వెదుకుతున్న కెరటాల్లో ఉండీ.... లేదాన్ని పాట.... ఊలు స్పర్శల్ని ముంచేసి

దీవుల్లోకి ఆమె నిర్మశాల వెళ్లి పోతానంటుంది....

xxx xxx xxx xxx

## 4. స్వస్థ మృత్యు గండాలు.... అవతలి దీప నిశ్చల.... చిత్రసుధ గ్లాసులు

మృత్యు వాత్సల్య దీపాన్ని నిర్మశాల పైకి సాగనంపుతూ.... సంగుమాయి తన ఉనికితో కురిపించిన కుంకుమ వాన.... పసుపు మైల...

అప్పటికవి స్వస్త మృత్యు గండాలు.... కలల్ని వెదుక్కొంటూ రాలిన దీవులుగా మళ్లీ పుడుతూ...గజ్జెల్ని పూస్తున్న చెట్లుగా ఉంటాయి...

ఆమెగా ఆమె నిర్ధారిచని పరిథితో... చూపుకి వెల్తురివ్వని మృత్యువుతో.... తనని తను తనకైతను హత్య చేసుకొన్న చీకటి... రాక్షస గెలుపు.... పగబట్టిన దీప రాగిలులోకి చిత్ర సుధ విసిరి పారేసిన

గ్లాసులు పట్టి కుదిపేస్తున్న కాన్వాష్‌ల్లో అతని తల అవతలి దీప నిశ్చల.... అన్వయ కూపంలో తోడిపెట్టిన భయ హోమం.... వదులు

చేసిన మృత్యు గండాల్లోకి సంగుమాయి తన పడవని వదిలిపెడుతోంది... కెరటాలకి ఏదో చెప్పి దీపాన్ని జొకొట్టి.... చుక్కానిని తెంపుతోంది....

నిద్ర ధరించిన నీటి ముసుగుతో దీవిని చేర్చుతుంది... గుడి నిండా ఏదో చబుతున్న సంజ్ఞలు గాలినిండా ఏదో వొలికిస్తున్న

నిట్టూర్పులు... గొంతునిండా ఎవరో చుట్టేస్తున్న పాటలు చీరల్ని గొంతు మడతల్లోకి అద్ది... కాళ్లతో నిర్మశాల పునాదుల్ని పట్టుకొని

దీవులు కూలకుండా .... పాత గుడి బయటకు తీసి చూడమంది....అప్పటికది... ఇప్పటికీ అదే... ఎప్పటికీ అదే.... నిశ్చల భయాన్ని ... స్వయం

చరణ కదలికలపై పాటని జోకొట్టి... తట్టుకోలేని దీపం...

xxx xxx xxx

మృత్యు గండంలో చిత్ర సుధ నిశ్చల.... అవతలి స్వస్తతలో దీపాలు...

గ్లాసుల్లో నీటి తమకం పురించిన మృత్యు హొయల పాట.... రంగులు సరిగానీ కలుసుకోవు.... రావెజ్ పాటు.... నిర్మల శరీర నమ్రతలో ఊరేగు

తున్న బజారు.... అప్పటికే దొరక్క తప్పించుకొన్న వెదురు రాతలు.... కళ్లని విప్పదీసుకున్నప్పుడే... తను కనిపించకుండా పోయింది.... పెదాలు నలిగి

పోతున్నప్పుడే తను మాట్లాడకుండా నాలోకి వింటుంది. దేహం నిండా దేహం లేని తనం... ఆధారం నిండా ఎగురుతున్న ఆపదలతనం...

గురుత్వ అభవం నిండా చీకటి కమ్ముకున్న నిషాతనం.... చీకటి నిండు గుమ్మంలో శాపానికి వేళ్లాడుతుంది...మళ్లీ మరలా చెప్పుకొన్న

మాయా రతుల శోకంతో వెలపరాన్ని దాచి కలసిపోతానంటూంది... వీటి కలవరం... దీప నిశ్చలమూ.... కమ్ముకొని దట్టమైన చప్పుడు.... రెప్పలు కూల

బడుతూ.... కలబడుతున్న మరిన్ని నెలలకి .... ఇంకొన్ని లైన్లు.... లిపిని వెనకా ముందూ చేస్తున్న పాటతో... అకస్మాత్తుగా దాచిపెట్టిన నిద్రతో....

పెట్టెలో మంట రాజేసుకొన్న నిర్మశాలల మరో దేహం....

xxx xxx xxx

గ్లాసుల్లో స్వస్త దీప నిశ్చల.... నీటి రాటలు.... తెగిపోయిన దీవిలో... దివ్య మంగళి క్షణపోటులు తేలిపోయే నిద్ర మృత్యుల ఒత్తిడి

విలవిలల రూహ్య స్థితి.... దేహంలో నిర్జించి పోయిన తొమ్మిది నెలల అఖాతం...

మరో శుద్ధితో అద్దుకొన్న రంగుల దీవిలో ఎత్తరుగుల నిర్మశాల... గండం నిండిపోతున్నప్పుడు చిత్రసుధ ఎత్తుకొన్న గ్లాసుల్ని గాలిస్తూ....చీకట్లో

సగం తెగ్గొట్టిన ఇల్లు వెదుక్కొన్న శత్రువు ఆనవాళ్లు... సవగేళ అప్పగింతలో శృతి రోసి పోని హార్మోనీ...వలత తుడిచేసినా సాగిపోయే

చీకటి దట్టత పరుచుకొన్నప్పుడే... మెదులుతున్న దీపం వానగోదుల్ని .... మృత్యు చీకటిలో స్వస్త విందుల్ని తాగుతున్న నిర్మశాల...

××× ××× ×××

బోర్లించిన ఖండానికి తలుపుని మూస్తూ.... తమవిత్తు కొండలకి నిచ్చెనల్ని

వేలాడదీసి.... తలకిందులుగా కాలుతూ చిత్ర సుధ రంగులు.. తనో మృత్యు పరిచయం... రెప్పల విసుగులో ఇంకా ఖాళీకాని గ్లాసుతో...

పారబోసిన నిద్ర.... అతనిని ఏదో అంటూ... తలుపేస్తూంది.... దుఃఖమనే చెప్పుకోలేని చీకట్ని విదిలించుకొంటూ... అయస్కాంత బిందులో...

నిఘః గతాన్ని సర్దుకొని .... పేజీలకి అడుగంటిన నిష్ఫలత.... నీలిగి పోయిన నల్లని లిపితో గడ్డ కట్టిన నిశ్చల దీపాన్ని వెచ్చజేస్తూ.... పెదాల

పొయ్యిలో రెచ్చిపోయిన కేకల కుప్పని తుడుస్తూంటారు... రోజూ ఆ గోడల వేల నిందింపుల వెనక వీర్యపు మతక మరకల్ని అంటించుకొని

నడిచేస్తూ... చీకటి పిదిలినప్పుడు చివుళ్లలో లేస్తాయి... సమాధుల్లో నీటిగుణం ప్రవహిస్తూ.... దేహ తమనం దీవులుగా కలకల్లాడుతూ...

నాచుబోసిన గుడిలో సగుమాయి వెన్ను ముకల ఆయుధం.... నీలి పత్రాల దేహపుటంలో కణ కణ లాడుతున్న చీకటి వాజాల్ని ఇంకా వార్చి....

బొట్టు బొట్టుగా మృత్యు పంపకాన్ని కట్టిన వెల్తురు జాడ... మృత్యువు చరుస్తూన్నప్పుడు చిత్రసుధ రంగుల మధ్య కూలినపుడు-సామ్య

ఆసరాలు అనుమానాలకి దూరం జరిగినపుడు ... ఏదేదో... ఓటమి కాని లాక్కునే తనం... ప్రయత్న లొంగదీసుడులో చెదిరే నిష్పత్తులు...

ఆగిపోని నియత రణంలోకి...కాళ్లు పొగబెట్టిన నెప్పులు అంతా కలిసే పోదాం.... అలా...అలా.... ఉన్నట్లే ఉందాం...దొరికిందేదో తెచ్చు

కోవాల్సిందిగా చేసుకొందాం...చీకటిని నిగిర్చి గడుపుకొందా... సహన వికార చిత్రంలో ధూళిని నింపిన అరుపులు.... ఆమె ముక్కు నత్తుకి

వేళ్లాడుతున్న బ్రెయిలీ హవుస్‌లో కొవ్వొత్తి మత్తులు... ఊదేసుకొన్న అతని కంటి చూపులోకి తన కన్నుని వెలిగించి బూడిదవుతుంది....

కల మాట్లాడదు.... నివ్వదు.... ఇచ్చుకొంటూ పోతుంది...

××× ××× ×××

కురిసిపోయిన సముద్ర తవ్వకాల్ని దాటుకొంటూ నది ప్రవహించే పాతగుడి చుట్టూ

కర్పూర నిధులు భగ్గుమన్న పునాదులో నిర్మశాల.... దీపం ఎవరిచ్చిందీ కాదు.... వస్తూ పోయింది... దానికదే... సృష్టి గురుత్వంలో సమయ

తలం ఊగిసలాడుతూ ఆమె మాట ఆగిపోతుంది... నిద్ర గడించిన కన్నులో చీకటి మొదలుని కనుక్కొంటూ .... వెదుకుతున్న కెరటాలు....

ఊపిరి ముంచేసిన దీవుల్లో మరిన్ని కల విందులు ఎగరేసిన పడవలకి ... వేళ్లాడుతున్న నోళ్లకి కదలాడుతున్న కొండలకి.... మలుపు

రంగుల్ని పూస్తూ.... బయటకు లాగిన రెక్కలు... నీటికి పొగని కలిపి ముఖానికి గాని సంతస్సుని ఎగదోసి నుదుట్లో పల్చని చెమట

తొందరపాటుకి... నీరు పోస్తూ... చేరనివ్వని గుమ్మాలు.... అతను పశ్చాత్తాప పడతాడు... ఛాతీ నిండల్ని పగలకుండా ఆపుకోలేకపోతాడు.... ఊపిర్ని

చీకట్లోకి పిండి.... నుదుటినిండా కాలిపోతాడు... రాళ్ల అలజడికి పోసుకొన్న అలారధూమం కాళ్లని వేలాడదీసి రెప్పల కినుకని

సర్థుతూ.... మెట్లపై జావగారిన చూపుని లేవదీస్తారు... బ్రెయిలీ వణుకుల .... రాత లిపుల స్క్రీన్‌పై.... నీలం భావుల నిష్పత్తి గృహాల్ని తవ్వి....

నిర్మశాల సర్థరతలో కడదాకా .... కెరటాల తోవ.... దొరకాల్సిందే దొరికిందని పోగొట్టుకున్న వరకూ తెలియదు.... పోగొట్టుకొన్నది దొరుకు

తుందని... పోయే వరకూ మళ్లీ గుర్తుకు రాదు.... గుమ్మాలు విఫలం కావు... కాళ్లని ఆకర్షిస్తూనే ఉంటాయి...

కిటికీలు స్పష్టం కావు.... అతనిని కాపాడాలనే చూస్తుంటాయి....

వెనక తలుపు మూసుకోదు.... అతనింకా నిద్ర పోలేదనే విసుగు ముగిసి పోకున్నా....

××× ××× ×××

మృత్యు గండం తరిగిన ముఖాలతో... నీరు తీసుకొన్న సముద్ర రేవులకి... చెమట

మంత్రాన్ని గొంతులోంచి లాగుతూ ...దీవులు మాటని తెచ్చుకుంటాయి.... రాలగొట్టిన ఒడ్డుపై అతనికి గజ్జెలు దొరుకుతాయి... చీకటి దస్తూరీలతో

వాటి గోడల్ని రుద్దుతూ.... చిత్రగ్లాసులపై తీరిక శబ్దం వస్తాయనుకున్న అతిథుల కాళ్లకై దీపం కంగారు పడుతుంది..... చనుబాల

కేరింతతో నిశ్చల సుధ ప్రవహించి.... తొణికిసలాడింది... చెట్టు మరింత వినమ్రతపై విరిగిపడింది... నిర్మశాల భుజాలపై భూమి తన

బొడ్డులోకి చూసుకొంటూ అద్దాన్ని చూడమంటుంది... గతం మైలని స్నానం చేయిస్తున్న సృష్టి సూర్యాణంగా అతనికి అప్పటికే వది

లెళ్లిన కబురు దొరికి.... సంగుమాయీ అని పిలుస్తాడు... వదిలెళ్లిపోయిందని తెలిసేసరికి... దీపం అడగమన్న కల జవాబుని వింటూ....

శంకరం వెదురు చూపుల్లో పాటని గమనించలేకపోతాం....

xxx xxx xxx

ఓడి పోవడానికేం లేదు మృత్యు గండం తప్ప... స్వస్థత తప్పుకొన్న  అవతలి

దీప నిశ్చలలో హంతకుడి ఆయుధం అద్దంలో ఇరుక్కుంది.... అది బయటకు రాదు. అతను లోపలికి వెళ్లలేదు. నిర్మశాల గొంతుని సవ

రించుకొన్న... దీపం మింగేసిన చప్పుడుతో .... దీపోహన... నల్లని కొలిమిలో  నీటి విగ్రహం కొలువు... కొలిమిలో ఎర్రబారిన నుదుటి పోరు...

గొంతు లిఖాతంలో రెండు సార్లు నడిచిన ఒకే దారి.... చీకటి కొత్త చేస్తుంది... చీకటి భయాన్ని పోగుచేసి సముద్రంలో తర్పణని

ఇచ్చి.... కెరటాల్ని ఊది.... ఈమె ముడిని బిగిస్తూంది...సహనాభిని.... సృష్టి నాడిని కత్తిరిస్తూ.... పుట్టుక దొరికాక.... తొడల్లోకి రాలి....

పోయిన రక్తం చుక్కలు అడుగంటుతూ... ఎత్తిపోతలు చిత్ర సుధ ఇసుక తలుపులు బార్లా తెర్చినప్పుడు.... గ్లాసులు నిండా కలని ఇస్తూన్న

ప్పుడు... అతని మసకలాల్చీలో పొట్లాలుగా మృత్యువు.... నిద్ర గండం తప్పిన దీవుల్లో తలలేని విగ్రహాల సొద...నిర్మశాల సమాధి....

జ్వర మోకాళ్లపై కమ్మిన పశ్చాత్త కలకలం సర్దుకోదు...దేన్నో బదులు తీసుకునే లోపే.... చీకటి విర్చుకొని... నేనో కల పక్కగా విరిగి

ఇంకో గోడలోకి రంగు విగ్రహాన్ని నానబెట్టి వెళ్తాను...

xxx xxx xxx

గండం కాల్చుకున్న చీకటి నెపాలు- ఇంటి గజ్జెలు వంతెనగా మారినప్పుడు- ఉరి

మిగలని దీవిలో నీటి అడుగుకి చేరిన ఆమె సమాధి- వానలో మగ్గుతున్న బాణీలు ... లేని ఆలాపన.... 'కీ' దిక్కుల్ని ఇంకా సాగదీస్తూ...

పల్లవికి మాట దొరకని తలుపులతో... నిద్రల నిర్మశాల... ఉలిక్కిపడకముందే జోకొడుతుంది....

ఉమ్మనీరై నిద్ర గండాన్ని హత్తుకొంటుంది...

దీప నిశ్చలలోకి దూకీ నీటి రూపాల దాడి సిగ్గుపడుతుంది... అయస్కాంత బెంగల్ని లాలిస్తున్న చంద్రుడి దుప్పటి చిరుగుల్లో.... కలలు

ఉబుకుతూ.... దీప రాశుల్ని మోసిన కెరటం బిగుసుకొంది... నీరు తినేసిన నిర్యావరణ దీవుల్లో .... అస్థిరకి స్థిరతి ముందే దీపం అడుగులు....

అన్నిటినీ హెచ్చరిస్తాయి... గొంతులేని సైగల కలలు.... భయం నలతలు చెలరేగిన గ్లాసులు నిండి.... గాలిని పొగలు కక్కిస్తూ రంగులు...

వేళ్ళాడి... చిత్రంలోంచి దూరం జరిగాక.... ఘటనలు.... అద్దుడు కోపం.... తన నిర్ణయమనే దూకుతోంది.... సత్యం అలానే ఉంటుంది...

ఎవరి భయాన్నో పట్టుకొని పుండైన ఏడ్పులో.... గడువులు.... నిశ్చల భయంగా అలసినప్పుడు పుట్టుక పోగుల కల శిలువని మోసుకొంటూ...

నీటి భ్రాంతిలో కెరటాల తాగిన పాటల హార్మోనీలో మంట... సుత్తి దెబ్బలు... సంకెళ్ళ తాడుని తెంచుకొంటూ.... తేరుకున్న వేడి గడపలు....

ఊరేగింపులు.... కట్టడాలు మృత్యుగండంలో నిర్మశాల...

xxx xxx xxx xxx

## 5. విస్తృత దాపరికం... భయాల లాలగది... చీకటి దస్తావేజులు...

మిగిలి పోయిన మాటలతో.... నిర్మశాల...కదిల్చిన చూపు మరల మరలా...చెప్పుకోడానికి

రాని నిస్తృత దాపరికాల దుఃఖం పోసుకొంటుంది. చీకటిని విప్పార్చుకొన్న మృత్యు స్తన్యంత నిద్రలోకి ఈదులాడుతూ...దేహమవుని శూన్య

బరువుతో... దేహం కనిపించే భయాల లాలగది... ఆమె అతని కన్నులోకి దీపాన్ని ఉంచినప్పుడు... నిండిన నీళ్ళతో స్పృహ తప్పిన చూపు

నివ్విర రంగులో మునిగిపోతూ...దాపరికాల చీకటి...లాలలు... గుండ్రమయ్యే గది గోడల్ని శంకరం వెదురు పొయ్యిలోంచి తీస్తూ... పాటకై... అతని

వెన్ను ముకలోకి కలసి రక్తపు కుండగా వేలాడుతానంటాడు.... విశ్వమంతా విషాదస్త్రాణని చుట్టి ఆవహించిన దీపాన్ని తాగుతూ... నిద్రత వాక్య

ధూళిని జోకొట్టే మాటలతో... కాలిపోతున్న చీకటి దస్తావేజులు.... ఎప్పటివో గమనించి సమయ శూలంతో దిగబడి... మరింత స్వేధ కనుపుల్లో గింజుకొని

నిద్ర సలపరించిన కళ్ళల్లో ఓలలాడుతూ...కుంకుమ బ్రెయిలీ బొమ్మల లిపిని రెప్పల చుట్టూ తిప్పుతూ... అరచేతుల తాపరెమ్మలకి...

పెదాలు దాటే పునాదులపై నుంచీ చూపులు వణుకుతాయి...

××× ××× ×××

నేను నాలాగే ఉండని నీలాంటి వాణ్ణి... నువ్వు నీలాగే ఉండని నాలాటి దానివా...

పెద్దదైన మృత్యు బిళలోంచి పొగల గతంలో... నిర్మశాలపైకి లేస్తూంది... అప్పటికే చీకటిని రాజీ చేసిన శత్రువు ఎదురుగా ఉన్న చెట్టుకి మేకు కొడతాడు... శరీరంలో నిర్గమనం చిత్రం చెక్కబడి... మరింత చీకటి పెంకితనంలో కొత్తగా

దాపరికపు అవస్థలతో హార్మోన్ నిండా దస్తావేజుల చప్పుడు.... నిస్తృత గదిలో చీకటి హు... హూం మంటూ రెచ్చి తిరిగిన నిద్రలో... కల నెలల్ని

చెవిలోకి వింటూ అరికాళ్ళ సంతకంలో రశ్మిని మోస్తాయి. ఎండ కప్పుల గది... లొంగిపోవాలనుకొన్న కేకలు లాలతో చల్లారిపోతాయి. ఇంటి

గమకాన్ని సర్ధుకొంటూ పెదాలకింద వేడి సాగుల నిలోపన... ఎండి బీడువారిన నిర్మశాల నిద్రలోకి శత్రు గుడారాన్ని నింపిపోయిన దస్తావేజులు...

నిస్తృత దాపరికాలు.... సంగుమాయి రెప్పల గడువు మరో కథని కాలుస్తుంది.... వెదురు గుచ్చిన కాఫలాల కొండలో.... భయాన్ని పర్చిన లాలల గది.... నివ్వెర తాడులు.... చిత్రసుధ చుట్టిన బట్టలో గ్లాసులు పొందికగానే పగులుతూ... ఎగురుతూ...

నిప్పుకాల్చిన నిస్తృత దాపరికంలో చదువుకొన్న దస్తావేజులు....ఊరిన నిమజ్జనం రాశుల నిర్మశాల... అందుకోలేని ఒరిపిడి సిగ్గు.. నీటి కమతంలో

అతని పాటకైన గజ్జెల సాగు నీళ్ళని ఎగరేస్తూ.... చీకటి .... నిద్రచెక్కిన హంతకుడి చేతిరాతల దస్తావేజులో చనిపోయిన అద్దం... వేలాడే

మంట.... నోరు తెరవని దీపం... అలానే ఏడ్చిన గుర్తులతో....

××× ××× ×××

అక్కడా ఇక్కడాని తెలియక ఎక్కడిక్కడనో మోసపోయి తనలోకి తను

పోగొట్టుకొన్న రక్తమోళీని ధరిస్తూ ఆర్మాణీ సాక్షి సంతకం మృత్యువు అదిల్చిన బోనులో మరో సాక్షి తన ముఖాన్ని కప్పెట్టి వస్తాడు.

ముసుగు తెర్చినప్పుడు సొమ్మసిల్లిన దీపంలా.... నిర్మశాల... ఉమ్మడి భయచూలుని కన్నీరికిస్తూ... రాలేని గత్యంతర నిడివి హాలులో పోస్తూ...

లాల హోరెత్తిన దాపరికంతో సంగుమాయి నూలుచీర మడతలు.... సగం నిండిన నిద్రలో రొమ్ము జార్చిన కుంకుమల ఆపద సుళ్లు తిరుగుతుంది...నీటి చీకటిలో....గతి ముఖాల సర్ధుడాలో.... వద్దనుకొన్న ఆగని శరీర దాడిలో....

తడి గొంతుల్ని కేకలతో వండేసిన ఉరుముల్లో ఊగుతూ.... నిర్మశాల చచ్చిపోవడానికీ... మృత్యువుని పొందడానికీ మధ్య రైలు ఘీంకారంతో ఇంకా

వంతెనలు నుజ్జు నుజ్జైన మహా చేరికల తేలిక నిప్పులు... శ్లేష్మ సహంకృత... పోలిన పల్లవిపై

రాక తీసిన చరణాలు... శంకరం కంటి

నిప్పులపై రెక్కలల్లార్చిన లాలగదుల్లో.... చిత్రసుధ నీటి రంగులు.... మాయగా తెంచుకొన్న విపాత మెలకువలో దోసిలి నిండుగా చీకటి దాపరి లాలలని

వార్చిన గొంతులో కదపని బోసి కొండల్లో దీపాల వీధి.... గొంతులో అడ్డంగా నిలబడతారు.... ఆకర్షణ మోమాటాల చేతుల్లో ఖాళీగా వెలిసి

పోయిన పాట చిత్ర హాలులో నీటి బరువుల కానుకని కప్పెడుతోంది....

××× ××× ×××

ముదురు రంగుల్లో.... నిద్ర రంగరించిన లాల గోతాముల్లో .... రంగు తీసేసిన ధూళి

తుడిచేసిన నిర్మశాలలో దీపపు వెర్రి నవ్వుకి పండిన భయాలు.... నిరాంగమయ రంపపు ముక్కల్ని ఏరుతూ... తెల్లబడ్డ జుత్తులో వణికిపోతూ...

అక్కడక్కడా దొరికిన పేజీలు....కాగడాలు రుణం వెలిగిస్తాయి... బుజ్జగించిన హత్యలు.... ఒప్పుకొన్న దస్తావేజుల్లో కమిలిన చీకటి నిద్ర....

బరువుల్ని వడపోసిన కల అతనికి దగ్గరగా చనిపోతుంది... ఆయుధ ధూళి కమ్ముకొన్న నిర్మశాల ముందు హంతకుడు తన అద్దాన్ని ....

మరింత రక్తం చుట్టిన బట్టనీ ఆరిన కాగడాగా వేలాడదీస్తాడు.... పాతేసిన హెచ్చరికల్ని మళ్లీ మండిస్తూ...బిగించిన మృత్యువుని వాగులు చేసి....

రక్తంతోనూ....నీటి సొగసుల చూపుతోనో నవ్వుతాడు.... నీటి కాగడాల్ని తిప్పుతూ పాతగుడిలో నల్లగోరిట పెట్టుకొన్న చేతులు....

వెన్నుముకని ఆరేసుకున్న ఇనుప మెట్లని టకటకలాడిస్తాడు... చావు నిద్ర సముదాయం లోంచి.... కుంకుమ సాగుల్ని పాటలతో కలిపి....

చీకటి పాగాలో.... నిర్మశాల మట్టి రుణాన్ని దున్నుతోంది... చిందిన చీకటి మచ్చలతో చీరల్ని నేసి.... నిర్మశాలని అలంకరించినపుడు....

మరింత లోపల ఆరేసుకొన్న కన్నునిచ్చి.... స్పృహ తప్పుతుంది....

××× ××× ×××

చిత్ర సుధ బోర్లించిన గ్లాసులతో పరుగులు పెడుతూ గోడల్ని గుద్దుకొంటుంది...

నిండిన రంగులు కురిసి నిర్మశాల కలల్ని చిత్రిస్తుంది... మత్తు వాగులో తన రంగుల పడవ బోల్తా పడిందని అతని ఒడిలో చెబుతుంది.... చీకటి సొమ్మతకి తలెగరేస్తూ... నీటి భూమిలో కేకల్ని దాటిస్తూ... అతని పాటని

చూసీ చూడక... తన తనకని రాల్చేసుకున్న స్పృహల లాల గది... దేహాలు చెప్పేసుకొన్న పాపాలతో...కలల అరగదీసిన సమయ రెపరెపలతో... మరింత

గడువు లేని మృత్యు వేకుల్ని రాసి... అతని పాటని చూసీ చూడకనే చూస్తుంది... అంటే నిర్మశాల

అప్పగింతల్లోకి దీవించబడ్డ మృత్యు పొలిమెర... నటించబడ్డ

హంతకుడి గొంతు మొర .... శిక్షా సవ్యత యాతనలో నిస్తృతం.... దాపరికాలు కలిసిపోయి... శిక్షణ పెదవుల ఒరిపిడి చుక్కల్ని పిండుతూ.... చెక్కల

ఇంటి చివర గది తాళాల రేవులో నషారోళం వేసే చిందులు... ఊహేసే సంచత గోళంలో.... దొల్లులాడుతున్న మెరుపు మరకల్ని కడుక్కొంటూ....

ఎత్తైన గుడారాల్ని తిరగదోడుతూ నీటి పల్లవుల రంధ్రోమ.... విడదీసుకోలేని భయంతో అతను గజగజలాడుతున్నా ముసుగేసిన నుదుట్లో....

తొణికిసలాడుతున్న అపత్న శిథిల భూమిలో దీపాలసడి... నిర్ణయమిది... ఇక ఎవరి కోసమూ ఎదురవదు... నిలబడమంది.... కూలిపోతుంది...

xxx xxx xxx

నిండిన నీటి పునాదులపై నిర్మశాల ఈదుకొంటూ... పరాయి శబ్దాల పునాదిని

పాటలోకి ఒంపి... శంకరం వెదురు గది గొంతులో నిండింది... ఇంకో తలుపు చివర వెలిగించిన అసహన ముఖాన్ని వెలివేస్తూ.... రాజేసిన తక్కని

చల్లారబెట్టి.... నుదుటి గాబుల్లో ... దగ్గరగా భయం లాలలు.... కాలిపోతున్న పునాదులు నీటి లోపల నిర్థయ నాభి భయాల లాల గడిచి

బొట్టు పెడుతుంది...తనకి తను రాజీపడలేని మృత్యువుగా... సంగుమాయి.... సంగుమాయికైన నిర్మశాల..... నిన్నుగా తనలోకి లాక్కొంటుంది.... ఆమె మరో గదిని చూపించినప్పుడు.... దుఃఖం తెలియని శత్రు పరాయిగా నిర్మశాలలో

అయినా తెలియని మెట్ల సంచీలో నడకగా... మిగులుతుంది.... నీళ్లు ఈదమంటాయి.... రెప్పలు కాలమంటాయి.... మాట నసిలిపోతుంది... గొంతు

సిగ్గు పడుతుంది.... వెన్ను ముకలో పాట చల్లారిపోతుంది.... ఆశపుట్టకగా లేని వివశ లిపి... మరో పేజీకి చొరబడని రొప్పు.... ధూళి

గడించిన గోళంలో... ఊపిరికి మళ్లీ రాజీలేని అడుగులు.... రెండో తలుపుకి అటుపక్కగా... నూతిలో సంకెలల చప్పుడు....ఇంకొంత అధ్యాస్థిథ

పరిచయం చెల్లిపోదు.... నిస్సంగా కూర్చుంటుంది. కల్మష శిల్పంలోకి ద్రావక కెరటాల్ని ఊపుతూ... కంటి చివర మోసిన రొమ్ము

ఖండాల గగుర్పులో... పేజీలని చించి ఉరిమిన దీపం....

xxx xxx xxx

ఎర్రబడే నిస్తృత లాలలు భగ్గుమంటూ గోడల్నిండా మసి బొమ్మలు.. ఏవేవో సంకేత

ద్రవాల్ని దుల్లగొట్టే శూన్యంలో ... లోతు బావులు.... పలవరింపుల ముద్దని నూర్చి...పట్టింపుల యాతనని ఊపుతూ... లోతైన

చూపులోకి మాట తీసుకొన్న దాపరికాలు.... అప్పకవి అర్థం కావు.... ఎప్పటికవో అర్థమై కాళ్ళ దగ్గర వాలతాయి... నీరు మరిలేని కలలో ఎండిన బొమ్మలు ...రాల్చిన ఖండాలు.... నిర్మశాల ఎండలు చీకటిని తలచుతూ... నిష్నాత మత్తుకి ఊగుతూ... గ్లాసుల్ని ఇసుకలో చుట్టి

వెన్నుముకలో సర్ధుతూ ఎంత తడిచినా తలుపుల్లేని ఇల్లు... తాండవ రధాల్ని కూల్చిన భూమిలోంచి... చెమట పూనకాల కలల్లోంచి....

నడిచొచ్చిన నిర్మశాల మరలా దపరికాల అమాంత గళంలో... విచ్చిన విస్తృత గతిలో దస్తావేజుల్ని దాచిపెట్టి.... వెళ్లాక పెట్టెని తెరవ

మంటుంది.... వెళ్లడమంటే నిర్మశాల మృత్యువులోకా.... ప్రశ్న అర్థం కాదు.... అప్పటికే ఉన్న సమాధానంతో....

జవాబు అర్థం కాదు.... అప్పటికే తుడిచేసిన ప్రశ్నలో....

రెండూ తెలిసిన ఉనికి.... నిర్మశాలలో కేవల దీపంగా మామూలు తనంతో నిల్చుంది...

దాటించి నెలలు...నెలకరించిన ఊర్పణలో.... మరి లేని పాట...

xxx xxx xxx

దాచిపెట్టిన నెలల్ని ఊడదీసి... నిర్మశాల కాగడాల్లో ఊపిరి వదిలే క్రమాన్ని గీస్తూ

రెండు చీకటి ఆపదల మధ్య రాసిన దస్తావేజులు... మృత్యువు మరలా మృతువే అని మగలు ఇంటిని సర్ధుకొంటూ.... చీకటి దాచి....

పెట్టాక పాట వెదురు గొట్టంలో అతనికి దొరుకుతుంది... నిర్మశాల కలని నింపుకొన్న సేవరింతల ఒడిలో రెపరెపలాడుతున్న దాహ గింజల్ని

ఉడకబెట్టి ...నీరు పట్టిన చీరలతో నిద్రకి వెళ్ళుతుంది... అద్దిపోయిన భయం....నిల్చొన్న శత్రుజాడలో దొరుకుతున్న రంగులు...

జార్చిన ముఖ కండరాన్ని.... పేర్చిన భయంతో దగ్గర చేస్తారు.... ప్రశ్నించడం మృత్యువుని క్షమిస్తూ నిర్మశాల అడుగున లోయల్లో ఊగడం...

ఊపిర్ని ఎగరేసి దుఃఖంగా చల్లారడం అక్కడే నిండింది... పోగొట్టుకోవడానికి లేని భయాన్ని గుప్పెట్లోంచి వదులుకోవడం....అక్కడా....

ఇక్కడా లేని చీకటి పగుళ్లలో ఇల్లు కారుతుంది...తలుపుల్ని జోడించుకొంటూ.... గంటలు కూలబడతాయి.... చెమట రాశుల్ని తొక్కుకుంటూ

పోయిన దేహాలు గుర్తొస్తాయి.... వీథులు మిగిలాయి.... హద్దుకి నాలుగు పక్కలా దాడి చేసిన సిగ్గు .... అవధిలేని గుణాలు... పుండైన

రంగుల గొంతులో ఊచలు బలంగా దింపేసిన నిద్రలు శరీర అహంభ లోతుల్ని కప్పెడుతూ....విస్తృత

దాపరికాల లాలలో నిర్మశాల...

××× ××× ×××

నిస్పృత భయాల చీకటిలో చొచ్చుకొనొస్తూన్న పొగతో ఎర్రని నుదర్లని ఊరేగిస్తూ ...

అండలేని... ఎండ తడిచిన దీవుల్ని ధరించే మృత్యువుల శూన్యం.... నిస్సహాయత మందగించినపుడు ఒప్పుకొని ఓడిపోయిన కన్ను....దేహ కానుకని

సర్దుకొన్న చెక్కపెట్టికి చుట్టూ బలంగా దించిన ఇసుక మేకులు నిర్మశాలకి చేరిన సమాధి.... లాక్యం నిండిన దీపాల దేహంలో చేకటి దస్తావేజులు

పొంగుతున్న నీలం మొవ్వల ధూళి మృత్యువు.... అతని రంగుల ఊబి పాటల్ని పీక్కొని పీక్కొని.... ముఖం చాటేసిన లాలగదిలో శీత్యపు కాళ్లు... విశ్వ నిద్రకి రంగుల్నిచ్చిన వీధిలో మరిన్ని అనుమానాల్ని జుత్తులోకి గుచ్చి

ముడేస్తూ .... చెవి చీకట్లోకి ఏదో చెప్పి.... తలుపేసుకోమంటుంది... దుఃఖం ఎవరి నుంచి కదిలి నన్నిక్కడ భద్రం చేస్తూంది...నిర్మశాల మాయా మైకంలో

సత్యంగా కాలిన సమాధి లొంగిపోని చావు నడకల వ్యూహాలు.... సంచిత శ్రమల గాలింపు.... కేకల్ని ఆరబోసి.... బోర్లించిన గోడలపై రెప్పల్ని తోసు

కొని మైలలు కల బెట్టిన అనత్న ఆవిర్ల యధాతథం భ్రాంతశిక్షలు.... సర్వాంత బొమ్మలు... భార లాలపై సరిపోని కవ్వంతలు.....

ఉట్టిలోంచి రాలే చనుబాల దీపం కునుకు పడుతుంది... గేలం... ఇరుక్కొన్న కెరటాలు...సన్నని సూదులు నిండిన పునాదిలో... చర్యల్ని అలానే

భద్రం చేసి... గొలుసులతో గొంతుని మరీ బిగించారు...

××× ××× ×××

దస్తావేజుల దాపరికం చేతినిండా మాసిపోయే గాలి వీణలు... మెరవని పాటలు...

వెదురు గుడిలో స్నానించిన.... నసిగిన చప్పుడులో పొరలిపులు... కొన్ని యయూక్త భవాలు కంకణాల్ని మోస్తూ...మోటు కాళ్ళు పహారా కాసే... నూలు

చీరల గడువులోంచి... దీపం చెప్పాలని ముడేసుకొన్న చేదు బొట్టు... తను చెప్పుకొన్న అస్థిర గతంలోకి... చూయించుకొన్న రెండు రంగుల చీకటి....

నిద్రల్ని మోసగిస్తూ... కల పక్కగా విడిపోయి గెలిచిందా... అంచుల చివర అంచులు... రాజుకొని... ప్రశ్నని ప్రశ్నలోకి మెలిపెట్టాక... నీటి

నవ్వుల చివర దీవుల్ని పట్టుకొని ఈదుకుంటూ పోయిన నిశ్చింతలు...పోయిన దేహ ఊసులు.... ఊయల మెట్లని తాళ్లతో నేసి... తిరిగి పోయిన

శత్రు సంచారంలో గండం దాటేసిన పెదాల కనుపులు... విరబోసిన నొప్పి ఫలకలు నుదుటి

మొదట్లో కుంకుమ జల్లు... తనక్కడ

నన్ను దగ్గర చేసుకొందని దాపరికాన్ని అప్పగించి తనింకా నిదానించక ముందే .... నాకు ఇంకేవో.... అర్థమయ్యే లోపే.... ఇదంతా ఇంకోలా మిగలకూడదనుకుంటాను...

xxx xxx xxx xxx

## 6. పాతముడి సాధిల్యం... రంగు దాడుల విసురు... ఒంటినిండా దుప్పటి...

దీపపు పొత్తిళ్లలో నీరు పోసుకొన్న బొమ్మలు... రంగు దాడుల విసుర్లని

తాగుతూ హఠాత్తుగా తేరుకొనే లోపే.... చేతుల్ని చప్పరిస్తాయి... పాతముడి సాధిల్యతని తెలియక బిగిస్తూ... వెనకా ముందూ లేని ఇంద్రధనుస్సుల

రాత్రి.... మరింత చిక్కని రంగుపూతలో చనిపోయిన పడవ... ఒంటినిండా కప్పుకొన్న దుప్పటిని తీసి... దీవుల చుట్టూ పాడుతూ... శత్రు

సాధిల్యతని ముడులు విప్పి అర్థంచేసుకొంటూన్న కాన్వాస్ నిర్మశాల లోంచి దీపం గమనిస్తుంది... మృత్యువు తచ్చాడుతున్నప్పుడు... గురుత్వ

రహిత పాదముద్రలతో చీకటి భయపెట్టి తరుముతుంది... విరిగిపడ్డ గ్లాసులు... తూలుతున్న నిచ్చెనలు... గుండ్రంగా తిరిగే మంచాలు...

నీళ్లతో తడిచిపోయిన దుప్పటి కాన్వాష్‌లో సమాధి.... తరువైన గాజులు గిలగిలమంటూ... గుప్పుమన్న చీరల లోపల గదినితిప్పి....

ఆయుస్సులోకి విసిరేసిన రంగుల మధ్య.... తూలే తను.... కలలు చీకట్ని తడుతున్నప్పుడు.... వెలు వెచ్చని బావుల్లో దుఃఖ నీలాడినపుడు...

సగం కుంకుమ కెరటమే చాలు దీవిని ముంచెయ్యడానికి... శత్రువు తన పాటని దగ్గర చేసుకొని.... మరేదో లేకపోయాక అల్లాడిపోతాడు...

రొమ్ము జడలు.... చీకట్లో నల్ల ముసుగుల గుసగుసలు.... గాల్లోకి లేపి... కెరటాల్లోకి వంచి.... దీవుల్లోకి ముంచి... రెప్పల్లోకి ఎగిర్చి....

పెదాల్లోకి తడిపి... భయం ముందేసిన బ్రెయిలీ శిల్పాలు....

xxx xxx xxx

నిరాలాపిత కూపంలోంచి నిస్సత్తు రాటల్ని దించి... బ్రెష్ ముంచిన సమాధిలో

మట్టి చిందుని వింటూ.... కల వెనకాల కలిసి వినగల్గుతుంది...ఒత్తిడికి వాలిన ఏడు రంగుల చెమట దేహ మృత్యువునే స్నానం చేయిస్తూ

నిర్మశాల బిగువులో దుప్పట్ని చుట్టి పక్కకి జరిగింది.... గాలిని నేసుకొంటూ... నుదుటిని గీర్చుకొంటూ... వెన్నుని పిండిన మట్టి శంఖాల

క్రతువులో.... చుట్టూ మంటని వెలిగించి దోసిలిలో రక్తం.... ఎవరో పిండారా.. దేహం

పండించిందా...చీకటి తనని గెలిచిందా... ఇంటినిండా కనిపించని కిటికీలతో... తెర్చుకోని గుమ్మాలతో విరిగి రాలాడు

తున్న కుర్చీలతో... అతిథి వెనక్కి పంపించిన విసుర్లు... ఒంటినిండా కప్పిన దుప్పటి.... మరో పాటని కాసిన్ని గింజలతో విసిరిన చూపుల

లిపిలోకి తిప్పి అంతలోనే జొకొట్టుకొంటూ... మృత్యువు.... చంద్రుడు దిగాలుపడ్డ గదిలో ఎర్రని ఎడారి చీకటి... పసుపు జెముడు స్తంభాలు....

మన ఇంటిలోపలనే ఖాళీ రంగుల వృత్తాన్ని గీసుకొన్నాం...

xxx xxx xxx

సంగుమాయి దేహ చింతనని ఆరబెట్టి... పాట ముఖాన్ని కదుగుతూ... ఊరడించే

నిద్ర శిధిలాలపై నిర్మశాలని నింపి... తనకి అలాని చెప్పింది.. ఎంగిలి గ్లాసులు... ముసిరిన చప్పుడు... ఆరిపోని నింద... అగరు పొగలు కప్పిన

రాళ్లలో సర్దుకోలేక ... మరోలా రంగు దాడుల విసురు తన ప్రశ్నకి ప్రశ్న రాయించి దూకుతుంది.... పాతముడి...కొత్త గదిలో ఖాళీ

గోడలు... పగల గొట్టిన రంగులతో మోయలేని గోడలు.... రోదక తొనల ఊబి.... అలా మాత్రమే మిగిలిన యజ్ఞదాహం... మరో ముక్కలో

దుముకుతూ.... అల్లాడిన నీళ్ళ మధ్య ఒంటి నిండా దుప్పటి.... దుఃఖం ఆహరించిన కలని ఇంకా దగ్గర చేసినా... అతని దూరంలోనే చడీ గుమ్మం

మరో పురుషుడు లేని నిర్మశాలలో ఒరుసుకున్న దీపం.... రాలుగుతున్న గోడలు.... నిసపర ధాతుక్షేమంలో రంగులు పెనవేసుకొన్న గత

గ్లాసుల ముక్కలపై దేహం మోగిసలాడుతూ... చీకటి....కుమ్మరించిన భయంలోకి దాహ సీసాని తెర్చి.... ఇంకో రెండు గుటల మృత్యు

స్థలాన్ని దుప్పట్లోకి చుట్టి కాళ్లు తలుపుగెడ పెట్టుకొంటాయి. ఇల్లు మరిలేని ఆయాస సాధిల్యంలో....నేననే కాస్త దేహ తొందరని సంధించిన

పుప్పొడి పెదాల రాల్పులులో అద్దిన నుదుర్ల పంపకం...

xxx xxx xxx

కంట్లో దీపాన్ని బయటకు లాగుతూ... చుట్టేసిన చీకటి విలుపుని నమలు చెయ్య

లేక తన నడుము గోడల్ని కదిపి.... శత్రువు తిరుగుతాడు.... విచ్చిపోయిన విసురు నమ్మకాల కలలపై.... దూరం జరుపుకొన్న అంచనా లేని

నిస్సహాయత ఊగుతూ దేహం నీరిల్లిన మూసివేతలు... కొన్ని మరకలకి... రంగు మత్తులకి... పై నీళ్ల ముఖాలకి... ఎత్తైన గోడల గంటలపై

తిరుగాడే భయాల ఋతువుకి ఊరటనిస్తూ మళ్లీ తలుపు... చీకటిని... నెలల నిరక్తిని... విసిగిపోయిన మైలల్లో వేసి కలబెడుతూ... కూల

బడుతూ... జోకొట్టాక ... నిసార్ధరాశులపై చంద్రధూళి.... అంటుకొన్న రంగులు గుర్తురాని కౌగిలి... నీరు గాలించిన ఎడారిలో చీరల

నదిని దుప్పటిగా మార్చిన కలలో.... పాడుతున్న పాతగుడి... పారిపోతున్న కథనాల చిత్తడిలో దిగబడిన నిర్ణయం... స్పష్టత లేని శత్రువు...

పాత ముదుల రంగుదాడి... సంగుమాయి విఖాత దీపం... మరుపులు చిక్కుకు పోయిన నిఘూర జంజాటలో పెద్దదైన పొగ మలుపుని

తవ్వుకొంటూ... నీటి కొండలు కురిపించే రాతి ప్రవాహం...కాన్వాష్ నిండా దిగ్బంధ మృత్యువు... అనుమతి లేని సజారలు దుళ్లగొట్టిన గోడ...

దుఃఖం మరోస్థితిలోకి చెలరేగినప్పటి పాత పోలికలు...పొడుగైన నాలికతో.... కుంకుమ మొలకల్ని వేలాడేసుకొని... గాలి భంగించిన మసక

బెంగతో మరిన్ని కాళ్ల ధూళిని .... పోగేసిన నిర్మశాల...

xxx xxx xxx

సాధిల్యం నీటి గడపలో పాడుబడ్డ నాచు విగ్రహాలు చిత్రాలై.... ఆమె గ్లాసుల

నిచ్చెనని నుంచి తూలిపడి ముక్కలైన కల గుడ్డలు... తనకి తను లేని ఓదార్పు.... అతనికి సాధన మిగిల్చిన నిర్మశాల.... వాంఛ

పరిథి తెగినప్పుడు ఓడిపోయిన రంగుల విసుర్లు.... ఎప్పటికో తెరుచుకోగా నీటి మడుగుల నిష్పాత మోతలు ఊగిపోతూ....

చెలరేగిన ఎత్తులపై... మరో రంగుపొర జల్లుతుంది...వెలపర గండం.... పాయసం చప్పరించిన ఆకలి.... విష గొంతుని అల్లారిస్తూన్న

వెదురు ఉక్కలో.... తాళం పడ్డ అసహాయ మరకలు.... దేహ దమకంలో నిద్ర పోసిన క్షమలు.... ఒడిలో లాలచెట్టుని పాతిన పాట....

ఊలు మొండాల దోసిలిలో ధ్యుతి సంకెల ఊడింది... సమయ నిష్ణాతుడి వైద్య రణాన్ని రవ్వంత మచ్చ మిగిల్చి తుడుస్తూ... కొన్ని

పునాదుల్ని మళ్లీ కట్టిన సంగుమాయి గత పేజీలు....

xxx xxx xxx

సమ్యక స్థితి చిత్రాలపై ఒంటినిండా దుప్పటి కప్పుకొన్న ఆమె గుబులుని పాడుతూ

వెదురు ఊయలలో అతని తిరిగి తీసిన గది... నీటి పొలిమేరలో తన రక్తం కడుక్కొని ఆమె కాళ్లపై వాలి చెమట పిండాన్ని

నరుక్కొంటూ... అంచులు తడిచిన రంగుల గుట్ట....నాయిల్లుని గుర్తుపట్టిన ... నా ఒంటిని దుప్పటి నుంచి పీల్చిన.... భౌతిక

ఆవాహతంలో.... నిశ్చర మృత్యు శిక్షణలో కేకలు.... కదలికల్ని కదలికలని మరోలా కన్నుని వెచ్చజేసిన బొబ్బలపై మళ్లీ కి్రె

క్కిస్తూ.... మునకేసిన కలలతో....విరాగ్న మాయత.... నిపాయ హూంలయలేని పునాది... కిక్కిరిసిన గోడుతో పొడవైన ఆరాట....

ఎంత వద్దన్నా చెదిరిన ముఖాల్లో కను అండలు.... ఇంకోలా చెదర్చిపోయిన అవశేష ముఖాలు శబ్దంలేని గాజు ఇసుకలో....

ఇంకా తన్నుకు లాడిన అద్దాల మధ్య దుప్పట్లు... ఇరుక్కొన్న కత్తుల ముడి... చీర తుడిచిన గ్లాసులు....రంగు రచికిన

పెదాలు...చెమట తొల్చిన చీకటి సుక్షేత్రాలు... కాళ్లు మరింత లోపలికి పోసుకొన్న పెదవులు.... భుజాలు మరింత బరువెక్కిన

అలసట మూటలు.... నుదుర్లు పురెక్కిన బయమూటలు... నిలువు తలుపుల వెనక.... నీటి పుట్టల పక్క...దుప్పటి ఒల్చిన దేహాలకి

చుట్టూ.... మరింత సడలత లేని స్థితి అక్రమాలు... దేహం వెచ్చజేసుకొన్న బెంగల... హాలులో.... వేలాడుతున్న బొగ్గు ముడులని

విసురుతూ... మరింత గుర్తులు కడిగేసిన అద్దాలు...తెల్లారేసరికి ఓడిపోతూన్న రంగు రంగు చిత్రాల గోడలు... కడిగేయమని

అరుపులు.... నిర్మశాల దీపంలో నూనె భగ్గుమన్న చప్పుడు....

××× ××× ×××

దుఃఖ సలవరం... రంగు దాడి లోకి కేకపెట్టిన దీప నెగడుల భ్రాంతిలో.... సన్నని

పూసల్ని గుచ్చిన పాట మెత్తని గుడ్డల్లో.... నిర్మశాల దిగిపోతూన్న తలుపులపై వేలాడదీసిన నిందని తిప్పుతూ... అప్పగించుకొన్న

పొడవైన దిగులుని మృత్యువు సావెడలోకి దులుపుతారు... చిలికిన రంగులు... తోడిపెట్టిన గ్లాసులు స్వప్నలకి రాని పాయసం.... మత్తు

చొచ్చుకు పోయిన పెదాల ముక్కల్లో.... రంగుదాడి...చూపుల ధునినిండా నల్లని చెట్లు... నిర్మశాల మెట్లు.... పెళ పెళ లాడే

వెన్నుముకల్ని చలిమూటల్ని దించి ... అతనింకా ఏడుపు.... చీకటిని... మై చరుపు కలల్ని ముక్కలు ముక్కలు చేసి... దుప్పటి కింద ఇంకా

అతుక్కొంటూ పోతున్న... మరిన్ని మిగిలిన ... ఇంకా ఆరిపోని కలలని చెప్పుకోడానికి మాట

సాయం మించి చూడడానికి.... నీటి గాల్పుని

తుడిచి అద్దడానికి .... రాళ్ల గోడల్ని తర్జుమా చేసే రంగులు నిశ్చింత విశ్వాన్ని మొండిగా చీల్చుతూ... కాటుక మడుగుల్లో నిద్ర కాల్చిన

కలలని చెప్పుకోవడానికీ... నిర్మశాలలో దీపం అలానే ఉంది...

××× ××× ×××

శపించి కథల అవమానంతో గొంతుపోయిన గొంతులు... గజ్జెలు బలంగా

బిగించిన కాళ్ళు... దేహం చుట్టూ మృత అగడ్తల దుపపటి... పాతముడి సాధిల్యం.... భయపు పశ్చిమ ముడి అప్పగింతల్ని వాళ్లు కళ్లల్లో

–పెట్టుకొని ఒడిలోకి తీసుకొని జుత్తు నిమిరి.... చల్లార్చారు పొద్దు గుంకిన ఇంటిలో తలుపుల మధ్య చీకటి నింపేసిన చప్పుడుతో... ఓపిక

లేని నవ్వుని రంగుదాడిలోకి విసురుతూ ...నిర్మశాల.... ఆమె తన నిర్ణయాన్ని మార్చుకోలేని భయాల పాతరలో... అభయాల రుణంతో

అప్పటికే తేలక అనుమానించిన రంగుల పుక్కిలింపు దేహాన్ని సగం కుంకుమ చేతులతో.... పసుపు దోసిళ్ళతో పులుముతూ...

వేలాడేసిన నీటి భూమిలో తాడించిన గజ గజలు.... భూమి అంచుల్ని .... రంగు ముడుల్ని... చుట్టిన కలల రైలు సముద్రాన్ని

తాగుతుంది...బొగ్గు నడుముని ఊపి కాల్చుకొంటుంది... పూర్తి చెయ్యలేని వాన రాత్రి చీకటి నిర్లోంశ సంక్షోభంలోకి... శత్రు

దీపం వెలిగించిన నిర్మశాల పై కప్పుపై మంటలు.... చెట్లు ఆర్పుతాయి... కలలు కడుగుతాయి.... రంగులు కట్టిపోస్తాయి....

తలుపుల్ని బిగలాగిన దుప్పట్లో దీపం దొరుకుతుంది.... వివర్ష.. సాధిల్య విసురు...వినమ్రని పాడుబడిన గుడి దగ్గర ... ఆ

మలుపులో పాతిన ఎడారి బావుల దగ్గర ...దీపాల మెట్లు... నిర్మశాలలు దొరికే గుట్ట.... అతని పాతదిగా నవ్వు.... ఎవరి చేతుల్లో

ఏదీ లేని... ఆమె నిచ్చినని దిగిపోతుంది...

×××× ×××× ××××

## 7. నిండు గోడల ఊబి... కుంకుమ కల మంటలు...బ్రెయిలీ భాగాలు...

నిర్మశాల నిండా నిండు గోడల ఊబి... దీపపు పొత్తిళ్లలో... నీరు పోసుకొన్న

బొమ్మలు... హఠాత్తుగా కదలుతూ చేతి వేళ్లని చప్పరిస్తాయి..తను చెప్పిన కుంకుమ కల మంటల్ని లాక్కొని ... వెనకా ముందూ లేని ఇంద్రధనుస్సుల

రాత్రి పాడుతూ... వెదురు పొలాల మధ్య చనిపోయిన పడవ ఉమ్మకి బ్రెయిలీ భాగాలు... దుప్పటి దీవుల చుట్టూ ఈదుతూ... శత్రు సాధిల్యతని

పాత ముడిగానే విప్పి మరింత అర్థం చేసుకోవాలనుకొంటుంది. జారిపడ్డ గ్లాసులు... తుళ్లిపడ్డ సీసాలు... బరువైన గాజులు ఊడితున్న కుచ్చెళ్లు...

గుప్పుమన్న చీరల లోపల ఆయుస్సులో ... రంగు రంగుల విసురు... కలలు అంతే చాటు చేసుకొని చీకట్ని తాగుతున్నప్పుడు.... కుంకుమ కెరటం దీవుల్ని

చీరల మూటలో తడి కుంకుమ పొగలతో ముంచేస్తూంది... శత్రువు తన పాటని దగ్గర చేసుకొని ... చీకటి లోపల రక్తం కలిపి అద్దంలో

బిగించిన ఓటమి తనాన్ని మోస్తూ... అల్లాడి పోతాడు.... మరేదో ఘోషలతో గ్లాసులు పడుకొంటూ... నల్ల ముసుగులతో గాల్లో లేస్తూ....

ఇప్పటికీ తడుముకొనే సంకేత శీర్షంలో బ్రెయిలీ బొమ్మలు నిరాలాపిత.... ఆమ్ల సర్గలకి కలిపి... కూపంలోంచి దూకేసిన కేకలిన లాగుతూ...

కల వెనకాల కలసి దేహం విర్హణగా వినగలుగుతుంది..... ఒత్తిడికి ఏడు రంగుల చెమటా... దేహానికి అన్ని అవధుల మృత్యువుని స్నానం

చేయిస్తూ... కల మంటల ఊబి పక్కకి జరిగింది... గాలిని నేసుకొంటూ... శాసన శంఖాన్ని బతికిస్తూ... మట్టి శంఖాల క్రయవులోకి

దేహ శిక్షణ పూర్తయి పెదాలతో దిగాలు పడుతుంటే ఇంటినిండా కనిపించని కిటికీలతో.... ఎండ పొడికి నలిపిన నవ్వుల జిగురుతో....

మరోలా పాటని కాసిన్ని గింజలతో ఉడికించి విసిరిన చూపుల లిపి...

xxx xxx xxx

చంద్రుడు మూర్ఛపోయిన నిర్మశాల అద్దాలలోకి... దిగాలు పడ్డ గదిలో ఎర్రని

ఎడారి చీరల్ని తడిపి ఆర బెడుతూ... అలసి నిద్రపోతూ.... మరో బ్రెయిలీ భాగాల ముట్టడిలో... ఇంటి లోపలనే... ఇల్లారి మాటలతోనే

చిత్ర సుధ రంగులతో ఖాళీ కనుమల వృత్తాన్ని గీసుకొన్నాం... ముఖం చూపించి ఎదురెదురు రంగుల దుప్పట్లో తల దాచుకొన్న విరతి

గ్లాసుల పారాడింపులో... నిర్మశాల అటు తిరిగిన ఈ దేహం నిద్ర తెల్లబడినపుడు భయం కంపిస్తు... కొన్ని తరిచేరని దూర గ్రహణాల్ని

వాల్చుకొని కొండ ముదుర్లో... పెదాల మధ్య మెట్ల నుంచింది... దిగిపోలేను... సరిగా చూపునీ చూడనులేను... అతనొచ్చి వెనకనకే.... తిరిగి మళ్లీ

ఏదో ఎల్తాడని చెవిలోకి దీపం.... ఒరిగి మరీ చెబుతుంది....కుంకుమ పండి దీవుల్లో .... నిండు గోడలు నిలువుగా కట్టిన నిర్మశాలల లాంతరు

ముఖాల ముందుగా గజ్జెల చెట్టు కూలిపోయింది. సముద్రంలో తేలుతున్న నిర్మశాల తలకిందుల ఊపిరి.... చిత్రసుధ చుట్టిన

బ్రెయిలీ భాగాల్లో... శిల్పాలుగా దుప్పటి తెరలు... రంగులు పులిసిపోయిన నిండు గోడల ఊబిలో కుంకుమ నింపిన దీపాలు.... సంగుమాయి

చీరల పెట్టెలో నూనెలాంతరిచ్చిన చీకటి బొమ్మలు... పాల రొమ్ములు.... కల మంటలు.... ఎత్తైన నీటి గడపల్ని సమాధి చేసిన దేహాల లిపి... పాటల నాభి

కింద చీకటి తోవల్ని వెదుకుతున్న బ్రెయిలీ నొప్పి.... లిపి పెదవుల్ని దగ్గరగా చిక్కబడుతున్న....నుదుటి దగ్గరగా పేలిపోతున్న చీకటిలో

అతను కుంకుమల నీటి మొదళ్లని లాక్కొని రంగు లౌతాడు... బ్రెయిలీ ముదుతల్లో..... కల మంటల్లో భూమి అడుగున పెద్దవయ్యాక కాగడాల

మంటతో... కుంకుమ బ్రెయిలీ ఊబిలో చిక్కుకున్న పడవ....

xxx xxx xxx

బ్రెయిలీ మడుగులో చిత్ర గోడల శూన్య దేహానికి.... నదుల్లోని దీవుల సము

దాయాన్ని వదులుకొన్నప్పుడు... తన పాట మరెక్కడో పోయింది. పెదాల పిడుగుల్ని గదిలో దాచినపుడు.... చూపు గరగల్ని భద్రం చేసినపుడు....

గడువు తీరక మిగిలిపోయిన నిర్మశాల దద్దరింపులు మంటల బ్రెయిలీ అంచున శైలాలు కల కొట్టుకొంటూన్న తీర్మాన దూరాలు... దేహపు

వెలితోఎడారి గాథల్ని గుండ్రంగా లాక్కొంటూన్న కొండలు అవతలికి చుట్టుకొని... భూమి పౌర్ణమిలో నుదుటి కాదని ... పిదాలో భద్రపర్చిన

బ్రెయిలీ భాగాలు మీ మాట రాశుల్ని కరిగించి... సంతర్పణ... కొత్తగా ఏం లేనప్పుడు చివరి పేజీల్లో నిర్మశాల... కనిపించని చెట్టు.... పిడుగు

మోసిన పుట్టుకల పిండంలో కూలిపోయిన నిస్త్రాణ లిపి ....ఇప్పటికీ అది.... సమయం నిండుగా జోకొట్టిన కాటుక తెరవుల హెచ్చరికల పొలాలు... చూపు

గెలవని కళ్ళని జోగు వేళ్ళతో కునుకుని పండించి... నిద్ర పుచ్చాయి...పగిలిన బ్రెయిలీ గట్లు.... ఎడతెరిపి లేని వాన తెరల బెంగ నింపిన గట్లు...

తెంపుకున్న మాంస రాశులతో... గొంతులో తీరిగ్గా కూర్చుంటాయి అర్థాన్ని చెప్పి చెప్పి వాడేసిన ... మాటల్ని పిండి పిండి.... గొంతులో ఇంకొన్ని

మాటలకి తోడు రాలేని సమయ చుక్కని ముద్దగా పిసికారు... సంధించబడ్డ గంధక తీర్మానాల్లో

.... విచలించబడ్డ నిందిత కడుపుల్లో....

శిల్పాన్ని నానబెట్టి జోకొడుతూ...రాలపోతల నిర్మశాల... నీక్షణ రాత్రులు... ఎండ కాల్చిన నిండు గోడల ఊబిలో రెప్పని తడుముకొన్న

విశ్వపు నలుపక్కలా గదుల్లోకి ఒకేలా సర్థిన చీకటి....

××× ××× ×××

కల ఊబి మంటల్లో చేదు నమ్మకాలు...ఊపిరికి చెప్పబడని అసహన రాశుల్లో...

దూరం చెప్పుకొని ... ఇప్పటికే తెలియని మసక రాశులు..... విడి విడి ముగింపులు... నోట్స్ నిండా సకేత నింపులు... గొంతునిండా వదలని

లిపులు...కేకల్ని అరగదీసుకొని... కళ్ళనిండా సర్థుకొన్న గడువులు.... మిశ్రిత హోలంలో....గది నిండుగా కనికరించిన హాయిలో .... కనీ కనపడని రెప్పల

నిండుగా అవ్యవధుల నిద్ర గుడారంలో కుచ్చిళ్ళు.... మైలలు....కొన్ని కక్ష్యల నిండుగా కొన్ని శిక్షల కాయంగా... కొన్న దేహాల పాత ముడులుగా...

గురుత్వ స్థితుల అల్లల్లా వదిలిచుకొన్న మైకం... కాళ్ల కిందుగా నులిమేసిన భూమి...దేహ వర్ణం కప్పుకొన్న ఇంటి నిండుగా చీకటి

పులకింపుల సందడి సంగుమాయి పేజీల మోరథీ... ఘోష చిదిగిన నీళ్ళు చల్లిన దోసిలిలో... కళ్ళు రాల్చిన రాతి గవ్వల చప్పుడు.....

మధ్యస్త దుఃఖమనే సదా వ్యాకోచాల లిపి... శూన్యం.... రేగిన.... తూగిన.... తాగిన నల్ల వ్యతిరేకతల ఊబిలో పడవ కనిపించక... చూపు

నిండిపోయిన కేకలతో... నిండు గోడల కలవర స్థితి... విఫలిపిని గ్రాములు గ్రాములుగా మింగుతూ.... మట్టి ముద్దల్ని దోసిళ్లతో పిసుకుతూ...

మాయా గుంజాటనలో .... రంజుగా బొట్టు సర్థిన పెదాలు....

××× ××× ×××

శరీరం ఏదో ఒక యుద్ధంలో సాయపడుతూ... ఏదో ఒక పాటని కంచె మొదళ్లలో

వదిలిపెట్టి.... మృత్యు సమాధి లాక్కుపోయిన సంకెళ్లతాడ....ఇంకా వదిలిపోని వియాంశ స్వేదంగా బ్రెయిలీ కుదుపుకొని .... స్వేధంగా మరిన్ని

కేకల్ని వదిలిపెట్టి... దేహ సాంగనలో మరోటి ఎక్కించలేని వణుకు మాయా గుంజాటనలో బొట్టు సర్దుకొన్న పెదాలు.... గొంతు విప్పళించుకొన్న ముఖాలు

ఛాతీ పుటమరించని సంజ్ఞలు... ఇంకా ఆరనే లేదు.... శరీరం ఏదో ఒక యుద్ధంలో సాయపడుతూ డైరీ ఏదో ఒక లిపిని మండిస్తూ... మృత్యు

సాయాన్ని కలిపి కుట్టినపుడే కస్సున దిగిన మత్తులు... కలలు తెలియని మృత్యు బాలింత

చీకటి నడిపించుకొన్న సంగుమాయి నృత్య గాలింత.... దేహం ఆరిపోని గాలి వెక్కిరింతలో

ఎగురుతూ.... చుట్టూ కమ్ముకొన్న కల మంటలు...చిట్లిన వెన్నులో.... కలి బావుటాన్ని ఎగరేసిన బరువులో...చతికిల బడిన

లాలశాలలో శత్రువు లిమోదించిన ఆరని నిర్మశాల దీపాల ఊబి.... బ్రెయిలీ గోడలపై చిత్రసుధ కణతలు పండించిన దీపం....

రంగుల కాపాడలేవని నిచ్చిన తీసి అతనికి చెప్పింది.... కరగని... విరగని వెదురు మొదుగుల్లో... పొదిగిన నిశృతి కంపనాలు గదిగుచ్చిన

జోరులో... అటూ ఇటూ కదుపుకొన్న మొదటి భాగాలు....

xxx xxx xxx

నిష్ఫమ మమ కరుగుతూ.... ఇంకా పైకి రెప్పలు సాగిపోయిన... మాట చెలరేగి తీర్చిన

బ్రెయిలీ భాగాల అమరికలో... అంచులు లేని లిపిలాస్యాలు... విరుద్ధ పూనకాల చంద్రుడి నడకలో... గాలి స్నానం చేసిన రెప్పలు కాలిపోయి... బయట

పడ్డ కన్నుని ఊదదీసి... దోసిలిలోనే గోడ కట్టారు సహనం లేని సాయుస్సు మృతిని చివర్లలో మోగిస్తూ.... తలుపుల్ని ఊదదీసిన

మైకపు మడుగులో దిగబడ్డ చెట్ల ఊలలు....దాహతలు... కలల పై నుంచి ఆత్మ దేహపు సర్యక్త సంధిలో చల్లగా వదులౌతున్న నీటి ...

గొడుగుల ప్రవాహం దూకుతూ... చేతుల్లో కుంకుమ మంటలు... సగం నా దేహాన్ని నాలోనే ఉంచిన తన చావు... ఇంకా పొంగని మట్టి కాల్పులు....

మరో పాట మలుపుతో చేతుల్లో ఉంచిన గజ్జెలు చిత్రం.... కంటి దిగులుతూ... వెన్ను వణుకుతో... చెమట చినుకుతో... పాలిపోయిన

ఒత్తిడి రంగులో బ్రెష్ ముంచుతూ బ్రెయిలీ భాగాలు....

xxx xxx xxx

శాప తమకంలో నిండుగా కోల్పోయిన సమాధి.... మళ్లీ గడించిన విశ్వస్వేధన....శరీరం శరీరంగా మిగిలిపోయిన నిస్తాప ఖండాలుగా ఎగురుతూ.... భూమి

పక్కగా నటించిన రంగుల హత్య.... వాళ్లలా మసకబడింది... రెప్పలు మోసిన పెదవి చుట్టూ... కళ్లు పాడిన ధూళి పటాల మంటల చుట్టూ

అలసక గుండాల్ని ... అరామరగా తిప్పుకొంటూ... భయం రుద్ధమయ్యే చిత్ర ఖజానాలో పురుషుడి కన్ను.... మాయల మాయ లోపల

భయ భయంగా నీటి పుట్టలు కమ్ముకొన్న వెల్తురు....సగం ..... సగం నెలల్లో వాంఛ మసలిపోతూ... మరిన్ని ముఖాల్ని పోగేసుకొన్న

నిండు ఊబితో యుద్ధంలో... నా ఇల్లు అలా దిగబడిపోయింది... సాయం చేసే కన్నుల చిత్రలిపిని శిల్పం చేసి నిర్మశాల అతనికి చెక్క

తడిమిన పాటలో లోపలికి వెళ్లి.... కలిసిపోతారు.... బెంగటిల్లిన ఒత్తిడి కొండల్ని కొడుతూ.... నీరిల్లిన బ్రెయిలీ రుణాన్ని నింపే

తొల్చుకుపోయిన గుహల్ని ఎత్తేస్తూ సూర్యగుండాల వెల్లువ.... భయం సంకెలలు... రెప్పల తోవలో దీపం నంజుకొన్న పెదాల పాత చెమటలు...

శిలా అలలోహిత తాత్పర్య సంధిలో.... నిర్మశాల మరిన్ని చీకటి తాడుల్ని .... గొంతు నిరనిరల్ని పిండి ఆరబెడుతూ.... వెన్నులో

అలిసిన గాలి మూటల్ని దులిపి... దేహం సుఫలధనమైంది...మృత్యువుని చెదరగొడుతున్న .... నిద్ర ముఖాల్లో మత్తు మోదులు కుమ్మరిస్తూ కంట్లో

పాత గడువులకి తెలియకనే లొంగిపోతారు. శరీరాలకి పొగబెతుతున్న .... పెదాలకి రొద చిలుకుతున్న – అలీల కర్పూర

రక్షత.... లోపలికి శరీర నాభిలో కుంకుమ కలల ఛాయా కైపుల్లో మృత్యు మంటలు ఇక వదలనే వదలవు...

xxx xxx xxx xxx

## 8. ఊహూ లిపులు.... సాత్సల్య స్నానత ... దుఃఖాల హార్మోనీ...

కుంకుమ జడల్ని బిగించి మాయా గోలన రాసే ఊహూ లిపుల్లో... బ్రెయిలీ చరణాన్ని

రాయించుకొన్న సంగుమాయి ఒడిలో... దీపాల నిర్మశాల... సాత్యల్య స్నానత.... మాటలన్నీ ఆర్పి శృతి శుద్ధం బొట్టు తేరేసి చర్యలు...

ప్రతి చర్య విగుర్పులో చూపు సర్ధుకొని దుఃఖాల హార్మోనీ మృత్యు చితుల చీరలో మడతల్లో... చెక్క పెట్టెలో లోపలి అరలో పరచిన

కాగితాల రొద.... సంగుమాయిని అలనే తడిపిన నీళ్ళు.... వెదురు సమాయ అద్దాలు... ఊహూ స్నానాల దుఃఖాన్ని దేహం చెయ్యాలనే దీపాల

మిసలతలో.... పగిలిన మూటలు భళ్ళున తెగిపోతాయి నీరు కారుతున్న నుదురు.... నిప్పు చేరుతున్నా ఉబ్బిపోయే గొంతు హార్మోనీ

మోగిస్తూ మసక మసకలు వెడుతున్న లిపి ఊయల... ఇంటి కథల్ని .... వంతెన ముసుగుల్ని నిధి కలోపాన్ని .... వండి రాల్చిన భయ

సంకోచ చీకటి గంధకాల కుట్రల్లో నేను మిగిలిపోయాను... అమగ్ర శ్యూ ఖాతంలో కెరటాల దీవి మధ్యంతర వితర్పణలో... వెల్లువై చుట్టు

కొంటూ మరిన్ని ప్రభావాల సంలిత ఎత్తిపోతలు... వడపోసిన కేకలు.. దిష్టి తీసిన లోపాలు...

కలుపుకో చూసిన పాటలు...

సంభాళించలేని అనుమానాల చుట్టూ తిరుగుతాను...

××× ××× ×××

సాత్యల్య దుఃఖంలో హార్మోనీ లిపులు... సంచిత విరోధనపై కళ్ళచుట్టూ

మాటేసిన చిత్రాల్ని లేవదీసిన చీకట్లో బ్రెయిలీ రోతలు.. స్పర్థ వికటం.... హడలెత్తిన కేకలతో వడపోసిన శబ్దాలు... కాల్పులు వొత్తిన

గాలింపులతో ముక్కలు ముక్కలైన కునికిపాట్లు... నిర్మశాల... పై పైన ఉపరిస్థల ఉగ్రత...నిలువెల్లా పులుముకొని.... మరోలా

చేతికందని అసహన మూర్తిని అప్పటికే కప్పెట్టేశారు.... విశ్వం నిద్రాణ ఛాతీల్లో గుబులుగా చుట్టేసిన రక్తాలతో శూన్యంలేని ఖాళీలతో పగలు... రెప్ప గడించిన చీకట్లో దేహం చిట్లించిన నోట్స్‌లో పగులుతూ... చీకటి లిపి దట్టించిన పగటిలోన... మరింత పాటని వెదురు మువ్వలో గుచ్చిన పాట.... విశ్వం విరిగిపోయిన ఓటమి దీవుల్లో... వేళ్లాడుతూ... కంటి చీరని

సుడుల ఆళ్లార్పులో... ప్రవాహ ఆవాసం చేరుతుంది.... పడవ.... సహన ముట్టడిలో దొరక్కముందే చీకటి పొగ నడకల్లో... సవ్వడి

కణ విచ్చలన జరిగి.... శక్తి స్థానం హార్మోనీలో... మైలల అల్లారింపులో దిగిన మాటలు.... పాటని కలుపుకోవడానికి సిగ్గుని

మరింత మృత్యువుని అంటించిన ... బ్రెయిలీల కుంకుమ గుట్టలు భయం అంచుల్లో ఉరిమిన కాగితాలు... తిరుగుతూ... మరిన్ని కౌగిలింతలు...

××× ××× ×××

సమయం లేని లోపలి గదిలో మృత్యువు వేలాడుతూ...గాలి విడిచిన దుఃఖాల హార్మోనీ...

మరో కథలోకి తన తోడుని పలికించి చూస్తుంది... నిర్ణయమూ ఎవరిదీ కాదు.... జరక్కుండానూ ఆగదు... అనర్థ సాత్సల్యంలో నిర్మశాలని

కడుతున్న వెదురు రాటల ఒడిలో దీపాల సమ్మెట.... జర్యలు నిర్మాణా వ్యూహంలో జలధరించిన .... అనుగ్రహించని రెక్కల్ని పీకేస్తూ...

ఎక్కీ ఎక్కి చేరుకున్న ఎత్తులో మరిన్ని దుమికే లోయలు... అలిస సందర్భాలపై.... పొల్లుపని మాటలగతిని రాస్తూ... ముల్లు దిగిన చీకటి....

వెలవెల బోయిన ఊహూ లిపులు నోట్స్‌లన్నీ చుడతాయి....ప్రతిచర్య పలవరింతల్లోకి.... గోడల్ని పిండి... మృత్యు సన్నాహ రంగులు పులుముకొని

వాళ్లంతా తిరుగుతూ తుళ్ళుతూ... ఎదురుపడి నవ్వుతారు... ఇంకా ఏదో కూలాల్సింది మిగిలిపోయినట్లుగా తడుముకొంటూ మాట్లాడాల్సింది...చెప్ప

లేనట్లుగా లేస్తూ... నీటి మెటికలతో దిష్టి తీసిన చూపు నిర్మశాల శూన్య ఛేయన ఒరిపిడిలో పాటని తాగుతున్నప్పుడు... స్పృహ అప్పగించని

మృత్యువు ఎంతో తెలిసినట్లుగా పక్కనే కూర్చొంటుంది... నీటి గుడారంలో... చెట్లు వొంగిన తొర్రలో... కంటి నడవాలో వణుకుతున్నా ఇంకా

తడవని దీపం... చీకిపోని చీర తలుపులు హూడుకు పోయిన ఇలు....

నునుపూత గండంలో ఎప్పటికీ శత్రువూ కాని దూరాలు...

xxx xxx xxx

దుఃఖాల హార్మోనీని సగం నిర్యాపణ రంగులతో చల్లారబెడుతూ... నేను కొంచెం

పక్కకి జరిగినపుడు ఆమె తన గదిని రంగులోకి వంచుతుంది...శరీరం భస్మ స్నానం చేసుకొని మృత్యుసందడికి తిరిగి... బయట గుమ్మంలోనే

తడిచిన పుట్టుకని సర్ధీ సర్ధక ... నీళ్ళలో వదులుతుంది... చీకటిని తడి కాళ్లతో ... గాలి పెదాలతో... వెదురు నడకలతో ఒత్తే చప్పుడులో

గది అణకువని వదిలిపెట్టి పెద్ద కేకతో స్పృహ తప్పుతుంది.... గమక నదుల్ని చప్పరించే కౌగిలి చల్లారుతూ... దేహం పురెక్కుతూ... కనబడని

నిర్ధార తంత్రులతో చెమ్మగిల్లిన అడుగుల్ని భూమికి అద్దాం అద్దబడిన నిర్మాణ కంటి గాట్లు... పొగ ఎండలు శరీరంలోకి తడుస్తున్న

నీటి తవ్వకాల కుట్రలు ఎగబడుతూ ... నిశ్చయాల ఒత్తిడి... మృత్యువు చెదరినప్పుడు ... దేహం వొలవొల లాడినపుడు... నా నిద్ర నా శరీర

విశ్రాంతి తోడు చేసుకొని ఈ భూమిపైనే మిగిలిపోతుంది... శరీర అశ్రీకరణ లేని మంత్ర భుజాలపై... నీటిపునాదులపై... ఎప్పటికీ

తలవని దేహ నికిత్సలపై... ఎగిరెగిరే శూన్య పీఠాల నిర్మశాల పక్కకు జరిగిపోయిన నిర్ణయాలు గుప్పుమంటూ.... భయం ఉరుముతున్న ఆశ్చర్య

ఖాళీల స్నానతలో హార్మోనీ మూలుగుతూ... వెదురుకన్ను చాతీలోంచి ఖాళీ అవుతున్న గాలి గుండాలు... నిప్పుకొండలు వేళ్లాడుతున్న

రెప్పల మసి పోసినప్పుడు.... అయస్కాంతతనం లాక్కొంటుంది... కళ్లు అల్లాడుతున్నప్పుడు... నిద్ర చెల్లారుతూ... చూపు పాపగని దుఃఖంలో

మంటలు ఎగజిమ్ముతూ... నోట్స్‌ల్లో ఊహూ లిపులు...

xxx xxx xxx

నిత్సుకత లేని ఊహూ హార్మొనీ తెరల్చిన ఘాడతలో ... నిద్ర స్వేధం లేని ఆఖరి

అతిథి కాళ్లు దగ్గర బోర్లించని పెదాలతో టీ కప్పు-గాడి తప్పిన నీటి మువ్వల్ని పిండిన కలకలంలో ... నోరు చేసుకున్న మాటల కమతంలో

ఇంకా అటు చూడని తరిమింతల పొగల రేవులు... భయం గద్దించిన నెలల బరువు ... శూన్యం చిచేసిన మాంస ముద్దల కరువు... ఇంకా సూచీలేని కాళ్లమధ్య ఎర్రని కల ... మరింత పొడి దగ్గు కలిసిన రాకనీ...

అనువదించుకొన్న ఛాతీ సెగలు.... రాళ్ల భూములూ... వాచీల డస్ట్‌బిన్‌లోచీకటి ముడిచిన కన్నుని

విసిరి... నిద్ర పొట్లాలని

చుట్టిన కంటి బావుల్లో ఊట పడక తవ్వే రంగులు... కాన్వాస్ నిండా వెదురు మరకలు... దేహాన్ని మరలా పక్కకి లాగేసిన తలలో

వంపు తిప్పిన ఆస్వాధీన ముఖాలపై కమ్ముకున్న వాన ... చిత్రాన్ని రంగరిస్తూ.... పాటని చిత్రిస్తూ... మాటు పెట్టిన నీటి రంగుని దులుపుతూ

గలగల మని తిరిగే ఘర్షణత పేజీలని చించేసాం... తొల్చుకుపోయిన చీకట్లో ... రాల్చుకుపోయిన వీధి కుంపట్లో ... కత్తుల పహారా

మారిమిన కంట్లో ఇంకాసిన్ని ముఖాల నిష్ఠురత... తాగిపోలేక పోయిన భిన్న రాశుల మెరుపు... రెప్పల కరువు...కొత్తగా కాపాడ

లేని దేహ శ్రవతంలోకి... అంతే ఖాళీగా చొచ్చుకుపోయాం

xxx xxx xxx

నాటుకు పోయిన అంయామ గుజ్జులతో పేని... పెదాలతో పట్టి ... ఒత్తైన

తేలిక తనాల మధ్య విరిగిపోయిన అప్పటి అసహన ముద్ర...తీర్థ దిగులు కలిపి చుట్టుకొన్న దేహం ...నిర్మశాల ధగధగలకి దుప్పటి కప్పి... పాటని

వదిలి పెట్టిన ... దిశా సంకోచం తీగల్లో అమిరింది... వెదుకుతున్న విదకని దేహ చికిత్సల మృత్యు గాండీవం ఎక్కు పెట్టి... మరింత

చీకటిగా చేరికలైన సత్యశాలలో ఇంకా యాత్రాశిల... అలసిపోక పూర్తికాలేదా.... నిండిపోయి ఇంకా పిలవలేదా... శూన్యం గడించి

మరు పేజీ లైన్లు చదువుకున్నారా... అంతే మాయాడోలన... అవరోహ పాత గండంలో... ఇప్పటికే చనిపోయిన సాత్సల్య స్నానత  శృతి చేస్తూ...

రొమ్ముల గాలితో ఉలపాత సాధన ... గిరికీల మంట... శత్రువు ప్రసన్నమవుతాడు... సృష్టి అస్వాధీన యత్నానికి స్పష్టపడుతుంది... నదుల నిండా కప్పుకొన్న దుప్పటిలో కాటుక జడలు ఎదురైన పెద్ద చీకటి...

కంపనలో... నసిగిన మాటలు దంచుతున్న కాన్వాష్.... చిత్రసుధ గుమమంలో తలకిందులు కాళ్ళు...  నాగారించిన నిచ్చెన... విసిరేసిన

గ్లాసులో కన్ను మొలుస్తూ...ఊదర గొట్టిన వెదురు నిందలు వెన్నుముకలో పెదాల పొగని కమ్ముతూ.... ఇంక చాలని భూమి కణం పేలి...

దోసిలి లోనే గజ్జెల చప్పుడ్ని ఉంచి... తను ఆగిపోయింది...

xxx xxx xxx xxx

## రెండవ అధ్యాయం

## నిద్ర తొడుగుల ఇల్లు.... కప్పడిన బ్రెయిలీ బొమ్మలు...

నిద్ర తొడుగుల ఇల్లు... నిత్యార్థ యుద్ధ పాఠశాలలో చీకటిని హత్య చేస్తూంది... ఐనా కన్ను ఆర్పుకోలేని చూపు....

అతను ఏదో చెప్పుకోవాలి... తనని గుర్తిస్తున్నారని కాదు... సంగుమాయి మాసిపోక శాశ్వతమవ్వాలని...

దేహం సగంలోకి వెదికినపుడు తెగిపడ్డ తలుపు... వశోధిని...రొప్పిన గొంతు ... కట్టిన గజ్జెలు... ఛాతీ మొవ్వలో పేలిన చెమట కణం...ఒత్తిడి చొప్పిల్లిన వాఛీలని లాక్కొని దాచాక... ఆయాసంగా నవ్వుతుంది...

చీకటి అంతేగా అలుముకొన్న అతని లోకి అల్లుకోమన్న పాట... నీటి విసుగులు... పొడిబారిన దగ్గుతో మాటని వొంచి కూజాలో రెక్కలు ఎగరడం చూస్తుంది...

శరీర మాయ... స్ఖలిత పసుపుల చీరలు విడిచిన గొంతులో... రెప్పల్ని సగం కడిగీ... కడగక... అంతేనని సరిపెట్టే అగడ్తలో... ఇంకొంచెం లోపం... మృత్యు సాధన విర్చిన వెదురు గట్ల పైన... కాళ్లని బార జాపిపన అరువులో...

చల్లారి... నిప్పుని ఊదిన నీటి గంటలకి చూపుని తొడిగి... శబ్ధాన్ని ఆర్పి... సగం కురిసిన కుంకుమ మాయ...

×××  ×××  ×××

తెగిపడ్డ చెత్త కుప్పల పొగలోంచి... విషిద్ధ రాశుల పురుషుడి రక్తసిక్త దాడిలోంచి... రెక్కల్ని ఒంపుకొని... దేహం తీర్చుకొని... ఊపిర్ని కడుక్కొని.. స్పష్టం చేసిన అస్పష్ట యాతనతో మృత్యుయుగం మొదలైంది...

×××  ×××  ×××

మృత్యుపేటిక నిండా చల్లని పెదాలు... కాటుక బోర్లించిన గ్లాసులు... కుర్చీలని ఖాళీ చేసిన నిద్రకూపాల సంతుడి...

పై కప్పులు లేని మత్తులో పొగల చుట్టూ... చీకటి పులిసిన సంచీ లోంచి... కన్నుని బలంగా తీసి... దోసిలిలో పెట్టి... చూపుని తొడిగింది... శంకరం...

దేహళి కొండల్లో శూన్యం కత్తిరించిన దీపాల్ని .... రెప్పల కాయతంపై దిద్దుతూ... మాటని సర్ధుకొన్న గొంతుతోమెట్ల పక్కగా బరువు తీసుకొని... సౌమ్యం...

శత్రు సంచారంలో కత్తులు ఈదుతున్న పొడుగైన తలొంపులు... విదిలించుకోలేని మొదటి కలయికలో... అంతే సమయం పూడ్చేసిన రంగు పొలియికలో.... ఆమె తోడిచ్చిన మృత్యువు... వెచ్చజేసిన

గవ్వల రజను... దూరపు రంగుల వీధిలో దుఃఖం...దుఃఖంగా మాట తీసి పాతి పెట్టిన వంతెన ... ఆకుల్నించీ రాలిన గంటల్ని సముద్రంలో  కప్పెట్టే చప్పుడు.... ఇరుకున పడ్డ దీపాల ఒత్తిడిలో చెదిరిన చివుళ్ళ గాలింనె ,,,  రంగుల పొడిగింపు... దీపం చుట్టూ సన్నని అనుకరణల్నీ... అవస్థల్నీ... అడుగడుగు రుణాల్నీ ... పోగుపెట్టిన మృత్యు పూర్ణలు కురుస్తూ... లోలగతుల్లో... నీటినిండా ఊయలూగుతున్న కాగడాల భూమి... వశోధిని... శబ్దం గడించని వీలునామాలో... నిద్ర తర్పణ వదిలించుకొన్న మృత్యువుగా కన్ను...

xxx xxx xxx

మృత్యు బాహ్యంలోకి... గ్రహణం తెలియని గుంభన రాశుల్లోకి.... సగం తెర్చిన

తలుపుని పట్టుకొని ... ఆర్చిన చెదుర్పులో వెదురు నిఘా...

శంకరం దుఃఖం నిశ్చరించక కదలిపోతూన్న భూమిలో మరలా మరోలా మలుపు తీసుకొన్న కథ చెప్పుకొన్న మూడుచోట్లా...

సృష్టి :ఎక్కడ్నించో ఉంది.... ఇక్కడేనని తెలియదు....

తర్పణ : మృత్యువు మరెంతో ఉంది... ఎక్కడ్నించి మొదలో తెలియదు...

శూన్యం : మన లోపల్నించి ఉందని తెలుసు.. కానీ ఇక్కడేననే చోటు తెలియదు....

కొంత పిరికితనమూ ... ఏం కాదులే! అనే పొద్దు పుచ్చినతనమూ గుచ్చుకొని అలసిన కాళ్ళతో కట్టుకొన్న నిలువ నివాసం...

నుదుట్లో పసుపు కొమ్ములు రాలుతూ.... ఎర్రని నది నీళ్లల్లో తేలియాడుతూ... కళ్లని ముద్రించే నీటి గట్లు... కంట్లో పొడుచుకొన్న విరోధ రంగు వెల్లువై... కథ దాటని దూరంలో వెల్లకిలైన నవ్వుల్ని లాగి... ఎదురుపడ్డాం....

తొందరపాటు... తిరిగి లోపలికి చూడనూ లేదు... సర్దుకొని మరింత తోడుని అడగనూ లేదు... భూమి ఒరిగిపోయింది...

xxx xxx xxx

నిర్ణయించుకోలేని భయం నిద్ర తొడుగుల ఇంటిని కలవరపెడుతూ... సంకోచం లోకి నమ్మకపు వ్యాకోచాన్ని కోపం కనిపెడుతున్నప్పుడు మృత్యువు చల్లారుతున్న చీకట్లో దొరికే కప్పడిన బ్రెయిలీ బొమ్మలు

నిద్రపోదామనుకొన్న సర్దుబాటులో ఆటూ... పోటూ మరకల చీకటిని దీపంలోకి ఒంపు కొంటూ చేతికి చుట్టేసిన నడకలు... కంట్లో పేరుకుపోయిన రంగుల చీకటి పెదాల ముడుపు చుట్టూ మృత్యు మంత్రంలోని బిక్ష....

మొదలూ చివరాలేని మధ్యగోడల చీకటిపై నిద్ర బొమ్మల బ్రెయిలీ లిపిని పాడుతూ...తన చమటల శోషని మరలా అంచుల్లోకి నింపుకొని ఓ పెద్ద అలసట కిందకి జరిగిన గుర్తుల్ని దాస్తూ... నిద్ర తొడుగులు...

ఎత్తుకు పోయిన నుదర్లలో సగం కురిసిన కుంకుమ మాయ... మృత్యువుని పగలగొట్టేంత శబ్దం.... వెంట తరుముతున్న పొగ గోళంలో మరో పోలిక తెలియని...

ముసుగు మనిషి సృష్టించే కల...తనదా... ఆమెలోని అతనిదా.... చిత్తడి రంగుల చీకటి తుడుచుకొంటూ..... ఇంకా మించిపోని వాంఛా కొలుకుల్లో ఆగని భయం... ఐనా ఏదో పోగొట్టుకోవాల్సింది ఆగకుండానే దగ్గరైంది.

దున్నుకుపోతున్న ఒంటరి యుగాల ఎత్తు... మరింత దగ్గర చేసిన ఆయత్న దండనతో పాతేసుకున్న కుర్చీల్లో బ్రెయిలీ మృత్యుతాలు...

ఇదిగో ఇక్కడే కాస్తంత నిశ్చింతని దీపంలోకి సర్ధి ఆగని అరుపుల్లో ఖండాన్ని విడగొట్టి లాక్కొని... పడవల్ని వదిలిన నిశ్శేష భ్రమలోకి దూకేద్దాం...

ఎత్తైన కనువిప్పుల మాంస శూలానికి... గుచ్చుకు పోయిన పాత గడువులతో నేను ఒకే ముఖం మిగిల్చాను...

xxx xxx xxx

ఎవరిదో కాదో వారే చుట్టూ నిద్ర తొడుగుల్ని చుట్టేస్తూన్న దాడితో... రక్తం ఓర్చుకొని చెమట గుండంలో పరిచయమివ్వని దేహాలు...

శంకరం అక్కణ్నించి వెళ్లిపొమ్మంటాడు.... కౌస్తుభ్ నిశ్చలంగా అలానే ఉన్నాడు. అతని ఒడిలో ఆమె కాలిపోవాలంటే....  శంకరం వెదురు గుండంలోకి దూకేసాడు.

అప్పటికే మృత్యువు పారబోసిన చీకటి నదిలో వెదురు పడవలతో ... శంకరం గొంతు ఈదుతూ... వహోధిని కలల్ని సంచీడు నీళ్ళల్లో ఉంచి... మూతి బిగించి అతనిని మరోగదిలో.... గింజుకొంటున్నపుడు దేహం చుట్టూ ఎగసిన మంటలు...

గదిలో చించేయబడ్డ గాలి రుణాలతో... మృత్యు భరణాలతో... చెమట తోరణాలతో .... చితినీలంలోకి దూకిన నిద్ర తొడుగుల బొమ్మలు...

కళ్లనంటిన చితి నిద్ర బ్రెయిలీ గతుల్ని దీవిస్తుంది.... కనబడీ కనబడక పల్చని ఇంటి గోడల నలతని పిండుతూ ఒత్తుకొన్న సాధారణ దీపాలు... నిశ్చల ఆర్మిమతో వెలుగుతాయి...

నిస్సాధారణ వెలుపరి  ముఖాల చీకటి దెయ్యం విరబోసుకొన్న పాటలో తను దొరకని ఇంకో అనుమానాన్ని పేలుస్తూ... ఒంటరి చీర ముసుగులో ఇల్లు...

xxx xxx xxx

ధ్వని కొండలలో పేలిన ఉత్సవాల తోడు... నిర్మశాలని వేలాడదీస్తుంది.... ఏదో ఒక సంతస్సు పేర్పుడులో కప్పడిన పునాదిలో మరో దేహం వశోధినిగా రంగుల్ని పంచుతుంది... మృత్యువుని చీల్చి కాన్వాష్ నింపాక... మట్టి వాసన గాజు జాడీలో కన్ను  ముద్దాడిన కలగా ఉండి...

చల్లని దీపఖండాలు...  నిద్ర ఈతలనది రంగుల్లో కలల్ని కడిగిన చప్పుడుతో.... తలుపు వెనక దాక్కొన్నప్పుడు... తనేనా... హమ్మయ్య! అనుకొన్న నిమార్పుని

సగం వదిలి.... అతిధి తనకిచ్చి కప్పడిన దీపాన్ని... చెప్పీ చెప్పక.... అనీ అనక... అర్థం కాకముందే

ఆర్పేస్తాడు...

ఎవడో ఉన్నాడు వీళ్ళేనని తెలియదు...

నిద్ర శాశీల్యంగా .... సనిశ్చత భ్రమణ కాఫంగా... విశ్చల గుండంలో బొమ్మలుగా పర్చుకొని... తనకి తను చూపెట్టుకొని...ఎరుపెక్కిన కలలతో భూమినిండా

నిశ్చిర విచలంగా... విచండ నిశితణగా తిరుగుతూ... నిద్ర తొడుగుల ఇంటిలో మృత్యువు ఆరబెట్టిన బొమ్మల్ని వండుతుంది....

రెప్పల వణుకుతో పెదవి దాటని కథలు నిర్మశాలలో ఉదుండి తచ్చాదుతూ... దీపంలో తొణికిస లాడే చనుబాలని ... రక్తాన్ని రంగరించి... కొన్ని

అనుమాన చిత్రాల్ని రాత్రంతా గీసినా పొద్దుటికి ఆ గోడే మిగల్లేదు... సగం కుంకుమతో పొగ పోసిన బ్రెయిలీ బొమ్మల మాయలు తగలబడుతూ... కలల విహాతంలోకి  ఎగిరే తొడుగులు...

నిద్ర ఇల్లులు రాల్చిన ధూళిలో గజ్జె కట్టిన కాళ్ళగా... ఎదురొస్తాయి...

xxx xxx xxx

నిద్ర కొండలు విరిగిపడి ప్రవాహనాభిని ముద్దు పెట్టుకొంటూ... సంకల్పం అంతే లోపలిగా చెప్పుకొని విహత ముఖాల మృత్యువుని చేరదీస్తుంది.

నిద్ర చిందిన ఇంటిని పెదాలు మోస్తూ... కలుపుకు పోయిన మెట్లని ఒక్కొక్కటిగా జోడిస్తూ.... మరలా... మరలా... వీడిపోయిన చీకటి...

చీకిపోయిన అలసటలో రెప్పలు కడిగిన నడక చల్లారుతూ... చూపు గోళాలు... తలుపుల్లోకి తలుపులు... ఎడారి గుమ్మాలపై పాటని అందుకొని తిరగబడిన

తలలు... పొడి చక్రాల ఇసుక భావిలో శవాల కథలు... సలపరిస్తాయి.. పూడ్చుకుపోయిన దేహ చీకటిని లాక్కొంటూ...పులిమిన వర్ణ ఛాయలలో

రెండుగా లేని గదుల్లో... అమృపుట్టుకల వేర్పాటుని వెదురులో నింపారు.... పాట తనదేనని మృత్యువు గొడవపడుతుంది...

తీసుకురాలేకపోయిన భయపు ఖాళీలు.... వద్దనుకున్న కొన్ని వాక్యదోషం లేని పరిమళ రక్తంతో ప్రవహిస్తూ... నిశ్చంతకి అంటిన తలనీళ్ల తడిలో.... దేహ

పునీత కక్ష్యలపై...కన్నుని జల్లించుకొన్న భూమినిండా పాటలు...

xxx xxx xxx

కధన భస్మం నిద్ర తొడుగుల ఇంటి తాళాల చుట్టూ ఎగురుతూ... మరింత క్రియా ముఖంగా తిప్పుకోలేని బిగువులో...నేను పోగొట్టుకొన్నాను....

నా చెమటనీ రక్త లాలింపునీ... చిత్రాల పొగనీ... రుణ కూర్పులనీ... పల్చని పరధాలపై దిగేసిన ఇంజక్షన్‌లనీ... రాశిపోసిన మచ్చల ఇరుకు ఇంటినీ...

అడుగుల బురద ముద్రల్నీ నాకే మంచాలనీ.... శాపిత పురుషుడి జిగురునీ... గుజ్జు గుజ్జుగా... తడి తడిగా వెచ్చ వెచ్చగా... ఎత్తుపల్లాల్లో క్షేమ

చప్పరింతలతో స్థాయిలపడ్డ సావకాశ రశ్మి రొమ్మునించి కాచుకొంటూ... ధనువుల్లోకి నీరిల్లిన ప్రవాహదీపం వదిలిపెట్టారు. గోడల్ని మరల మరలా

కడుతూ... మృత్యువులో కప్పెట్టిన బ్రెయిలీ బొమ్మల్ని కథ చెప్పడానికి... మళ్లీ తవ్వి తీశారు...

ఇప్పటికి కొన్ని గదులు... పొలమారిన గొంతులు... చెదురు మదురు గాలి గుమ్మటాలు కూలిపోయిన చెమట గుబులులు... లౌల్య సగంలో... కక్ష గట్టిన దుఃఖపు

వెడల్పుని అలాగేననే పరిధులతో తొణికిసలాడిన హద్దులుగా ఉంచి ఇంటిని... నిద్రతొడుగుల్ని తీసేసి లేవదీసాం...

అనుకోవడమూ...లేకపోవడమూ... ఇలాగే ఉండకపోవడమూ... అలాని తెలియకపోవడమూ... మరోలా ఉండే ఉంటుంది...

చిత్ర కడుపుల్లో ఉడకబెట్టిన వడ్ల గింజల బొట్టు... దేహానికి తెరువులోకి తెర్లి పోతలో గుంజేస్తూన్న దీవి నోరుల రొద... గజ్జెల ఊపు...

శబ్దమూ...వెనకనే...నొప్పికి ముందు వెన్నుని జేవురించిన కేకలతో...పాకిపోయిన అవస్థలతో... చేజారిపోదాం... ఇంక ఇలానే చెప్పుకొందాం...

××× ××× ××× ×××

## 1.తను నింపిన జోలె... బ్రెయిలీ కలశాల కుంకుమ... రాక విడిచిన చీకటి

మొదలంటూ లేని ఆఖరి కూల్చివేత పొద్దులో హంతకుడు ముద్దు చేసి దిద్దిన

బ్రెయిలీ కలశాల కుంకుమ నేల సాగిపోయింది... మృత్యువు విధిగా అతని పాటలోని మాయని తాగి... నీటిని నిర్మశాలలోంచి వదిలి

ఇప్పటిగా ఉండిపోని దూరాన్ని నటనతో ఓడించి రాకవిడిచిన చీకటి శత్రువుతో రాజీపడని మృత్యు యుద్ధంలో సైనికుడ్ని కప్పెట్టిన చోటునే.... ఊపిరి

మడుగులు మరుగుతున్న దోసిలి పక్క పెద్ద చెట్టు విరిగిపడుతుంది... పంతం పట్టిన నిట్టూర్పులో మొండి నీడ సోలినపుడు... ఏం వద్దనుకొన్నా ఉండ

లేక... బతిమాలి ఓడిపోయి... నిర్మశాలకి శంకుస్థాపన జరిగింది... తను నింపిన జోలె నుంచి సముద్రాన్ని తీసినపుడు... ఇసుక బొమ్మలు దూరం చేసు

కొన్న కెరటం అరిచినపుడు... దీవి మునిగిపోవడానికే రమ్మంటుంది. తీయమునకలుగా... శృతి పొంగులుగా... గాలి కనుపుల్ని తట్టి... నిద్ర ధరించిన మృత్యు

సాధనలో పాటని బిగించి నవ్వులానే నవ్వుతుంది.... కలశాల కుంకుమ విరజిమ్ముకొన్న పొగల గాజు శిల భవామికి చేరనిచ్చినపుడు... వద్దను

కొన్న ముక్కల్ని నిర్మశాల ఒంగి ఏరుతున్నపుడు... తనుకొత్తగా సిగ్గుపడింది... దేహ తీరికని... శ్లేష తెరల్ని పెదాల్లోంచి తీసినపుడు... జ్వరం లేని దోసిలి మంథన

లో కొన్ని కొన్ని మెట్లని రాల్చుకొని, తను నేనేనని ఒప్పుకొంటాను....

××× ××× ×××

విళంపు విలీన క్షమ... రౌద్ర నునుపు తను రాల్చన... ఆమె ధరించిన నీటి

భుజాల రక్షణ కన్ను పొడుచుకొంటూ... నుదుట్లో హడలిపోతుంది.... తన జోలెని గది బయట వేలాడదీసినపుడు... కాళ్లని ఊరించి పాతినపుడు... దీపం

అంతే అనునయంగా తలుపుని వేలి చివర్లతో మెల్లిగా తడుతుంది. ఒంటినిండా మైక తమకాల ఊర్పు రాశుల బరువుని అద్దుకొని .... మరింత స్థిర

మోతాదుగా చల్లారిన మృత్యువుతో దూరం జరగాలని... ఈదుతుంటారు... మృత్యువుకి ముందే నా భయం వెల వెల బోతూ.... రాకల మృత్యు పూర్ణాన్ని సముద్ర

అలల్లో నేసి... గంభీరపూనకం మరుగుతూ... లో... బ్రెయిలీ పిండాలు... రాగ శిశాహ్న సవరింతలకి...నిలువెత్తు శిక్షణకి... దేహం నిండా చీకటి మండి

పోతూ... అపక్రమ ఆవిరిపై శరీరం తగిలి... ఎండ కమ్ముకొంటుంది. నిర్ణయం మరో మంద్ర వింధ్యతలోని కుంకుమ కలశం ఐనా ఏదో ఒడ్డునందుకొంది...

ఇప్పటి బ్రెయిలీ రాతల చిత్ర దేహాన్ని గుర్తులు అలా దాడిచేస్తాయి.... శత్రువు తుడిచిన కంటి కొసల్లో... రెప్పల్ని మూసి... మళ్లీ చనుబాల మైలని పోసి...

సమయం కూలుతున్నపుడు... మృత్యువు మరలా జాగ్రత్త పడుతుంది. ఇదంతా ఇలాననే అనుకోకముందే... ఇంకేదో ముందే ఉన్నట్లుగా జరిగిపోయింది...

××× ××× ×××

నిస్త్రాంతణ మంత్ర ఒరవడిలోకి... శబ్ద సాయుధం లేని కేకల్లోకి...కలశాలై దూకిన శత్రు తుఫానులు దీపాన్ని మాత్రం ఆర్పలేవు నిశ్వనిద్ర... ఆహరహ కక్ష్యల నీలం గడువుల సమూహంలో... అలుపెరగని

కాళ్ళతో.... లేని పడకల ఆర్కెస్ట్రా తేరుకొని... గాజుల పండుగ పరిచిత యుద్ధంగా లేని... నిఘరి తనికిలోని శూన్యబేధంతో... దేహ లిపిని

మండించి... అతను .... ఆమె మృత్యువుని భద్రపరుస్తాడు....ఊరట తెలియని కంటి యుద్ధంలో.... ఆరత తెలియని సంకోచ మాత్రంలో... ఇంకా

తన ఆయుక్త దిగ్ధతలోకి దుమికి... సాగుతున్న భయం... ఒత్తిడికి చూపు పోగులు....అలసటకి లాలస పొందులూ.... నవ్వు రాల్చిన

కుంకుమ కలశాల్లో విలాస రాకలూ.... అల్లుకొన్న మృత్యువు.... నీరు కట్టిన కథ...గాలి దూసిన రథం...గాలిలోంచి దిగుతూ.... నీటిలోంచి

తేలుతూ... నిప్పులోంచి కాలుతూ... భూమిలోకి చూస్తుంది... భూమికి ఇచ్చుకోలేని ...శరీరానికి

దిగమింగుకోలేని.... నిద్రకి యుగం ఉంచలేని

సమాధినుంచి మరింత బరువుగా మిగిలిన  నిర్మశాల నల్లగా.... మిగిలిపోయిన కేకల పరిధి...రంగుల అవ్యవధి.... భూమి తొల్చిన

కాన్వాస్‌లో... మరీ కొంచెం అనుమానంతో.... తలకిందులవుతుంది....

xxx xxx xxx

భయర్యాహ మిళికలు కౌగలించుకొన్న శరీర ఆశ్రయంలో.... మరిన్ని కిటికీలు...

ఇంకా రాతపోతల  గుమ్మం బయట కార్చుకొన్న వానచుక్కలు.... పాటలు కాలిపోతున్నప్పుడు... గొంతులో తన చీకటి సవహేల  నిద్రని కుదుపుకొని

ఉడకపెట్టిన మట్టి జాడీల్లోకి... ఇంకా రాని మృత్యు అనుగ్రహం... సమయం కాఫలా నీళ్ళల్లో ... సంకెళ్ళని కలిపి....రక్తాన్ని జాడించి....మృత్యుగది

అంచులో పిండిన వ్యాసార్ధ గోళంలో... సగం పగలు అతని చూపుని వడపోసిన చీకటిలో రెప్పలు తోడి పోసుకొన్న శూన్య కవాటాన్ని

ధ్వని బిలాలతో పూరించి హద్దుల్లేక పైకెగురుతాను.... స్థమైక చిత్ర విశ్వాలం... రాశిపోసిన అంధత్వ గుర్తులమది...నువ్వా... నేనూ

లేని సాయంత్ర దోషం కలుపు కొన్న... ఇంకో దుఃఖ వినపడింది. నాలోపల నేనని లేని కుంపట్లో... నా శరీరం తనదనే తన కాన్వాస్‌లో

గజ్జెలతో తిరిగిన కాళ్ళ ఊయల్లో ఎవరివో చేతుల చప్పుడు.... మృత్యువుని ఊలన పెడుతున్నప్పుడు... శరీర శ్రేయాన్ని రాల్చినపుడు... సమయం

చేరుకోని కంటి దాపుల్లో ఇంకా నీరూరని సమాధిని కడతారు... హంగు నిర్మశాల గమకాల పోత... స్నాన నైధవ్య రోషలో మరింత వెలిగే దేహ...

ఉరిమి... కుండపోత కటాక్షంలో కక్ష్యల్ని మింగేసిన చీకటి....గొంతు నిటారుగా... గురుత్వ చింతన ... వెన్నుముక పల్చని ఒత్తిడిలో కూరుకు

పోతూ నిద్ర విరుపుల మొక్కని గాజు తొట్టిలో పొగతో చుడతారు...

xxx xxx xxx

నేననే ... నేనని లేని విన్నప ముగింపులోకి ... ఆసన్న రతి లోకి... రతి పొదుల పాట...

చిత్ర స్వాధీనతని దగ్గర చేసుకొన్న నీటి మధ్యాహ్నంలో తెగిన గట్టు... వేలాడుతున్న సమయ ఆలన... ఇప్పటికే చేదరని ఆకు దీపంలో రక్షా పాలన...

ఆ చోటు చేరాం... తేరుకోని శత్రు పూడికలో శత్రువు రెప్పల కదలిక వణికిపోయిన గాజు అద్దం నిండా లొంగదీసుకొనే గీరులు... లాల్చిపోసిన మాటలు...

ఓటమి చరుచుకొన్న పెదాల కవ్వింపు గాలిలో పెద్దదయ్యే సుడులు... దుప్పటి నిండా వదుల

కొండల లోయల్ని ఈదుకొంటూ పచ్చని మృత్యు

శీరణం లోకి పొంగిన చెమట కళ్లని ఆమె చీరతో తుడిచి వదిలారు... ఎవరెవరో ఉద్రేక సంధ్యలకి గది రాళ్ళకురుపులకి పికిలిపోతూ... కేలండర్

దాటించి.... దీవి సముదాయాల్లో పాతగుడి కరిగి... మరణిస్తారు... మృత్యుపొగల ధూపంలో మూల మూర్తి తల తెగిపడ్డాక... నిర్మశాల కడుపు

చీల్చుకొని పాట మొదలై... ఆఖరి కాని లిపి కౌశలాన్ని చుట్టింది.... తననే ఆప్త చీలిక నుదుటిని సంపిల్ల చేస్తూ... ఇంకా సిన్ని రక్త మమాంస

ఖండన దాడులతో అర్థం కాక... ప్రశ్నని దాచలేకపోతుంది...

xxx xxx xxx

మృత్యు ఆధారాంహత ... హంతకుడి పల్చని చూపులో కత్తి దూసిన ముసుగు...

విషం కలిపిన పాయసపు నోళ్ళలో... నల్లబారిన పాట చరణాలు... పల్లవి అనుగతంగా నిర్మశాలలో మిగిలి ... దీపాన్ని తాగి మృత్యు స్థైర్యణ్యగా

వణికి పోవడానికి దుప్పట్ని అడిగి... చీకటిలో ఊపిరిగా వాలిపోతుంది....ఆది సంత్పణ... కుదురుకొన్న ఆనవాళ్ల హద్దులో... రెప్పలు కాల్చిపోసిన మసితో

రెండు చోట్లా అడుగుపడని కూపాలు మొలుస్తూన్నా... ఆగిపోదు... దీపం నుంచి రక్తం ప్రవహిస్తూ...గది గోడల నిండా చిత్రాల బూజు వదిలి

దుప్పటి నిండా వదులుకొండల లోయల్ని ఈదుకొంటూ... నేర్చుకొంటూ... ఎవరెవరో ఉద్రేక సంధ్య స్థలాలకి... నిర్మిత వ్యూహ శృజదులకీ... ఎలుగెత్తిన...

రక్త శైలమని దాపుచ్చి... దేవురించిన నాలికలతో దుఃఖం పట్టి...నవ్వుతూ... రాలుతూ... తెగుతూ... తెల్లారుతూ... మిగులుతూ... సన్న సన్నగా

సాగిపోతూ... గడ్డ కట్టిన భూముల్లో పూర్తికాని చిత్రాల పాట... తన సీసాల గుట్ట మధ్య నిచ్చెనల్ని పగలగొట్టి... లాంతరు ధూపాల మధ్య

ముఖాల్ని దాచుకొని... గొంతులో మైకానికి స్నానాన్ని పట్టించి ... కాళ్లల్లోకి రాని పోని సంకెలల చప్పుడ్ని ఈడుస్తూ బిరుసెక్కిన చేతుల

జిగురుకి కాగడా మంటలతో కడిగి... నిర్మశాల మాయచేసింది. శరీహమూ... మాయా... తాడన ఖాళీగా ఊరేగుతూ... కథ కథనంగా దాపెడుతూ...

నీటి బాటల పక్కనే పాతిన సత్రాలలో పాకుతున్న ఊసులు... పాడుతున్న గొలుసులు... నస పోసిన కడుపులో పగులుతూ.. హంతకుడి

వెన్నుముక తవ్వే నిర్మశాల గోడల వెనక... కాలని చితిరంగులు...

xxx xxx xxx

దుఃఖమను వినుపాత నమ్మకాలు... ఉరవడి లేని క్రమల అర్థా రాద్ధాంగళ...

గుణకాలు... శృతుల్లేక ఆర్కెస్ట్రా గడపల్లో గుర్తులేని సెగలు... పరిధిలేని నిద్ర బోర్లింపులో ... పెదాల నిగట జాడల్లో... మృత్యు ఆర్మాణీ...

అద్దాల సంచీలోంచి కత్తిని తీసి.. అతనిలో రండి... కాని ఉండలేక తన్నేసిన తలుపుల్ని... ఉమ్మేసిన అద్దాల్ని మళ్లీ మార్చి తుడుస్తూ...

తన చూపులో దయకి రెండు కణాల విచ్ఛిత్తిని తొడిగింది... నిష్పత్తులు లేని దేహ సమయంలో నల్లబారిన అంచుల్ని తడిపి... నీరు పట్టిన

దుఃఖ రేవుల్లోకి పిండి గొంతులోంచి రాలిన యత్న బాహ్యంలో పిడుగులు ఆయుస్సు లిపిని... ఆయుధ చలనాల చీకటి రాళ్లని...సగం తడిపిన ...

సగం కప్పిన బ్రెయిలీ కలశాల కుంకుమ మొదళ్ళలో మొలకలు... ఉద్వేగ దీప మొండాల్ని ... రక్త నిద్రలపై శరీర జాలాన్ని కప్పెట్టి... కదలిక లేని

భూమి పునాదుల్ని పెళ్లగించి... పెదాల్లోపల దులపరించిన నిద్ర జడలు... ఆసన్న కాగడాల నూనె గంటల్ని నానబెట్టి... పెదాల నీటి జల్లున తగలబెట్టి...

ఎర్రనైన నిప్పు చూపులతో తరుముతున్న కళ్ళకింద పొంగే భయం నిర్వేక్త చిత్ర చలన లేని నిద్ర భిక్షల్ని ... రాత ప్రతుల్ని ... వదిలేసిన మృత్యువు...

విష్వళ దేహ భూమిలో ఎగిరే రెప్పల్ని ఊదుతూ... తన చేతులు ఆన్చిన... మృత్యు వీధి... తన గొంతు దాచి దాచి కడిగిన సంధ్య బరువు... నిస్తంత్రీ

మాత్రల పల్లవిని లాక్కొచ్చి ... ఆనవాళ్ళ మట్టే చేరుస్తూంది...

xxx xxx xxx

నీటి బావుల్ని ...పెద్ద లోయల్ని లాక్కొని చుక్... చుక్ పొగల రైలు... నుదుటి

మోటువుల్ని తాగుతూ ముక్కల గుండంలో నిద్రల్నించి కదలికలు... మృత్యువు నిద్రపోతున్నప్పుడు... శరీరం గిజగిజ లాడినపుడు... అతని వెనక రాసి...

పెట్టిన దాడిని లేపుతూ... మరిన్ని ధూళి కెరటాల విస్ఫోతం ఎగిసింది...స్థిరకక్ష్యల్లో నిర్మశాల పగలబడి నవ్వి ... దీపం దీపాలు మారి చుట్టుకొంటుంది...

విశ్వంలోకి చీకట్ని దించిన అమాసల నీరులో ... కెరటాలు... చల్లపోతాయి... ఊపిరి నజ్జులోకి పొడవైన గొంతు శిలల్ని దాపాడించి...

చిచ్చు పెట్టిన పెదాల్లోకి... వద్దన్నా శరీరాన్ని కప్పుకొన్నాం... ఇదేం ఓడిపోవడం కాదు... మరో అనుభవాన్ని అర్థం చేసుకోవడం... విశ్మోఖ అధీన శైల శూన్య అడుగుల దీప మైలని తాగుతూ ...మరిన్ని

పరామర్శ దేహాల్ని లోపలికి అంగీకరిస్తూ... కరిగిపోయింది... దుఃఖం విస్తు పోతున్నప్పుడు... నేననే ఖాళీల అర్థాళింపులపై కొసలో... సరే

సరిపోలని... అర్థాంతర తగువుల చీకటి ఊది పోసుకొన్నాం.... కోపగించబడ్డ ... గది మెట్లని వాళ్లు సంచీలో వేసుకొని గబ గబా మలుపు తిరిగిన

చోటులోకి లాక్కుపోతూ... అస్పష్ట నిడివిలో ఆగనూ లేదు...

xxx xxx xxx xxx

## 2. పుట్టిన గోడలు... బ్రెయిలీ చూపులు... నిద్ర తొడుగుల ఇల్లు...

నిద్ర పోతూన్న మృత్యుశాలలో ఏం తెలియని కథని గాల్లో రెచ్చగొడుతూ కన్ను

కదపలేని ఊపిరికి నిద్రని లాగినపుడు చీకటికి పుట్టిన గోడలు... మృత్యు నిర్మాణం జరిగిన చోటులోనే నది కూలిన చప్పుడుకి చెలరేగిపోతూ...

బ్రెయిలీ చూపులతో పురుష నిడిపాయల్ని తెరుస్తాను... ఆమె చీర పర్చిన విందులో యదార్థ శిల్పంగా శరీరం ఊలపెడుతున్నప్పుడు

నీటి గోడలు... గాలి పుట్టలు దాచేసిన ముద్దు చప్పుడు.... గొంతులోకి నీలం నదిని ... దీవి గడపల్ని కాదని వదిలినప్పుడు ఆమె తన ఇంద్ర

ధనుస్సుని.... ముఖాల పిడుగుని... నిద్ర తొడుగుల ఇంటిలో ఉంచింది....చీకట్ని మూడు తెరల వెనకాల .. నాలుగు వర్ణ నిగార నిశానీలు గుచ్చిన అహంకరణ

మాత్రలు గ్లాసులో కడిగి... నిరూరమయ్యే దేహ నిర్వాణలోని శబ్ద భారీలు... కలలోకి వాలుతూ... దేహం పరిధి విచ్చలించిన పెదాల గుట్టుని కడుగుతూ...

నిద్ర చనిపోయిన వాసన నిర్మశాలలో గుప్పుమంది...

xxx xxx xxx

నిద్ర పెట్టెలతో... మృత్యు పాయిలాల ఎకారమో విపత్తులని ఊడ్చిపెట్టేసి...

ఎడారి తలలు... నీటి మోడుల కాళ్లు చెట్లని బలంగా ఉరేస్తాయి... గోడల చూపులు నడవడి రంగుని తలకద్దుకొని... తొడుగుల ఇంటిలో

ఊపిర్ని ఆరేసి... బ్రెయిలీ రాశిగా పుట్టిన చప్పర్ల లిపి.... నెలల సంకెల భయాన్ని నిలదొక్కని కలం శ్రయ విలాన్ని ... విడిది ఇంటి

లోకి వదిలిపెట్టి... చాలా నెమ్మదిగా... ఊపిరికి తెలియకుండా.... నిర్మశాల కుంపట్లో దీపపు ఒత్తిని మెదపకుండా... బొట్టు తుడిచిన గాజుల

ముడిని వదులుచేసి... అతిథి ఏదో కాదని వెళ్లిపోతాడు... తొడుగుల మృత్యు లాలింపుని... పుట్టుకలు రాద్ధాంత శిల్పికని... ఇంట్లోనే ... నీ

ఎదురుగానే సమాధి చేసినప్పటి నైవేద్య దీపపు ధర ధగలు... నిరాకళించిన ... శిరాతలించిన దోసిళ్ల మృత్యువుతో... నిప్పులమధ్య కన్నులో

ఆవల గట్టుని ముట్టుకోడానికి స్పృహలతో చేరతాయి.... విఘోల కథనంలో ఆమె నిరాశల కమురు...

సమయ భయ మిగుళ్లు....

ఒత్తిడి తొక్కిన తొడుగులు పుట్టిన గోడల్లో దొరికిన వాళ్ళ వెక్కిరింతల నాలిక... నిద్ర నుదురులో... ఒడి కంటిని జోకొట్టిన బ్రెయిలీలో... శిల్పం ఉరివేసుకొన్న

పాట కథ తిప్పుకొన్న చీకటి రమింతల తీవ్రతలో... ఇలా నొప్పి... తాళలేని గోడల్ని బీటలు దీస్తూ.... ఒరిసిపోయిన దీపం నూనె చెమరుస్తూ...

నిద్ర కాపుగాచిన బీటలులో నవ్య కాగడాల యజ్ఞ వైళ్యం... కత్తిరించబడ్డ బొమ్మల... నిండిపోయిన గోడల బ్రెయిలీ చూపుల్ని విడదీస్తూ

నేను గర్భస్నానం... ఒత్తిడి కాన్పులు... గోడల మధ్యే చేస్తాను...

xxx xxx xxx

బ్రెయిలీ తొడుగులు మాటేసిన ఇంటిలో నిర్మశాల బెంగపడుతూ.... అతిథి

సంచీలని దులపక ముందే దీపం ఆరి... ఏదో చెబుతుంది... అనువదించని ఒంటరి ముఖాల కుంపటిలో... రహస్య నెపాల గోడల పోటులో....

కలల్ని నటిస్తూ...మృత్యు గయంలో ఈదుతున్న చూపులు... ఇదతని పాట... ఎప్పటికీ నన్ను తడుముతూ మిగిలోయే భూమి వీలులో

గగ్గరించిన దేహ శోభని చెక్కుతూ... చీకటి రాలుస్తుంది... లోయల్లో ... మహా రొమ్ము చీలికల్లో రెక్కలుగా మారిన గోడలు నీరవుతూ....

అప్పటి ఏకస్పర్థని రెండు చేస్తూ... బ్రెయిలీ రేఖ్ళు దొరుకుతాయి.... నిస్సర తంత్రిని దేహ ఉపపత్తిలోని గండాన్ని వదులు చెయ్యని రెప్పల్లో....

ఇంకా నిడివి తొడిగిన సమాధి ... పెదవుల పొడి కాల్చిన చెమట ఛాతీ బొరియల్లోకి వెదురు గొట్టాన్ని దించాక ... బ్రెయిలీ నీళ్ళతో చేరుకొన్న

ఆధీర్ణల ముఖాన్ని సర్దుకొంటూ.... గొలుసు కట్టుల ఒకే పాట....సంగుమాయి నిశ్చరణ మూర్ఛనలోకి పుట్టిన నిద్ర చూపుల్ని .... బ్రెయిలీ రేపిన

జోకొడుతూ... నిర్మశాలని కదిలించిన కలల్లో పొరలు...

xxx xxx xxx

తను నింపిన చావు పేటికలోకి... ఉక్కిపోయిన గొంతుని లాగి... నిద్రనే

చీకటిని మొదలు పెట్టినపుడు ....పగటి విసుగుల చంద్రునితోనే బ్రెయిలీ వంతెనల్ని... లిపి గోడల చుట్టు కొలతనే తీస్తూ....దుఃఖం దాటించక

ముందే... ఓడిపోయిన చీకటి నమ్మకంలో కాళ్ళ గజ్జెల జడి... మింగేసిన మృత్యు సేద్యంలో... దేహ మహాగణంలో... కనీ కనబడని రెప్పల అడుగుని

ఎక్కుపెట్టిన నిప్పుఖండాల ఒత్తిడ్ని ఎట్నుంచో తొడిగాం.... పాత గదుల్లో ... నిర్మశాల తల

ఝూముల్లో.... సగం తలుపుని చప్పరించిన శత్రువు

కాపలా కాస్తూ... తొడుగుల ఇంటి మధ్యలో నిప్పు పెడతాడు... ఇక ఇది నిర్ణయమని ఆగిపోక ... మెట్ల ముందే తడబడుతూ... ఇటే గుమ్మమని

తెలియక... దేహాలన్నీ బయట డుతూ... నీరైన నిర్మశాల మంత్ర స్తంభానికి కట్టిన ఆమె శరీరమూ... నిమంత్ర లిపిలో పొంగే అనుశృతి

దర్వానికి కట్టిన ఆమె నుదురూ ... గొంతు నిండా శిథిలమై... విశ్వ రుక్కుతో లిపిని తొడుక్కొన్న మృత్యు సాశీల్య గంతక హత్యల

మీమాంసల ఒత్తిడిలో చీర పేజీల సర్దుడూ... పాట.... ఆమె శరీరం పసుపులో ఓలలాడుతూ... కాటుక మైలలో తల ముంచుకొంటూ...

నిద్ర వైవిల్యంలో తప్పుకొంటూ... కుంకుమ వాంతి చేసుకొంటుంది.... నిరాశ్ర కొండల్ని కాల్చిన లాంతరులో మరిన్ని రెక్కల గుట్టల్ని ఊపేసుకొంటూ

దీపం లేని ఇంటిని ఆమె పోగొట్టుకొన్న దస్తూరీతో చూస్తారు... మృత్యు దస్తావేజుల్నీ... రాత పెట్టెలపై.... నిద్ర కాల్చిన రెపపల్నీ... రాసుకొంటూ

కదలికల్ని మళ్లీ మళ్లీ స్పష్టం చేసిన హత్యల చిత్రబజారు...

××× ××× ×××

దుఃఖం లేని మంత్ర ఉచ్చులో ... మరింత సేవన గడించిన దేహ క్రంధనలో... ఊయల

చిచ్చుని జోకొడుతూ.... కదలికల దారి మళ్లించిన కదలికలు... మరుగుతున్న శ్లేషిత వర్ణ యాగం... దేహ సవర్ణ తలాకం... ఆజ్ఞ నిచ్చిన దేహ

కథనాల్ని ... అంతే చెప్పిన కంటి రాట్నాన్నీ పరిచయం చేసుకొంది.... చుట్టిన చీరలో నేసిన దీపాలు... వీధి మధ్యంలో గోడలు తిప్పిన లొసుగులు....

కంటి గడువులో కొద్ది కొద్దిగా ఒడిసిపట్టిన నిద్ర జాగ్రత్తలు... దగా కోసల్లోకి.... కనుకొలకుల బాకీల్లోకి.... పెదవుల లిపిలోని నుదుర్లలోకి...

రహసత తాకిడి రొప్పుల్లో నూర్చిన గంధక ఎముకల మూలుగుల్లోతకి... ఇంకా ఇలానే చొప్పించిన శరీర మ్లానత గుప్పెడు రంగుల ఉరుముల్లోకి... అంతే

సరిగా నేర్చిన మాటల రొప్పుల తొణికిసల్లోకి... తెర్లి పడ్డాం... తాళం పడని రక్త దేహాలు... మరోలా అనుకొని కేకని ముడిచేస్తూన్న నుదుట్లో...

రెప్పల పుప్పొడిన నలుపుతూ.... నిల్చుకుపోయిన గోడల పొగలరేకు.... దిశాకణం... నిశావశ్యక్షణం... ఒరిగిపోతూన్న పుట్టుక నుంచి వేరై... గది

రెండో మలుపులో చిట్లిన నదిని ఒకటి చేస్తూన్న... ఏడుపు...

××× ××× ×××

మరుగుతున్న రంగుల కొండలో దీపాలు నిమజ్జనం చేస్తూ...చూపు తొడుగులకి

దిష్టి తెరని చించేస్తూ... నిర్మశాల ఛాతీలో లేచిన కుదుపు...పాట... కౌస్తుభ నుంచి మృత్యువు తన తర్వాత కలతో కలిసి... ఆరుబయట వెల్లకిలా

ఎడారి మధ్య... నీటి కుంకుమల ధారల్లో... నీటి కయ్యలో నిద్రపోతూంది..తను గుర్తులేదు... గుర్తు పట్టాను... తను లేచింది.. లేవలేదని నిద్రపోయాను...

తను కణాల్ని గడుపుకొంది... పుట్టుక లేదని అలానే ఊరుకొన్నాను... పరిమళంలో గోళంలో... వెలుగుమింగిన సాధితాల పూడికలో... పునాదిని మీదే

సుకొని ... ఇంకో మృత్యు సరంగు పడవని తరుముతున్నాడు... వెల్లకిలైన నదిని దీవితో కట్టి నీళ్ల నీటి పొదుగులతో కలగలుపుతూ...

మరింతగా తడిమిన రుద్దుకోలో...శిధిలాలై చుట్టిన ముఖాలు... నిద్ర ఒక అనుభవాన్ని అనుభవంలానే కలలనుంచి వేరుచేసి... మృత్యువు

నుంచి మాట తీసుకొని... నిర్మశాలని చూస్తూ చెప్పి ఊరుకోదు... దుఃఖ అమాలయ... పరాశర చికిత్సల లోయ చిత్రంగా కోల్పోయిన ఆయుస్సుని

లాక్కొని ఎత్తైన ఖండంలో బలమైన మూర్తిగా ఒరిగింది... దీపం లేని నది... లాంతరు లేని పాటల ఇల్లు... పెదాలు లేని నషాల మాట...

ఆయుధం పట్టని యుద్ధం...చీకటి అంచులు దొరకని బ్రెయిలీలు రుద్ధిగ్ద పరిధి లేని చరణాల లిపితో ... శరీరం మల్చిన నిర్మశాలల

ధారణ గురుత్వాన్ని బోర్లిస్తూ పుట్టిన గోడల నిండా వెల్తురు ... నాలో కనిపిస్తూన్నపుడు వెదుకుతున్న మృత్యువు... తన దేహ పరిధి దాటి

విప్పుకొన్న రెక్కలతో...అంతే భయం ముంచి తాగింది...

××× ××× ×××

కన్నీళ్లని వెలిగిస్తున్నపుడు... నిండైన మంగళ సూత్రాల బరువు లేని మెడ

కరకరమంటూ... ఇంకా లేని అసహన స్నానాలు...కొనకొసల్లో నిర్మర్ధాతాలు కలుసుకొని ... విడిపోయి... విడిపోయి కలుసుకొని...

ఘర్షణ పడ్డ చీకటి తొడుగుల్ని కడిగి... తుడిచినపుడు పునాదిని తిరిగివేస్తూ... తలుపులు తీస్తూ... మెట్లని నీటి శరీరంలోకి మోస్తూ

గోడల్ని గుచ్చిన నిర్మశాల కంటి శిలల్లో నేసిన నూనె మంటల చిగురు తను చిత్ర వీణలో... గత నివ్వెరలో గజ్జెల దీపం ముట్టించిన చప్పుడు

ఇంటిలో .. నోటి విరుపుల వైభవాన్ని ఒడ్డించి ... లేచింది... స్థిమిత మైలలు... చూపు తొడుగులు.. బ్రెయిలీ తొనలు... పెద్దదైన శూన్య

ప్రహర్షంలోకి కన్నెర్ర చేసిన సహాక్రంధన తరుముతుంది... ఉరిమిన నిద్ర రంగుల పొంగులో ...

మృత్యువు చాలని గడువులో... చూపు నిర్యాన్ని

చీకటిగా చెబుతూ... తన దగ్గరనే తను తిరుగుతుంది...

××× ××× ×××

పాడటమనే మృత్యు రథంలో చక్రాలు ఊడిన నిరంతర గాలి ఉప్పెనలు కూలుతాయి...

ఎప్పటికప్పుడు కలల్లో జారిపడ్డ వెలుగుని పాతుకొంటూ..నీటి కొసల్నీ ... విరుపుల్నీ... గట్టి విగటల్నీ ... నది ముందుగా నడిచిన నా కాళ్ళనీ...

రొమ్ము లోపల గడ్డ కట్టిన బరువునీ... దీవి తీసుకొన్న చీకటి... కళ్ళల్లో నిద్ర తెల్లబడుతూ.... సొమ్మసిల్లిన రంగుల్ని చెమటల్ని.... నానబెట్టే...

భూమి రెండో చివరకి చేరుతున్న హంతకుడి నడక... నిస్సంకోచ ధారల చీకటి గడ్డ కట్టిన బరువునీ అసహన యంత్ర స్వేధనాలుగా లాక్కొని

మళ్లీ సాధారణ నెలల్ని ఊరంతా రాపాడించడం... గోడల బ్రెయిలీ పుట్టుకని ఇంట్లో దాచిపెట్టిన శిలా బంధనల్లో తెగిపడ్డ...

నులిమేయబడ్డ... చూపుల ఖాళీల్లో... దేహాల కుట్ర... నిర్జల దేహపు గంటని నిరామిత రాహ్యాపు ఎత్తునీ పాతరేస్తూ... పాతిన

శరీర నిర్మశాలల్ని నిద్ర ఇంటిలో తొడిగారు... శూన్యం చేర్చుకొన్న మరీ ముందటి దేహ శబ్దం... నాలోని భయాన్ని కప్పెడుతూ...

భస్మ నిర్వారంలో నిప్పు మొండాలు... పోసుకొన్న ఉరి భంగం లేని... కాని... మోమాటాల్లో... అదీస్త్రాణ ఘటనల వెల్లువలో...

దీవుల్ని ఓలలాడించిన పాటలతో... కాఫలాగా సచీలు... తలలు నజ్జువుతున్న హాలులో కాళ్లని పాకిస్తూ... గోడలు ఊరించిన ..

కథనాలతో రంగులు ఊడిపోయిన రక్తమెట్ల ఊపలు... శరీరమనే... శరీరం ఇదేననే... నిర్ధార గడువుకి... చలన సూత్రం చుట్టి...

మరింత దగ్గర చేసుకొన్న... ఇంకింకా... నులు చుట్టుకొన్న జాగ్రత్తల్ని చూపు లిపుల వీధుల్లోకి వదులుతూ... సాధారణ రాశుల

బరువు ... నిండు మృత్యు సమీరణంలోకి కలుపుకొన్నాం....

××× ××× ××× ×××